
ఆంధ్రసచిత్రవారపత్రిక

16-12-77
75 పైసలు




సైతాన్ తుఫాన్



తాజా కాలమ్

ఆంధ్ర కోస్తాని సైతాన్ తుఫాన్ పీల్చి పిప్పిచేసి ఈవిధంగా వదిలింది. మృత కళేబరాలు, శిధిలాలు, అన్నార్తులు మిగిలిన ఈ కన్నీటి గాధకు ప్రపంచం అంతా చలించింది.

[4 వ పేజీ చూడండి]






అన్ని వయసుల పిల్లలకీ
Parry's
లాక్టో బాన్‌బాన్, ఆరెంజ్
కాండీ, లెమన్ బార్లీ కోకోనట్...
ఆనందమిచ్చే
మరెన్నిటితోనో
పండగ కూడా.
Parry's ®
మిఠాయిలు మరియు టాఫీలు
ప్యారిస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్
PRS/2781/TEL







ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938–1972]
శుక్రవారం : 16–12–'77
పింగళనామ సం. మార్గశిర శు. షష్ఠి
సంపుటము 71 సంచిక 13
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

పోస్టులో ఏడాది చందా రు. 41–60
ఆరు మాసాలచందా రు. 20–80
విడిప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003

విషయానుక్రమణిక

తాజా కాలమ్

— వీ రా జీ —


(గత సంచిక నుంచి)

తుఫాన్ ఉప్పెనలు ఆంధ్ర కోస్తాని దుంప నాశనం చేసి పోయిన తొమ్మిది రోజుల తర్వాత రాస్తున్న స్థితి యిది.

నవంబర్ 19న వేటపాలెం దగ్గర తీరాన్ని ఎక్కి నూరునుంచి నూట యిరవై మైళ్ల వేగంతో సుమారు 180 మైళ్ల దూరం విధ్వంసకాండ కొనసాగిస్తూ, అదేరోజు బందరు దివి తాలూకాలలో తీరాన్ని ముంచెత్తిన పెను ఉప్పెనతో ఢీకొని సమసిపోయిన సైతాన్ తుఫాను పెను ఉప్పెనల ఫలితంగా ఒకకోటి మంది నివసించే ప్రాంతాన ఆరని కన్నీరు తీరని నష్టం కనబడుతున్నది.

పెను ఉప్పెన తాకిన గ్రామాలలో వేలకు వేలుగావున్న అనాధప్రేతాలను, జంతు కళే

రేడియో ప్రసార ప్రసరణ స్తంభం
నిలువునా కూలిపోయిన దృశ్యం. [సంబూరులో]




మీపిల్లలకు అధిక శక్తినిస్తుంది...
అగ్రస్థానం చేకూర్చుతుంది...
కోకో-రుచిగల బోర్న్‌విటా!
బోర్న్‌విటాలో ఇప్పుడు అధికంగా కోకో ఉన్నది. దానిని మరింత రుచికరంగా-ఆరోగ్యంగా చేసేందుకు అంతేకాక బోర్న్‌విటా మాల్ట్, పాలు మరియు పంచదారల పోషకత్వపు గుణాలతో నిండియున్నది.
వేడి కప్పు పాలలో రెండు చెంచాలతో రుచికరమైన పోషకత్వం గల పానీయం తయారవుతుంది. మీ పిల్లలకు ప్రతిరోజూ బోర్న్‌విటా ఇవ్వండి. రోజుకు రెండుసార్లు వారి ఎదిగే శరీరాలకు అమూల్యమైన పోషకత్వం చేకూర్చేందుకు సహాయపడుతుంది. మీకు గూడా బోర్న్‌విటా అవసరం. వారికి తగ్గట్టుగా ఉండేందుకు!
క్యాడ్‌బరీస్
బోర్న్‌విటా
అధిక కోకో గలది: అధిక రుచి, అధిక పోషకత్వం!
Cadbury's
Bournvita
The ideal health drink for strength, vigour and taste
With More Cocoa tastier healthier
450 g net
ఇప్పుడు!
25 రూ. 1 అదా చేయండి
450 గ్రా విశేష రీఫిల్ ప్యాక్‌పై
సరుకు ఉన్నంతవరకే
సదుపాయం
OBM 8376A/TL

ముప్ఫయి వేల మందిని పొట్టన పెట్టుకున్న ఘోర విపత్తు తర్వాత

బరాలను చేసేదిలేక గ్రామాలలోనే గుట్టలుగా మూకఉమ్మడి దహనకాండ చేస్తున్నారు. కొన్ని గ్రామాలే మందుతున్నాయా? అన్నట్లున్నాయా దృశ్యాలు. [నవంబర్ 27]


మృతులసంఖ్య కన్నా బ్రతికున్నవారి లెక్కలు వేయడం తేలికగా వుంది. కృష్ణాజిల్లా ఉప్పెన ప్రాంతంలో 18 గ్రామాలు నామరూపాలు లేకుండా తుడిచిపెట్టుకు పోయాయి – 18 మైళ్ళ పొడవు, పదహారు అడుగుల ఎత్తున్న సముద్రపు 'కరకట్ట'ను ఉప్పెన కోసేసింది మరి మూడేళ్ళదాకా పంట పండని విధంగా 80 గ్రామాలకి చెందిన 70 వేల ఎకరాల పంటపొలాలు దుంపనాశనమై పోయాయి.

అమ్మా బిడ్డలు, ఆలూ మగలూ, తల్లీ తోడు తెలియకుండా చెల్లాచెదురై – తుత్తునియలైన శవాలగుట్టలని పాతిపెట్టిన తర్వాత కూడా – కొన్ని జీవితాలు తిరిగి చిగురించలేవు ఆ ప్రాంతంలో.

30 వేలమందిని చంపిన సైతాన్ : నష్టం అంచనా

తుఫాన్ భీభత్సం పంటలకు సంబంధించి నెల్లూరునుంచి శ్రీకాకుళందాకా 28 లక్షల ఎకరాల లాహిలలో వాణిజ్య పంటలని, తిండి గింజలనీ ధ్వంసం చేసింది.

ప్రకాశంజిల్లా, గుంటూరుజిల్లా, కృష్ణా జిల్లాలలో విద్యుచ్ఛక్తి, రవాణాసదుపాయాలను



1. గుంటూరు 2. విజయవాడ 3. మచిలీపట్టణం 4. దివి ప్రాంతం తీరం 5. చీరాల 6. విశాఖపట్టణం 7. కృష్ణానది 8. కాకినాడ

భూమిమీద నరకం!

★ దివి బందరు తాలూకాల్ని ముప్పిరిగొన్న ఉప్పెన 50 మైళ్ళ పొడుగు, 10 మైళ్ళ వెడల్పు, 20 అడుగుల ఎత్తు లేచిందని ఒక అంచనా.

★ 10 మైళ్ళు భూమిమీదకు చొచ్చుకుని వచ్చిన ఈ ఉప్పెన ఒనభై నిమిషాల్లో ఎన్నోవేలమందిని చంపింది. 2½ లక్షల పశువుల్ని బలిగొన్నది నూటగు భై గ్రామాల్ని తాకింది.

★ ఈ పెనుఉప్పెన పడగవిప్పి కక్కిన (విష) జలధారలు 2 కోట్ల 70 లక్షల ఘనపుటడుగులు.

★ దీని వేగం గంటకు 120 మైళ్ళు 20 అడుగుల ఎత్తు చెట్లమీదకు కూడా యిది మృతకళేబరాలను విసిరివేసింది.

★ ఉప్పెనవల్ల, తుఫాన్‌వల్ల కృష్ణా జిల్లాలో పది లక్షల యిళ్ళు దెబ్బ తిన్నట్లు తాజా అంచనా. 25 వేల మంది మృత్యువాత పడ్డారు.

★ ప్రకాశంజిల్లాలో 40,000యిళ్ళు దెబ్బతిన్నాయి. చావులు తక్కువ 42 మాత్రమే.

★ గుంటూరుజిల్లాలో 3½ లక్షల యిళ్ళు దెబ్బతిన్నాయి. మృతుల సంఖ్య 2 వేల పైచిలుకు.

తుఫాన్ 17వ బంగాళాఖాతంలో బయలుదేరి—సముద్రపువేపు తిరుగబోయి అంతలో దారి మళ్ళి చీరాలదగ్గర వేటపాలెంపక్క, దూసుకొచ్చింది.. పటంలో అంకెలున్నవి ప్రకాశం గుంటూరు, కృష్ణా జిల్లాలు — ఇది 100 నుంచి 120 మైళ్ళ వేగంగా పరిగెత్తుండాలి. గన్నవరం దగ్గర గాలి వేగం కొలిచే యంత్ర పరికరాన్ని పైదాకా ఎగురవేసుకు పోవడంతో స్పష్టంగా దీని వేగం చెప్పలేం—ఇది చీరాల, బాపట్ల, రేపల్లె, తెనాలి, గుంటూరు, విజయవాడ, అవనిగడ్డల మీద గట్టి దెబ్బ తీసింది. దీనికి ముందుగా 14న బయలు దేరిన మరో తుఫాన్ దేశాని కడ్డంగాపోయి పశ్చిమతీరందాటి అరేబియా సముద్రంలోకిపోయి అటుతిరిగి కేరళ, కర్నాటక, లక్షద్వీపాలవైపు చూసింది.

మొత్తంమీద ఈ సంవత్సరం శీతాకాలంలో జన నష్టం విపరీతంగా వుంది.

కాళ్ళక్రింద రాసిపారేసిన యీ తుఫాన్ దెబ్బ ప్రాథమిక అంచనాల ప్రకారం 30 వేల విద్యుత్ స్తంభాలను కూల్చి వేసింది. 3 లకల విద్యుత్ సప్లయి లైన్లను త్రెంపేసింది. రెండువేల మయిళ్ళ దూరం "కేబిల్స్"ను పాడుచేసింది— ఒక్క విజయవాడ యిబ్రహీంపట్నం ధర్మల్ స్టేషన్ కూలిపోయి 80 లక్షల రూపాయలు మున్నీటిపాలైనాయి.

గుంటూరు జిల్లాలో 1,500 మంది నుంచి రెండువేల మందిదాకా తుఫాన్ ప్రాణదానానికి ఆహుతైతే 90 కోళ్ళఫామ్ లలో వున్న పశులు అంతమైపోయాయి.

గుంటూరు, విజయవాడ పట్నాలలోనే పౌర జీవితం అస్తవ్యస్తమైపోయి అల్లకల్లోలమైపోయింది.

మొత్తం 3 వేల గ్రామాలు దెబ్బ తిన్నాయి. 7 లక్షలకిపైగా పూరిళ్ళు లేచి పోయాయి. ఇరవై లక్షల మంది జనం నిరాశ్రయులైనప్పుడు- 190 కాదు 200 శిబిరాలు పెడితే మాత్రం వారికి నీడా — సానుభూతి యివ్వడం సాధ్యమా? అయినా మొదట "షాక్"కి ఎక్కడవాళ్ళక్కడ నిర్వేదంతో దారితెన్నూ తోచక నీళ్ళుగారి పోయినా క్రమేపీ — ప్రభుత్వ సహాయ సదుపాయాలను తీవ్రతరం చేశారు.

రెండు వూడు పందల కోట్ల నష్టాన్ని భర్తీ చేయటానికి యీ రాష్ట్రానికి ఎంత కాలం పడుతుందోనని-ప్రపంచం ముక్కున వ్రేలేసుకుని వుండిపోక — నిరాశ్రయులైన లక్షలాది మందికి — ధన, వస్తు, ధాన్య రూపంలో సహాయం విరివిగా పంపుతున్నది.

దివి తాలూకా స్థితి

రాజకీయ సంచలనం

దివితాలూకాలో 4 వేల జనాభావున్న భావదేవరపల్లిలో వెయ్యిమందికి పైగా ప్రాణాలు పోగొట్టుకున్నారు. కలరా ప్రమాదం ఏర్పడ్డది. రాజకీయ సంక్షోభంలో ఆరోగ్యమంత్రి కోదాటి రాజమల్లు పదవి వదలుకున్నారు.

ఈ శతాబ్దంలోనే యింతటి ఘోర విపత్తు రాలేదు- అస్సాం భూకంపం కన్నా ఎక్కువగా భీభత్సంగా వుంది అని మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ యీ ప్రాంతాలను చూసి అంటే— రక్షణమంత్రి జగజ్జీవనరామ్ నేరుగానే రాష్ట్రప్రభుత్వం పరిస్థితులను యెదుర్కోనలేక పోయిందన్నారు.

రాష్ట్రపతి సంజీవరెడ్డి, జనతా, కాంగ్రెస్ పార్టీల అధినేతలు-చంద్రశేఖర్, బ్రహ్మానందరెడ్డిగారలు- యీ ప్రాంతాలను చూసి గుండెలు బాదుకుంటూ వెనక్కిపోయి కేంద్ర యంత్రాంగాన్ని రాజకీయ బలగాలని కదిలించారు. ఐతే కొన్ని రాజకీయ వైరాలు కూడా బయటపడ్డాయి.

ఉప్పెనలో అలలు — మంటలు!

బందరులో వచ్చిన ఉప్పెనలో అలలు — మంటలు కలసిరావడం యిప్పుడేకాదు ... 1864 నవంబర్ 1 న వచ్చిన పెనుఉప్పెన సందర్భంలో కూడా యిట్లా వచ్చినట్లు రికార్డు అయివుంది... 1779 లో కూడా ఒక పెనుఉప్పెన సుమారు యిదే రుతువులోవచ్చి యీ తీర ప్రాంతాన్ని ధ్వంసనాశనం చేసింది.

బడబాగ్నికీలలు రావాలంటే సముద్ర గర్భంలో యెక్కడైనా అగ్ని పర్వతం చిన్నదైనా వున్నదా? అన్న అనుమానాన్ని యీ సంఘటనలు కనబర్చుతున్నాయి.

ఐతే చెట్ల ఆకులు;చివుర్లు; తాటి చెట్ల ఆకులు సైతం మాడిపోయి వుండటం — మంటలు రావటం — నీళ్ళు వేడిగా వుండటం యిదంతా జరగటానికి వాతావరణ పరిశోధకులు యింకో కారణం చెపుతున్నారు. ఉప్పెనలోని కెరటాల అంచుల నీటి బిందువు పృథక్కరింపబడి- అంటే శాస్త్రీయంగా పగిలి ముక్కలు ఐనపుడు — జల విద్యుత్తు పుడుతుందట- యిది స్థిర విద్యుచ్ఛక్తి కావడంతో అలలు మండినట్లు కనపడుతుంది. దీని ఫలితంగా నీళ్ళ వేడెక్కడం చెట్టూ చేమా మాడిపోవడం సంభవమని అంటున్నవారూ వున్నారు. ఏది ఏమైనా అలలు మంటలు కలసి రావడం యీ ప్రాంతాన జరిగిందనడానికి యిప్పుడేకాదు నూటపధ్నాలుగు సంవత్సరాల క్రితం రికార్డు కూడా చెపుతూ వుండటంలో ఉప్పెన తుఫాన్ ఫలితం కాదని అనుకోవాలి పరిశోధన చెయ్యాలి.

మనిషి తత్వం!

వేలకొలది శవాలు పడివుండగా దివి ప్రాంతంలో కొంతమంది వాటి వంటిమీద బంగారం ఏమైనా వున్నదేమోనని వెతుక్కుంటూ — వుంటే తస్కరిస్తూ అక్కడక్కడ కనపడ్డారు! ఐతే ఈ ప్రాంతాల పొలం పనులకు పోయిన మాగాణి ప్రాంతపు రైతు కూలీలు నాలుగు వేలమంది విగత శరీరాలపై ఏమైనా కొంచెం దొరికిందేమోగాని తీరప్రాంత పల్లెకారుల వంటిపై గోచిపాతలేకదా! వున్నాయి.

తుఫాన్ హెచ్చరికలు చేసిన రేడియో బంద్

పాపం! రేడియో విజయవాడ కేంద్రం 50 సార్లు తుఫాన్ హెచ్చరికలు చేసింది— అయినా జనం తమ ప్రాంతాలను విడిచి పోలేకపోయారు. వారిని ప్రభుత్వం కదపనూ లేకపోయింది. విధి విచిత్రలీలగా భారతీయ ఫిలాసఫీని స్వీకరించి అనుభవించింది. కాని సైతాన్ తుఫాన్ మాత్రం రేడియో ట్రాన్స్‌మిటింగ్ టవర్ని (బొమ్మ చూడండి) ఉమ్మలు చుట్టి కూల్చేసి "నా గురించి నువ్వు హెచ్చరిస్తావా?" అన్నట్లు విజయవాడ 'ఏ' కేంద్రం నోరు మూయించేసింది. బెజవాడ రేడియో వివిధ భారతి ఛానల్‌లో పనిచేస్తూ పరిసరాలకే పరిమితమైపోయింది.

దోపిడీ తత్వం

ఇదంతా యిలా వుండగా యిన్ని లక్షల మంది అల్లాడుతూండగా, విజయవాడ పట్నం — 1969 తుఫాన్ కన్నా ఎక్కువ దెబ్బతిన్నా — ఒక్కసారి కూడా అబ్బా! అనకుండా అవనిగడ్డ గుంటూరు ప్రాంతాలకూ, నాయకుల్ని, సహాయ సదుపాయాల్ని నిర్వి-


ప్రళయకాల

ప్రభంజనం దాడి!

రామంగా చేరవేయుటానికి వీలుగా మాత్రం దైనందిన కార్యక్రమాలను చెలాయిస్తున్నది.

ఇదే సందు అని వ్యాపారస్థులు ధరలు పెంచారు. కిరసనాయిలు, కొవ్వొత్తులు, బ్యాటరీలు — నూనె — యివి సరసంగా దొరకలేదు. "ఏమయ్యా! యిది న్యాయమా" అంటే వర్తకులలో కొందరు "అయ్యా! — మమ్మల్ని మాత్రం అంటారేంమీరు? ఉద్యోగులు సిబ్బందీ వారిని కూడా యీ విపత్సమయంలో దోపిడీదార్లని ఎందుకరు?" అని వాదిస్తున్నారు.

ఏది ఏమైతేనేం? యీ శతాబ్దంలో యింతటి దెబ్బ ఆంధ్రావని తినలేదు— తుఫాన్‌లను అరికట్టడం ఎవరితరం కాదు గాని— దాని రాకడ తెల్సుకుని— జాగ్రత్త పడటం అది వచ్చాకా— వెంట వెంటనే



తాటిచెట్లు తుఫాన్‌కి సాధారణంగా పడవుకాని వేలాది తాటిచెట్లను కూల్చిన ఈ తుఫాన్— నిమ్మ, అరటి, చెరుకు తోటలన్నీ పోయాయి. రు.300కోట్లు విలువైనపంట పోయింది.



ఆధునికపద్ధతులలో బాధితులను ఆదుకోడం స్వార్ధరహితంగా కొన్ని రోజులయినా గడపటం మనం అంతా అలవర్చుకోవాలి— పంట పండించుకోడానికి, పరిశ్రమలను లేవనెత్తడానికి —పేద ప్రజానీకంలో మిగిలిన వారి జీవితాలను పునరుజ్జీవింపచేయడానికి ఒక్కోవ్యక్తి ఒక్కో శక్తియై నడుం కట్టాలి— నూరేళ్ల తర్వాతనైనా సరే యిట్టి ఉప్పెన, తుఫాన్ కలిసి రాకూడదు— ఒకవేళ వచ్చినా వాటికి యింతటి "బలిదానం" మన ముందు తరాలు చెయ్యవలసిన అవసరం రాకుండా-శాశ్వత ప్రాతిపదికమీద పునర్నిర్మాణ కార్యక్రమాలు జరగాలి— జరిగితీరాలి— (28-11-'77)


సైన్యాల రాక!


సైన్యాలువస్తే సహాయ కార్యక్రమాలు బాగా జరుగుతాయన్న పత్రికల, ప్రజల అలజడి కేంద్ర నాయకుల పర్యటనలతో [సుప్రీం కమాండర్ 'రాష్ట్రపతి,' దేశ రక్షణ మంత్రి జగజ్జీవన్ వచ్చారు.] కొంత వూతం అందుకుంది.

సరిగా తుఫాన్ దెబ్బ తగిలిన తొమ్మిదో నాటికి సైన్యాలు ఉప్పెన ప్రాంతానికి సహాయ కార్యక్రమాలలో నేరుగా పాల్గొనేటందుకు దిగాయి. ఒక కోటి రూపాయల విలువ మేరకు పశు సంపద పోయింది తుఫాన్ ఉప్పెనల దెబ్బలో—వాటి మృత కళేబరాలను కాల్చివేయడం — పాతిక వేల దాకా పడివున్న మానవ మృతదేహాలను పూడ్చటం — అనే తొలి కర్తవ్యంలోనే అంతా తొలి వారం పది రోజులూ మగ్నమై పోయారు —

క్రమేపీ ఆంధ్ర కోస్తా ప్రకాశం, గుంటూరు, కృష్ణాజిల్లాలలో మామూలు జీవితం ప్రారంభమవుతున్నది అంతులేని జీవన యాత్ర కొనసాగుతున్నది.

8 లక్షల మంది నిరాశ్రయులకు వేర్వేరు చోట్ల ఒగా విధంగా అన్నం పెట్టాలన్నా కూడా 20 వేల మందికి వండి వార్చడం— దానిని పొట్లాలు కట్టడం మామూలు సమస్యకాదు—





రైలు కదలడానికి సిద్ధంగా వుంది. సాయంకాలం నీరెండలో కురిసిన వర్షం చినుకులు కంపార్టుమెంటు మీద పొదగబడిన ముత్యాల్లా వున్నాయి.

వినయ్ ఆదరా బాదరాగా త్రీ టైరు బోగీ యెక్కేసాడు. అప్పర్ బెర్తు మీద బొక్సు పడేసాడు. అప్పటికి గానీ అతను మనస్సు స్థిమితంలోకి రాలేదు.

రైలు ప్రయాణం లాంటిదే జీవితం గూడానూ. నిర్దుష్టంగా సరిదిద్దుకొనే వరకూ అస్తవ్యస్తంగా మానసికాందోళనకు గురిచేస్తుంది. రైలువేగం పుంజుకోవటం ప్రారంభించింది. అక్కడక్కడా చిన్న చిన్న చినుకులు నవ్వుతూ పలకరిస్తున్నాయి. ప్రకృతిలో వానా, ఎండా రెండూ స్నేహం చేసాయి. జీవితంలో సుఖః దుఃఖాల్లా, వినయ్ కిటికీలో నుండి చూసాడు. అందమైన ఇంద్రధనుస్సు ఆకాశం మధ్య మెరిసి పోతోంది. రైలువేగంతో పాటు ఇంద్రధనుస్సు గుండ్రంగా తిరుగుతున్నట్లుగా భావన కలుగుతోంది.

ఆ అందమైన దృశ్యానికి ముగ్ధుడయి పోయాడు వినయ్. చిన్నప్పట్నుంచీ వినయ్‌కు ఇంద్రధనుస్సు అంటే యెంతో అభిమానం. చిన్నపుడు వర్షం పడినపుడల్లా తన గ్రామంలో చెరువు గట్టు మీద పాడుపడిన శివాలయం మండపంలో కూర్చొని ఉదయ సంధ్యలలో ఇంద్రధనుస్సు కోసం కళ్లింతలు చేసుకుని చూసేవాడు. యెప్పుడోగానీ చాలా సార్లు అతనికి ఆశాభంగమే కలిగేది. కోపం గూడా కలిగేది.

"దేవుడా వర్షం వచ్చేటపుడల్లా నాకింద్రధనుస్సు కన్పించాలి. లేకపోతే స్నానం చేసినపుడల్లా నీ మీద నీళ్ళు పొయ్యను." అని కోపంగా ప్రార్థించేవాడు. కానీ శివుడు మాట్లాడలేదు.

చిన్ననాటి సంఘటన గుర్తుకువచ్చి చిరునవ్వు ఒకటి పెదాలమీద తొంగి చూసింది. కానీ ఆనాటికీ యీనాటికీ తన భావాలలో మార్పు వచ్చింది. శాస్త్రీయ పరిజ్ఞానం, హేతువాదంతో ప్రతీదాన్నీ తను చూస్తున్నాడు.

"ఎక్స్యూజ్‌మీ! ఆ గ్లాసు డోర్సు కొంచెం దించుతారా?" అన్న తీయని కంఠంతో, సౌందర్యారాధన నుండి తేరుకున్నాడు. అప్పటికిగానీ గుర్తు రాలేదు, తను యింకొకరి

బెర్తు మీద కూర్చున్న సంగతి. గ్లాసు డోరు దించుతూ తల పక్కకు తిప్పాడు.

అంతే! ఆశ్చర్యపోయాడు, వినయ్. ఎదురుగా మరో ఇంద్రధనుస్సు సౌందర్య రాసి మెరిసిపోతోంది. ఆమె టర్కీ టవ

ఇంద్రధనుస్సు

వేమకోటి సీతారామశాస్త్రి



లుతో ముఖం తుడుచుకుంటున్నది. ఇంకొక చేతిలో ఖరీదయిన విదేశీ దువ్వెన వుంది. అంతవరకూ గాలికి అస్తవ్యస్తంగా కదులుతున్న నిండుపాటి ముంగురులు బుద్ధిగా ఆమె అధీనంలోకి వచ్చాయి. తల కొంచెం తిప్పి మెల్లిగా దువ్వుకుంటోంది.

“క్షమించండి మీకేమయినా యిబ్బంది కలిగితే” అంటూ లేవబోయాడు.

“ఫర్వాలేదు కూర్చోండి,” అంది, ఆమె ముక్కునవున్న బంగారు పోగు తళతళ మెరిసింది.

“థాంక్స్” అంటూ కూర్చున్నాడు. ఇంద్రధనుస్సు శూన్యంలో కలిసి పోయింది. మసక చీకటి చీర ముస్తాబు చేసుకోవటానికి సిద్ధమవుతోంది ప్రకృతి.

“యెక్కడి కెళుతున్నారు.” టవలు తీసి బ్యాగులో పెడుతూ. అజంతా చిత్రంలా మెలికలు తిరిగిన ఆమె సౌందర్యానికి ముగ్ధుడయిపోయాడు.

“మద్రాసండీ!” అన్నాడు కొంచెం తేరుకుని.

“సొంత వూరు మద్రాసేంటి”

“కాదండి రాజమండ్రి.”

“యేం చేస్తున్నారు ...” చక్రాల్లా తిప్పుతూ అడిగింది.

“కెనరా బ్యాంకులో ఉద్యోగమండీ; పిల్చు ఆఫీసర్సు ఇంటర్వ్యూ కెడుతున్నాను” అన్నాడు.

“అహా...” తల పంకించింది.

ఇద్దరి మధ్యా కాస్సేపు నిశ్శబ్దం.

సంధించి విడిచిపెట్టిన శరంలా రైలు దూసుకుపోతోంది. వాళ్లిద్దరి మధ్యా ఆలోచనలు గూడా అల్లాగే వున్నాయి.

“పాలరాతి శిల్పంలా చక్రాల్లాంటి కళ్లతో, వినీల కుంతలాలతో, ముక్కున బంగారు కాడ దాని చివర మంచిముత్యంతో దివినుండి భువికి వచ్చిన బంగారు తీగలా మెరిసి పోతోందీ సౌందర్యరాశి” అను కున్నాడు మనస్సులో.

“ఆరోగ్యంగా, అందంగా, ఉంగరాల జుత్తుతో, కుడి పాపిడితో ఠీవిగా హుందాగా మెరిసిపోతున్నాడీ యువకుడు” అనుకుంది మనస్సులో. తలపులు వాళ్లిద్దరి మధ్యా అల్లుకుంటున్నాయి.

“నేనే మిమ్మల్ని అడిగాను మీరేమీ అడగలేదు” అంది నవ్వి, దానిమ్మ పలువరుస లాంటి పళ్లు, అప్పుడే వెలిగిన లైటు మధ్య చిత్రంగా మెరిశాయి.

“చెప్పండి...” అన్నాడు నవ్వి.

“నా పేరు సైలజ...”

“పేరు చాలా బాగుంది. యెక్కడి కెళు తున్నారు.”

“కొండల మీదికి, శివుడు పెళ్ళికి ...” అంది దిగులుగా ఆశ్చర్యపోయాడు.

“అంటే...”

“ఏడుకొండల మీదికి అక్కడ మా కజిన్ పెళ్లి. పెళ్లికొడుకు పేరు శివానంద” అంది నవ్వుతూ.

“భలేవారే. యేమిటో ననుకున్నాను చిత్రంగా మాట్లాడుతారు ... యెక్కడి నుండి వస్తున్నారు ... వొక్కరేనా ...” అడిగాడు ఆశ్చర్యం నుండి తేరుకుంటూ. కంపార్టుమెంటులో కొంతమంది పేపరు చదువుకుంటున్నారు. కొంతమంది పేకాట ఆడుకుంటున్నారు. యెవరి గొడవల్లో వారున్నారు.

“భువనేశ్వర్. మా వూరు అక్కడ. మా నాన్నగారికి వొక వర్కుషాపు వుంది. యేం వొక్కర్తినే ఈ సువిశాల ప్రపంచంలో

ఇంద్రధనుస్సు

గూడూరు వరకూ ప్రయాణం చేయలేనా" అంది చిరుకోపంతో.

తడబడ్డాడు వినయ్. "అదికాదండి నా వుద్దేశ్యం గూడూరులో దిగేసరికి అర్ధరాత్రి దాటిపోతుంది కదా..."

"పోనీ మీతో మద్రాసు వచ్చేయమంటారా! అక్కడ నుండి తిరుపతి వచ్చేస్తా."

తికమక పడ్డాడు వినయ్.

"యేమనుకోకండి. ఊరికే అన్నాను పెళ్ళివాళ్ళతో నిన్ననే బయల్దేరాల్సి వుండేది గాని నిన్న ఎగ్జామ్సు రాసి తెల్లవారు ఝామున బయల్దేరాను..." అంది.

"యేం చదువుతున్నారు..."

"బి. ఎ..."

"ప్యాసయితే యేం చేద్దామనుకుంటున్నారు..." అడిగాడు వినయ్ యదాలాపంగా; యిద్దరు యువతీ యువకులు మధ్య వుండే ఆకర్షణ అలాంటిది.

"ప్యాసయినా, కాకపోయినా పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాను" అంది నవ్వి. అతని కళ్ళల్లోకి సూటిగా చూస్తూ.

"చాలా మంచి నిర్ణయమే..." అన్నాడు ప్రశంసాపూర్వకంగా.

"మరి మీరు..." అని ఆగిపోయింది చిత్రంగా.

యేం చెప్పాలో తోచలేదు వినయ్‌కు.

"ఈ ఫీల్డు ఆఫీసరు ఉద్యోగం వచ్చే వరకూ నేను పెళ్ళి విషయం వాయిదా వేసాను." అన్నాడు నవ్వి సైలజ వేపు చూస్తూ.

ఆమె కిటికీలోనుండి ప్రకృతిని చూస్తోంది. రంగుల తోరణాలు అలంకరించినట్లుగా దగ్గర పడుతున్న విజయవాడ రైలుకు స్వాగతం చెబుతోంది. గ్లాస్‌డోర్ ఎత్తేసి కొంచెం ముందుకి వంగి చిత్రంగా చూస్తోంది సైలజ.

"అదేకదండీ దుర్గగుడి..." అంది.

"అవునండీ యెప్పుడూ వెళ్ళలేదా?..."

"వెళ్ళేనండీ మా డాడీతో. కానీ రాత్రి వేళ యింత అందంగా కల్యాణదీపాల మధ్య కాంతులీనుతుందని నాకు తెలియదు. ఈసారి దిగాలి..." అంది, గాలికి స్వేచ్ఛగా యెగురుతున్న తుమ్మెద రెక్కల్లాంటి ముంగురులను సర్దుకుంటూ.

"మరి మీభోజనం"...రైలు స్టేషనులో ఆగుతుండగానే అడిగాడు.

"నా కాకలిగాలేదు. యేం తినాలనిపించటంలేదు..."

"అలాక్కాదు. కొంచెం తినండి... నాకు గెస్టుగా రండి. క్యాంటీనుకు వెళదాం." అన్నాడు ప్రాధేయపూర్వకంగా.

సైలజ రెండు క్షణాలు వినయ్ కేసి రెప్పలల్లాడించుకుని చూసింది. ఆమె పాదాలు చెప్పుల్లో దూరాయి. వినయ్ లేచాడు.

* * *

"యింకాస్సేపు నిద్రపోవాలి బాబూ... లేకపోతే రేపల్లా పెండ్లి హడావిడిలో నిద్రే వుండదు" అంది శైలజ తాంబూాల చర్వణంతో ఆమె పెదాలు ఎరుపెక్కి దొండ పండ్లలా వున్నాయి

రైల్లో అందరూ పక్కలు సర్దుకుంటున్నారు... నిద్రాదేవికి స్వాగతం చెబుతున్నారు రైలప్పుడే కృష్ణా బ్రిడ్జి దాటేసింది. వినయ్ గూడా బెడ్ షీటు వేసుకున్నాడు.

"అరె మీరు దిండు తెచ్చుకోలేదా? యిందండీ" అని యిచ్చింది సైలజ.

అది అందుకుంటూ చూసాడు రవి. తెల్ల గలీబు మీద ఇంద్రధనుస్సు, దానిమధ్య యెర్ర గులాబీలతో 'స్వీట్ డ్రీమ్స్' అని ఎంబ్రాయిడరీ చేయబడి వుంది. తీసుకుంటూ ఆమె కళ్ళల్లోకి చూసాడు. సైలజ చిన్నగా నవ్వి సిగ్గుతో తలవంచుకొంది. ఆమె బుగ్గలు యెరుపెక్కాయి. గుడ్‌నైట్ చెప్పి బెర్తు యెక్కిపోయాడు.

వినయ్‌కు నిద్ర రావటంలేదు. సైలజ వేపు చూసాడు. అంతవరకూ అతని వేపే చూస్తున్నదేమో కళ్ళు చటుక్కున మూసేసుకుంది. వినయ్ నవ్వుకుని, వీక్లీ తీసుకుని చదువుతూ నిద్రలోకి యెప్పుడు జారుకున్నాడో తెలియదు.

హఠాత్తుగా తెలివి వచ్చింది, వినయ్‌కు. సైలజ లేపుతోంది.

"ఏమండీ!..." అన్నాడు మత్తుగా,


"యేంలేదు! మీరు దివినుండి భువికి రావాలి అర్జంటుగా."

"యెందుకండీ..." అన్నాడు కొంచెం విసుగ్గానే.

"చెబుతాను. ముందు మీరు దిగుతారా?

మీ పిల్లవాడు తెలివైనవాడే కాని చురుకుగా ఉంటున్నాడా?

(ఈ పట్టీకి ఎదురుగా గుర్తుపెట్టి చూచుకోండి)



ఉదయము గం॥ 7 లు పిల్లవాడు నిద్రనుండి లేచేడు. మీరు వానిని ఒక సారి కంటె ఎక్కువ సార్లు లేపవలసి వచ్చిందా? వాడు చికాకుగా ఉన్నాడా? ఇంకా అలసటగా ఉన్నాడా? వాని కాదాదనపు పరిస్థితిని ఈ పట్టీ మీద గుర్తు పెట్టండి.



ఉదయము గం॥ 9 లు వాడు స్కూలుకి వేళ్లే వేళ అయింది. స్కూలుకి వెళ్ల డమునకు మారాము చేస్తున్నాడా? పెన్సిలు కాని పుస్తకములు కాని మరచి పోవాడా?



సాయంత్రము గం॥ 5 లు వాడు స్కూలునుండి తిరిగి వచ్చేరు, వాడు సాయంత్రము ఆడుకొనునపుడు ఉత్సాహముగా లేడా? తోట పిల్లల మీద ఫిర్యాదు చేస్తాడా? పట్టీ మీద వాని పరిస్థితిని ఎలా గుర్తు పెడతారు?



రాత్రి గం॥ 7 లు మీరు వానికి చదువు చెబుతున్నారు. వాడు ఏలకదగా ఉందదా? విషయము గ్రహించుటకు వాడు పది సార్లు చదవాలా? వానిలో అలసట చిహ్నములు కనపడు తున్నాయా? వాని శక్తి ఎలా ఉందో గుర్తు పెట్టండి.




ఈ క్రింది అంశములు వాని పరిస్థితి ఎలా ఉందో చూచుటకు మరియు దానిని మెరుగు చేయుటకు తోడ్పడతాయి.

1. రోజులో ఎప్పుడైనా వాని చురుకుదనము సగటు కంటె తక్కువగా ఉన్నదని చూస్తే మీ పిల్లవాడు బహుశః విటమిను లోపముతో బాధపడుతూ ఉండవచ్చును. అలసట, చికాకు, అశ్రద్ధ ఇవి అన్నీ విటమిను లోపముయొక్క చిహ్నములే. అశ్రద్ధ చేస్తే యింకా ఎక్కువ కావచ్చును.
2. ఈ చిహ్నములు కనిపిస్తున్న ప్రథమ దశలోనే విటమిన్లు మరియు ఖనిజ లవణములు సరియైన పరిమాణములలో ఉండేలా చూచుకొని బాగుచేసుకొనే అవకాశము ఉంది.
3. మీకు డాక్టర్లు ఏ విటమిన్లు మరియు ఖనిజ లవణములు సిఫార్సు చేస్తారో అవి విటమినెట్స్ ఫోర్టెలో ఉన్నాయి.
4. విటమినెట్స్ ఫోర్టెలో మీ దేహమునకు ప్రతి రోజు అవసరమైన 11 విటమిన్లు 5 ఖనిజ లవణములు ఉన్నాయి.
5. వానికి ఒక విటమినెట్స్ ఫోర్టెను ప్రతి రోజూ ఇవ్వండి. వాడు రోజంతా శక్తి ఉత్సాహములతో ఉంటాడు.

ROCHE **విటమినెట్స్ ఫోర్టె**
ట్రేడ్ మార్కు

రోజంతా శక్తి ఉత్సాహములతో ఉండండి
ఒక్క విటమినెట్స్ ఫోర్టె వేసుకోండి



RP-2372 A

బిగరా..." అంది కోపంగానే. క్రిందన ఒక రిద్దరు ప్రయాణీకులు అసహనంగా కదిలారు.

"యేమిటి చెప్పండి." అని దిగి ఆమె బెర్తు మీద కూర్చుని అడిగాడు వీక్లీలో పేజీలు తిప్పుతూ,

"యేం లేదండీ. నాకు నిద్ర రావటం లేదండి. యేమైనా కబుర్లు చెప్పండి."

"భలేవాళ్లే. అంతగా నిద్ర రాకపోతే ఈ వీక్లీ చదువుకోండి..." అమె కిచ్చాడు.

కిటికీలోనుండి విపరీతమైన చలిగాలి వేస్తుంటే గ్లాసుడోర్సు దించేసాడు. సిగరెట్టు వెలిగించుకోబోయాడు.

"సిగరెట్టు త్రాగొద్దు నాకా వాసన పడదు ప్లీజ్..." అంది వీక్లీమీద పెన్నుతో యేదో రాస్తూ. వినయ్ మానేసాడు.

"యేమిటి రాస్తున్నారు నా పుస్తకం మీద..."

"చదవండి మీకే తెలుస్తుంది ..." అంటూ తిరిగి ఇచ్చేసింది.

రెండో పేజీమీద 'ఐ' అని, ఆ తర్వాత పేజీమీద 'లవ్' అని, ఆ తర్వాత పేజీమీద 'యూ' అని వుంది. ఆశ్చర్యంగా ఆమె వేపు చూసాడు. ఆమె అవనత వదనే అయింది. సిగ్గును సింగారించుకుని యెక్కడో ఆడవాళ్లు రాసే నవలల్లోనూ; తెలుగు సినిమాల్లో తీసే దృశ్యాలతోనూ; యిలాంటి అసహజ సంఘటనలు జరుగుతాయి. కానీ నిజ జీవితంలో యిలా... ఆలోచించ లేకపోయాడు, వినయ్. ఆలోచనలు శైలజవేపు వెళ్లాయి. శారీరక సౌందర్యంతోపాటు, విద్య విజ్ఞానం, సభ్యతా సంస్కారం వున్న మెరుపుతీగలా పుత్తడి బొమ్మలా వుంది.

"నేనేం తప్పు రాసానా..." అంది తల యెత్తి అతని కళ్లల్లోకి చూస్తూ.

"అబ్బే. అదేం లేదు..." ఆలోచిస్తున్నాడు వినయ్. అతనికి హేతువాదం మీద బలమైన నమ్మకం వుంది. జాతి మత కులతత్వం మొదలైన మూఢ విశ్వాసాలకు సుదూరంలో వున్న యువకుడు. వివాహం మీద తనకీ మొదట్నుంచి అలాంటి అభిప్రాయమే వుంది. అన్నీ కాకతాళీయంగా అతని జీవితంలోకి చొచ్చుకు వస్తున్నాయి.

"మా నాన్నగారికేం జాతి మత కుల భేధాలు లేవు. మాకు చాలా డబ్బుంది.

ఇంద్ర ధనుస్సు

నేనే మా అమ్మకీ నాన్నకీ కొడుకునీ కూతుర్నీ... పెళ్లి విషయంలో నాకు స్వేచ్ఛ వుంది. మీరు వొకసారి, మీ తల్లిదండ్రులతో మా నాన్నగారి దగ్గరకొస్తే సరి. అన్నీ మాట్లాడుకోవచ్చు. యేమంటారు ?..."

వినయ్‌కు వివాహ వ్యవస్థమీద కొన్ని అభిప్రాయాలు వున్నాయి. సాంప్రదాయాలలో కొంచెం మార్పు రావాలి. పెళ్లి విషయంలో యువతీ యువకుల్ని జాతి, మతం, సాంప్రదాయం, గోత్రాలు శాఖలు వీటన్నిటి మధ్య బిగించేస్తున్నారు. యువతరం వీటన్నిటినీ ఛేధించి వొక కొత్త సమాజం స్థాపించుకోవాలి. అందులో అధికారం, అహంకారం, అసహనాలకు బదులుగా, సమత, మమత,ఆర్ద్రత పెంపొందించబడాలి అతని ఆలోచనలు రైలు వేగం కన్నా ముందుగా ప్రయాణిస్తున్నాయి.

"మన పెళ్లికి మీరు అంగీకరిస్తే ఈ బోడి ఫీల్డు ఆఫీసరు ఉద్యోగమేమిటి, యెంచక్కా ఫారిన్ పంపించి చదివిస్తారు మా డాడీ" అంది శైలజ. అతని ముంజేతి వేళ్లను తాకుతూ. వినయ్ వేళ్లు తీసుకోలేదు.

"శైలజగారూ ఆస్తి, అంతస్తు యివన్నీ చెప్పకండి. వీటితో నాకు సంబంధంలేదు. నాకుండే వ్యక్తిత్వం నాకుంది. యెందుకో మనం యిలా కలిసాం. ఈ రైలు ప్రయాణం జీవితంలో మీతో ప్రయాణం చేయమనీ ప్రోత్సహిస్తోంది. అలాగే తప్పకుండా" అన్నాడామె కళ్లల్లోకి చూస్తూ.

"థాంక్ గాడ్" అంటూ అతని చేతిని తన చేతిలోకి తీసుకుంది.

"యిద్దరూ దగ్గరయ్యారు. ఆమె వొంటి నిండా ఫారిన్ సెంటు వాసన వొస్తోంది.

"ఈ ఉంగరంలో ముత్యం వుండటం బాగులేదండి. మీ పసిమి రంగు ఛాయలో మాచ్ కాలేదు. కెంపు ఉంగర మయితే బాగుంటుంది" అంది చేతి వేళ్లను మృదువుగా తాకుతూ.

"అప్పుడే మొదలయిందన్నమాట... అభిప్రాయాలు రుద్దటం" అన్నాడు నవ్వుతూ.

"మరేమిటనుకున్నారు, భర్త అంటే భార్య అభిరుచుల్ని అభిప్రాయాల్ని, కోరికల్ని తూచ తప్పకుండా నెరవేరుస్తానని రాసిచ్చిన ప్రోనోటు లాంటి వ్యక్తి."

యిద్దరూ నవ్వుకున్నారు.

"నాలో యేంచూసి ప్రేమించావు శైలజా" ఆర్ద్రంగానే అడిగాడు, ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటూ.

"ఉహూ, యిప్పుడు చెప్పను" అంది బింకంగా.

"మరెప్పుడు చెబుతావు మొదటిరాత్రా"

"పొండి మీరు మరీనూ" అంది సిగ్గుతో ముఖం కప్పకుంటూ.

కొవ్వొత్తులు-వటవృక్షాలు

ఈ అధికార విషనాగులమధ్య
ఈ అన్యాయాల గరళాల జల్లులమధ్య
ఈ కావట్యాల విలయాగ్ని
జ్వాలాఘోషలమధ్య
ఈ శుష్కవాగ్దానాల — శూన్య ఉపన్యాస
విన్యాసాలమధ్య
మా నీతి నిజాయితీలు
అడవికాచిన వెన్నెలా
అరణ్యరోదనంలా
కేవలం 'డిగ్రీ' వున్న యువకుడిలా
ఏందుకూ పనికిరావటంలేదు.
మా నయనవీధులనిండా
కన్నీళ్ళ కాలువలు
నిరంతరం — నిర్విరామంగా
ప్రవహిస్తూంటాయి
లోపల — లోలోపల
హృద్విపంచి 'అసావేరి'ని
మేళవిస్తూంటుంది
ఈ బ్రతుకు యెడారిలో
అవసరాల దాహం తీరక
ఒక్క జలకణంకూడా కానరా
మా జీవితాశ కుసుమదళాలు
ఒక్కొక్కటిగా రాలిపోతూన్నాయి
మా కన్నీటి వెతలు — లోకులకి
వినోదకతలు
మేం... 'కొవ్వొత్తులం'
మేం... 'వటవృక్షలం'

— ద్వా. నా. శాస్త్రి

★ మందపాకలో ఉప్పెన నాడు పంచాయితీ వారి కొత్త భవనంలో తలదాచుకోటానికి చేరిన వారిలో వధ్య వయస్కురాలికి నాంచారమ్మ పూనకం వచ్చింది. గంగాభవాని మన్ను వద్దన్నా వస్తున్నావ. అంతగా వ.వ.మల్ని బలి తీసుకోవాలనుకుంటే తీసుకోవిపో అంటూ ఆమె ఎడి పోయింది. ఇది జరిగిన పది నిమిషాలకే ఉప్పెన వచ్చి పడింది.

★ ఉప్పెన సమయంలో తాడిచెట్టు ఎక్కి మట్టలను పట్టుకొని 25 మంది సభ్యులు గల కుటుంబంలో నేను ఒక్కడనే బతికిబయట పడ్డానని పాలకాయ తిప్పక చెందిన శ్రీ చిలకల పూడి అంజయ్య చెప్పారు.

★ బందరు తాలూకా రంగనాయకమ్మపేటలో ఇటుక గోడలఇల్లు ఒక్కటే వున్నది. దానిలో తలదాచుకున్న మొత్తం 100 మంది సజీవ సమాధి అయ్యారు.

తుఫాన్ విపరీతాల వింతలు

★ ప్రకాశంజిల్లా కుర్చేడు నుండి గుంటూరు జిల్లా వినుకొండకు వెడుతున్న ప్రయివేటు బస్సు గుండ్లకమ్మ నదిలో కొట్టుకుపోయింది

★ బందరు రేవు దగ్గర సత్తిరాజు ఉప్పెన సమయంలో తన కుటుంబంతో పడవలో సముద్ర తీరాన వున్నాడు. ఉప్పెన వచ్చి అతడి పడవ అడవిలోకి కొట్టుకు పోయి చెట్టు మీదకు ఎక్కింది. అతడు అతని భార్య, చిన్నపిల్ల, మరో యిద్దరు బతికి బయటపడ్డారు.

★ గొల్లపాలెం సర్పంచ్ ఉప్పెన సమయంలో సూర్యాలు పైకి ఎక్కి బతికాడని, అందరూ పోతే నేనుమాత్రంఎందుకు బతకాలని దూకి మరణించాడని అక్కడి ప్రజలు చెప్పారు.

★ సలభై ఎకరాల వ్యవసాయం చేసుకొనే భూస్వామి తన కుటుంబంలో అందరూ పోగా చివరకు ఏమీ మిగలక ఎవరోయిచ్చిన లుంగీ కట్టుకుని నిలబడి వుండవలసి వచ్చింది.

★ మంగళగిరిలో ఒక పూరి ఇంట్లో నివసిస్తున్న ఒక తల్లి, తన రెండు రోజుల పసికందు, 3ఏళ్ల బాలికల ప్రాణాలు కాపాడ్డానికి ప్రక్క ఇంటిలోకి వెళుతుండగా పసికందు గాలికి ఎగురగొట్టబడి కొంచెం దూరంలో గల నీటి పారుదల తూములోని ముళ్ల కంచెలో పడింది. 3 ఏళ్ల బాలిక గాలి తీవ్రతకు ఎగిరి కొంచెం దూరంలో గల చింత చెట్టుకొమ్మను పట్టుకుంది. తల్లి స్పృహ కోల్పోయింది. మరు నాటి ఉదయం గ్రామస్థులు ఆ ఇద్దరి పిల్లలను ప్రాణాలతో వుండగా చూచి తల్లి దండ్రులకు అప్పచెప్పారు.

(సేకరణ : ప్రసాద్.)

ఇంద్ర ధనస్సు

రైలు ఒంగోలులో ఆగింది. ఇద్దరూ టీ తాగారు. తర్వాత శైలజ పెండ్లి చేసికున్న తర్వాత కాపురం యెలా సరిదిద్దుకోవాలో, తన అభిరుచులేమిటో... యివన్నీ చెప్పింది. యిద్దరూ కలసి అరమరికలు లేకుండా, తమ భావి జీవనానికి కావల్సినవన్నీ ప్లాన్లు వేసుకున్నారు. భువనేశ్వర్‌లో తమ ఎడ్రస్ యిచ్చింది.

"అబ్బ ఆకలేస్తోంది బాబూ... యేం భోజనమో ఏమో జైల్లో ఖైదీలు కూడా తినరు..." అంటూ బేగ్‌లో నుండి అరటి పండ్లు తీసింది.

"యివింకా పచ్చిగా వున్నాయి..." అన్నాడు వాటిని చూసి.

"అంటే మన ప్రేమలా..." అని కొనసాగి.

"మరెలా బాబూ... మీరు తినొద్దంటున్నారు." అంది చిన్న పిల్లలా బుంగమూతి పెడుతూ.

"పోనీ నా దగ్గర బెడ్ స్లైసు లున్నాయి. తింటావా ??..." అంటూ తీసిచ్చాడు.

"బాగానే వుంది. రోగిష్ఠి వాళ్ళలా బ్రెడ్ తినడం..." అంటూ తీసుకొని సగం అతని కిచ్చి తినడం ప్రారంభించింది.

"మనం నిజంగా రోగులమే. మామూలు రోగులం కాదు. ప్రేమ రోగులం..." అన్నాడు లాలనగా.

"దానికి పథ్యం యిది కాదు..."

"మరేది పథ్యం" ఆమె ఎర్రగులాబీ బుగ్గలను చూసాడు.

'మీరలా చూడకండి. నాకుసిగ్గేస్తోంది' అంది బుగ్గల్ని రెండు చేతుల్తో కప్పుకుంటూ.

రైలు గూడూరు వచ్చేసింది. పోర్టర్ ఆమె లెదర్ సూట్‌కేస్‌నూ, బ్యాగ్‌నూ దింపాడు రైలు కదిలేవరకూ, శైలజ కిటికీ దగ్గరే నిలబడ్డారిద్దరూ.

"ఈ పెళ్ళంటూ ఒకటి లేకపోతే, నేను మీతో వచ్చేదాన్ని ... డైరక్టుగా యిద్దరం కలిసి డాడీ దగ్గరకు వెళ్ళి వుండేవాళ్ళం... నేను వారం రోజులలో మీకోసం యెదురు చూస్తూ వుంటాను..." అంది మృదువుగా ఆమె కళ్లలో రెండు ముత్యాల్లాంటి కన్నీటి బొట్లు. రైలు కదలడానికి సిద్ధంగా వున్నపుడు, ఆమె పద్మాల్లాంటి చేతుల్ని మృదువుగా ముద్దు పెట్టుకున్నాడు.

* * *

తిరుగు ప్రయాణంలో రెండు రోజుల తర్వాత, వినయ్ చాలా హుషారుగా వున్నాడు, అతను సెలక్టయ్యాడు. అతని జీవితం యింక నందనవనమే మరి. ఒడిదుడుకులు లేకుండా సాగుతుంది అతని తలపులనిండా శైలజే వుంది. రెండురోజులాగి భువనేశ్వర్ వెళ్లాలి. వచ్చేటప్పుడు పెళ్ళి గ్రాం యిమ్మంది. కానీ సర్‌ప్రైజింగ్‌గా వెళ్లాలి. వినయ్ యిలాంటి ఆలోచనలతో నిద్రలోకి జారుకున్నాడు. మళ్లీ ఉదయం ఏడు గంటలకే అతనికి ఏలూరులో తెలివి వచ్చింది. తొందరగా తెమిలి కాఫీ త్రాగుతూ పేపరు కొనుకున్నాడు. అందులో వొకచోట ఆ ప్రకటనను చూసి, శిలాప్రతిమే అయ్యాడు.

"ఈ ఫొటోలో అమ్మాయి వొంటికి మన స్థిమితం లేదు. ఇంటినుండి పారిపోయింది వయస్సు యిరవైయేళ్లు. తెల్లగా ముక్కు చివరన బంగారు కాడ దానికి ముత్యం వుంటుంది. ఆమెకు పెండ్లయింది. కానీ భర్త మోసంచేసి పారిపోవటంతో పిచ్చిదయిపోయింది. పేరు శైలజనీ... లేకపోతే మరొకటనీ చెబుతుంది. పెండ్లి చేసుకుంటాననంటుంది. ఈ అమ్మాయి ఆచూకీ తెలిపినవారికి తగిన బహుమతి యివ్వబడును.

తండ్రి
పి. రాఘవేంద్రరావు
సూర్యవిహార్, భువనేశ్వర్

మరి చదవలేకపోయాడు వినయ్.

రైలు కదిలింది. పచ్చటి పొలాల మధ్య తెల్లవారుఝామున కురిసిన మంచు బిందువులు ప్రకృతి కార్చిన కన్నీటి బొట్లులా వున్నాయి.

వినయ్ వెంటనే కవరుతీసి ఎడ్రసుకు వుత్తరం రాస్తూ వొకసారి ఆకాశం కేసి చూసాడు. అక్కడ వర్షంలేదు. ఇంద్రధనుస్సు లేదు. ఆ రాత్రి శైలజ యిచ్చిన దిండు మీద ఇంద్రధనుస్సు మాత్రం అతని దగ్గర వుండిపోయింది.

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

పెబాస్ రావ్‌ప్రసాద్ :

బి. ఎస్. రావ్‌ప్రసాద్ గోల్కొండ కేంద్రీయ విద్యాలయంలో ఎనిమిదవ తరగతి విద్యార్థి. తక్కిన విషయాలతో పాటు చిత్ర రచనలోను ఇతడు మొనగాడు. వయస్సు పన్నెండు సంవత్సరాలు. రాష్ట్ర స్థాయిలోను అఖిలభారత స్థాయిలోను జరిగిన చిత్ర లేఖనం పోటీలలోను, ప్రదర్శనాలలోను పాల్గొని పెక్కు బహుమానాలు పొందాడు. ఈసారి సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు కోసం బర్త్ టు ది ఫ్రెండ్‌షిప్ ప్రాజెక్టు అనే వర్ణ చిత్రం రచించాడు. గెలుపొందాడు. సోవియట్ ల్యాండ్‌వారు నల్లసముద్రం తీరంలో నిర్వహించే ఆర్టెక్ యంగ్ పయనీర్ శిబిరంలో కొన్ని వారాలపాటు పాల్గొని భారతదేశానికి తిరిగి వస్తాడు. ఐదు సంవత్సరాలుగా ఈ అవార్డును గోల్కొండ కేంద్రీయ విద్యాలయం వారే గెలుచుకుంటున్నారు. ఇదే విశేషం.

శ్రీ నార్వేకర్ చిత్రాలు :

బొంబాయిలోని జె. జె. లలిత కళాశాలలో 1953 లో పట్టం పుచ్చుకుని, ప్రసిద్ధ చిత్రకారులు బి. కె. హాల్డ్, ఎస్. జి. జింఖాలీకర్, ఆర్. ఎస్. గోసాలీలవద్ద ప్రత్యేక శిక్షణ పొంది, కొంతకాలం కిర్లోస్కర్ ప్రెస్ (పూనే)లో కొంతకాలం, ప్రతిభ అడ్వర్‌టైజింగ్ సంస్థ (బెంగుళూరు)లోను చిత్రకారుడుగా వుండి ప్రస్తుతం నగరంలోని ఎస్. డి. స్టీవర్ట్ సంస్థలో చిత్రకారుడుగా వున్న శ్రీ ఎస్. వి. నర్వేకర్ అక్టోబర్ చివరవారంలో వారంపాటు కళాభవన్‌లో జరిపిన చిత్ర ప్రదర్శన. ఆయన ప్రకృతి పరిశీలనకు తార్కాణంగా వుంది. ఆయనపూనే, బెంగుళూరు, హైదరాబాద్ నగరాలలోని దృశ్యాలు 24ను అద్భుతంగా చిత్రించారు. వీటిలో భూమి జలాన్ని కలిసేచోటు అనే హుసేన్ సాగర్ చిత్రాన్ని రాష్ట్ర లలిత్ కళా అకాడెమీ తీసుకొంది. నౌబత్ పహాడ్‌వంటి దృశ్యాల చిత్రీకరణ అతి సహజంగా వుంది. హిందోళ, దేవగాంధి రాగాలను ప్రాచీన సంప్రదాయానుసారం చిత్రించారు. ప్రేక్షకుల ఊహలకు పరీక్షవంటి ఆధునిక కళకన్నా నార్వేకర్ చిత్రాలు విభిన్నమైన ఆనందం కలిగించి ఆయా నగరాలను స్వయంగా దర్శించినంత సంతృప్తిని కలిగిస్తాయి.

ఆదర్శ మహిళామండలి

ఆదర్శ మహిళామండలి [వెంగళరావు నగర్] నూతన కార్యవర్గం ఎన్నికయింది. ఈ కార్యవర్గం మూడు సంవత్సరాల పాటు పదవిలో వుంటుంది. అధ్యక్ష శ్రీమతి వై. లక్ష్మీప్రసన్న. ఉపాధ్యక్ష శ్రీమతి పి లలిత, కార్యదర్శిని — శ్రీమతి ఎం. మహాలక్ష్మి. సంయుక్త కార్యదర్శిని — శ్రీమతి కె. సుగుణ, కోశాధికారి—శ్రీమతి ఎం. పార్వతి, కార్యవర్గ సభ్యులు— శ్రీమతులు సి. ఇందిర, కె నళిని, ఇ సరోజిని. ఈ మండలి దేవీ నవరాత్రోత్సవం సందర్భంగా శ్రీమతి న్యాయ...తి కామేశ్వరి అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర...ఫిక సంక్షేమ సలహామండలి ఉపాధ్యక్ష శ్రీ ... మూరిబాయి కృష్ణంరాజు ప్రసంగిస్తూ, మహిళల సర్వతోముఖాభివృద్ధికి మహిళామండలులు చేయవలసిన కృషిని గురించి వివరించారు. శ్రీయుతులు న్యాయపతి రాఘవరావు, జి. రామకృష్ణారావు, ఎస్. పి. రమణారావు మున్నగువారు ప్రసంగించారు. డాక్టర్ లికుమకరావు నాటిక, ప్రొద్యాసర్లు వస్తున్నారు జాగ్రత్త హాస్యనాటిక, జానపద నృత్యాలు ప్రదర్శించారు.

జనతాలో రాజీనామాలు :


రాష్ట్ర జనతా పార్టీలో ఇంకా భావ సమైక్యం ఇంకా ఏర్పడలేదు. కొన్ని దశాబ్దాలుగా భిన్న సిద్ధాంతాలతో ఉన్నవారు మహత్తర లక్ష్యాన్ని సాధించడం కోసం ఏకం కావడం, విజయం సాధించడం అపూర్వం. ఆ విజయం భిన్న సిద్ధాంతాల వారిని కలిసి కట్టుగా పని చేయించ గల బలం కలదే. కాని, పాత సిద్ధాంతాలు అంత త్వరలో తొలంగ పడం కష్టమని నవంబర్ మూడవ వారంలో జనతాపార్టీ ప్రముఖులు 32 మంది పదవులకు రాజీనామా యిచ్చి, సామాన్య కార్యకర్తలుగా వ్యవహరించడానికి నిర్ణయించుకోడం నిదర్శనం. వీరిలో ఒకరు తప్ప తక్కిన వారంతా జనసంఘ సభ్యులు. వీరిలో శ్రీ జూపూడి యజ్ఞ నారాయణ మున్నగువారున్నారు. రాష్ట్ర జనతా అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం రాజీనామాలను ఉపసంహరించుకోవాలని కోరారు.

కవితా కదంబం

దీపావళి సందర్భంగా నవంబర్ 4వ డాక్టర్ పి. ఎస్. ఆర్ అప్పారావు అధ్యక్షతన అంతర్జాతీయ తెలుగుసంస్థ ఏర్పాటుచేసిన కవితా కదంబం కవి సమ్మేళనంలో ... అంతటి నరసింహం, చేకూరి రామారావు, జి వి సుబ్రహ్మణ్యం, ముదిగొండ శివప్రసాద్, ముదిగొండవీరభద్రశాస్త్రి, శ్రీమతి లత, మారిషస్ నుంచి వచ్చి తెలుగులో ప్రత్యేక శిక్షణ పొందుతున్న శ్రీయుతులు సోమన్న సోమయ్య, పుష్పరంగా సూరయ్య, సత్యదేవ్ అప్పడు, కుమారి సుబ్బలక్ష్మి పాల్గొన్నారు. మారిషస్ తెలుగుకవులను పరిచయం చేయడం ఈ సమావేశం ఉద్దేశమని డాక్టర్ అప్పారావు అన్నారు. ... లతో, ... దయ విమర్శలతో గోష్ఠి కొనసాగింది.

ఉపశ్రుతి :

అదుగో ద్వారక, అలమందలవిగో! అర్జునుడు దక్షిణం వైపు చేతులు దాచుతున్నాడేమిటి? అని అడిగింది, నవంబరు 19 న రవీంద్రభారతి మిని థియేటరులో పాండవ ఉద్యోగ విజయాలు నాటకం చూస్తున్నచిరంజీవిని అపర్ణ. ద్వారకా హోటలు అక్కడే వుంది గదా అమ్మాయి! అని చలోక్తి విసిరారు ప్రక్కన వున్న ప్రేక్షకులొకరు.★



జి. వి. జి. పేజీ

ఏటా సభ్యులని మారిస్తే?

ఇది చాలా కాలం క్రితం జరిగిన సంగతి. కొంతమంది న్యాయ నిర్ణేతలు పోటీకి వచ్చిన ఫిల్ములు చూస్తున్నారట. విద్యుచ్ఛక్తి ఓల్టేజ్ హఠాత్తుగా డ్రాప్ అవడంతో తెరమీది బొమ్మ కాస్త డల్ అయింది దాంతో ఒక న్యాయ నిర్ణేత "అరే! ఈ చిత్ర ఛాయాగ్రాహకుడు మంచి అనుభవజ్ఞుడే! ఈ షాట్‌ను యింత పేలవంగా తీశాడేమిటి చెప్మా!" అన్నాడట పక్కనున్న వ్యక్తితో. ఈ విషయం యిప్పుడు ఎందుకు చెప్పవలసివచ్చిందంటే — ఉత్తమ చిత్రాలను ఎన్నిక చేసే కమిటీ సభ్యులకు చలనచిత్ర సాంకేతిక పరిజ్ఞానం అంతో ఇంతో వుండడం అవసరం. 1976లో ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా కేంద్రం ఎన్నుకున్న "ముత్యాలముగ్గు"కు మన రాష్ట్ర ప్రభుత్వపు ద్వితీయ బహుమతి ప్రకటింపబడినప్పుడే యిటు పరిశ్రమలోనూ, అటు ప్రజలలోనూ కొన్ని సందేహాలు తల ఎత్తాయి అసలు ఉత్తమ చిత్రాన్ని ఎన్నుకోడానికి కొలబద్దలేమిటి? ఇలాంటి నిర్ణయాల ద్వారా చిత్ర పరిశ్రమకు లభించే ప్రోత్సాహ మెలాంటిది? ఉత్తమ చిత్ర నిర్మాణానికి దోహదకారి కాని ఈ నిర్ణయాలు ఎందుకు? ఈ కమిటీ సభ్యులు ప్రతి ఏడూ వారే ఉండడంకన్నా ఏటా సభ్యులను మార్చుతూ వస్తే, ఉత్తమ చిత్రాల ఎన్నిక మరింత సర్వ జనామోదనీయంగా ఉంటుందేమో — అని కొందరి ఆశాభావం.

జయ "మాలిన్యం!"

ఒక తమిళవార పత్రికలో జయమాలిని ఫోటో వేసి, దానికింద "ఈమె నాట్యం వున్న చిత్రం తెలుగు ప్రేక్షకులకు పాయసం లాంటిది" అని ప్రచురించారు. అది చూసి, "ఇది — మరీ అన్యాయం," అన్నాను ఒక తమిళ పాత్రికేయుడితో. "ఇందులో అన్యాయ మేముందండి? ప్రతి తెలుగు చిత్రంలో ఒక సెక్సీ డాన్స్ విధిగా వుంటోంది కదా? ఆ సెక్స్ డాన్సు ఎంత జయమాలిన్యంగా వుంటే అంత బాగా ప్రేక్షకులను ఆకర్షిస్తుందని కదా మీ నిర్మాతల నమ్మకం?" అన్నాడతను. నేటి తెలుగు చిత్రాల గురించి అన్యభాషలవారి అభిప్రాయం ఈ తీరున వుంది

శృతిమించిన రాగాలు!

అత్యవసర పరిస్థితిలో కఠినతరం చేయబడ్డ కొన్ని సెన్సార్ నిబంధనలు మాత్రం కొత్త ఏలుబడిలోకి కేంద్రం వచ్చాక కొంతవరకు సడలింపబడి వుండవచ్చేమోగాని, అసలు 'సెన్సార్ కోడ్' ఏమాత్రం మార్చబడలేదు ఇది గుర్తించక కొందరు నిర్మాతలు మోతాదుకు మించిన సెక్సీ దృశ్యాలు జొప్పించడానికి విజృంభిస్తున్నారు ఇది శృతిమించి రాగాన పడి, మరింత జుగుప్సాకరంగా తయారౌతోందని ప్రజలు భావించి ఆందోళన ప్రకటించి, అది కేంద్ర ప్రభుత్వ దృష్టికి వచ్చి తగు చర్య తీసుకునేలోగానే నిర్మాతలు జాగ్రత్తగా యిటువంటి దృశ్యాలను తగు మోతాదులో ప్రవేశ పెట్టడం మంచిదే కదా? సంచలనం కలిగించి పునర్నిర్మించబడిన "కిస్సా కుర్సీకా" చిత్రంలో కొన్ని కోతలు సూచించింది సెన్సార్. అలాగే స్నేహలతారెడ్డిగారి పతి పట్టాభిరామరెడ్డిగారి "చండమారుతం" అనే కన్నడ చిత్రం సెన్సార్ సుండరి ఆమోదం పొందలేదు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పదవికే ముప్పు తెచ్చిన రాజన్ కేసు ఆధారంగా తీయబడిన "రాజన్ పరన్‌జ్ఞ కథ" మలయాళ చిత్రం కూడా ఆమోదం పొందలేదు హింసాకాండ, జుగుప్సాకరమైన దృశ్యాలకు సెన్సార్‌కోడ్ ప్రకారం అనుమతి లభించదు కదా?

పొరుగింటి పుల్లకూర!

ఒక తమిళ కథకుడు తాను 'కొత్తగా' రాసిన ఓ సినిమా కథను టూకీగా నాకు చెప్పి, దానిని ఏ తెలుగు చిత్ర నిర్మాతకైనా సిఫారస్ చేయమన్నాడు. అది ఎవరికైనా ఇట్టే నచ్చుతుందన్నాడు. ఆ కథ ఏమిటంటే... ఒక గ్రామం. ఆ గ్రామంలో ఓ హీరో. పేదవాడు. అన్యాయాన్ని, అక్రమాలను సహించలేడు... ఆ గ్రామంలో దుష్టత్రయం. వాళ్ళు ఆ ఊరి పెద్దలు. వాళ్ళు చేసే అన్యాయాలకు అంతు వుండదు పొలడబ్బాలు దాచేస్తారు. ఎరువులు బ్లాక్‌లో అమ్ముతారు. ఇలా పేదలను హింసిస్తుంటారు. వాళ్ళ దురాగతాలను ఎదిరించిన హీరోమీదే కుట్రతో లేనిపోని నేరం మోపి, జైలుకు పంపిస్తారు హీరోయిన్ కూడా నమ్మి తన ప్రియుడ్ని ఈసడించుకుంటుంది. హీరో వీరావేశంతో జైలు ఇనుప ఊచలను హాస్యనటుడు అందించిన బ్లేడుతో కోసి, జైలునించి తప్పించుకొని పారిపోయి, చివరికి ఎత్తుకు పై ఎత్తు వేసి, దుష్టత్రయాన్ని పతాక సన్నివేశంలో కొన్ని ఫైట్స్ అనంతరం పోలీసులకు అప్పగించి, చివరికి హీరోయిన్‌ను ఆనందంతో పెళ్ళాడేస్తాడు. 'దుష్టశిక్షణ, శిష్టరక్షణ'తో కథ సుఖాంతమవుతుంది. కథ సాంతం విన్నాక నేను నవ్వి, "అయ్యా, ఇలాంటి కథలు ఇదివరకెన్నో తెలుగులో తయారయ్యాయి అంచేత, ఈ కథను ఎవరూ తీసుకోరు," అన్నాను మూడు రోజుల తర్వాత ఆ కథకుడు నాకు ఒక చోట తారసిల్లి, "నే వినిపించిన కథ ఏ నిర్మాతకూ నచ్చదని కదా మీరు నిరుత్సాహపరిచారు? నిన్ననే ఒక నిర్మాతకు అమ్మేశాను. ఐతే, మీ అభిప్రాయంలో ఒక నిజం లేకపోలేదు. అదే కథను ఏ తెలుగు రచయిత అయినా యిస్తే, వారికి గుర్తించక పోవొచ్చు మేం తమిళ కథకులం కదా — మీ నిర్మాతల దృష్టిలో మా కథలకున్న వాల్యూ వేరు!" అన్నాడు. అవాక్కయిపోయాను.

ప్రధాని స్క్రిప్టు రాసిన సినిమా!

"మహాభారతం" ఆధారంగా మన ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ చాలా కాలంగా ఇంగ్లీషులో తయారుచేసిన ఒక సినిమా స్క్రిప్టును ఆయన మిత్రుడు జె. జె మొహ్తా భారీ ఎత్తున తెర కెక్కించనున్నారు శ్రీకృష్ణుడుగా శశికపూర్, అర్జునుడుగా ధర్మేంద్ర, ద్రౌపదిగా హేమమాలిని, కర్ణుడుగా వినోద్‌ఖన్నా, అభిమన్యుడుగా ఋషికపూర్, యుధిష్టిరుడుగా రాజేంద్రకుమార్, రుక్మిణిగా సులక్షణా పండిట్ యింతవరకు ఎన్నికయ్యారు. 70 ఎం. ఎం. లో తయారయ్యే ఈ హిందీ చిత్రానికి రామానంద్ సాగర్ దర్శకుడు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి శాలినీ పటేల్ "రాజ్‌మాత" అనే చిత్ర నిర్మాణానికి ఉపక్రమించారు.

రౌడీ రంగమ్మ

విజయనిర్మల దర్శకత్వంలో విజయకృష్ణ మూవీస్ "రౌడీ రంగమ్మ" చిత్రం నవంబర్ 6న ప్రసాద్ స్టూడియోలో ప్రారంభమైంది విజయనిర్మల, చంద్రమోహన్, నాగభూషణం, మోదుకూరి సత్యం తొలినాటి షూటింగ్‌లో పాల్గొన్నారు. మాటలు: మహారథి. సంగీతం రమేష్‌నాయుడు. ఛాయ పుష్పాల గోపీకృష్ణ కూర్పు: ఆదుర్తి హరనాథ్ ★

'చరిత్రహీనులు'లో ఒక దృశ్యం



ఆ రాత్రి రామనాథం పార్వతమ్మ ఏమీ మాట్లాడుకోలేకపోతున్నారు. భర్త తననెక్కడ పలుకరించి అడుగుతాడో డబ్బు గురించి వివరాలు ? విజయను అడిగేందుకే కాలేజీకి వెళ్లారు. అది చెప్పేవుంటుంది. చెప్పకపోతే రోజూలాగా భర్త తనతో మాట్లాడేవారేకదా ? విజయ కోరిక ప్రకారం భార్య నేమీ అడగలేకపోయాడు. ఏవిధంగా చేస్తే కొడుకు మారుతాడో ? అన్న ఆలోచనలతోనే గడిపాడు రామనాథం.

భాస్కర్ గదిలోకి రాగానే సుందరి నెమ్మదిగా అంది.

''ముందు ఆ తలుపు వేసిరండి !''

''అలాగే ! దేవిగారి ఆజ్ఞ !''

అని గది తలుపు గడియవేసి వచ్చి సుందరి పక్కనే కూర్చున్నాడు. బేబీని జోకొడుతూ మరింత దగ్గరగా జరిగింది సుందరి యేంతో రహస్యం చెప్పబోయేందుకు అన్నట్టుగా !

''మీ అమ్మగారు ఏం చేశారో తెలిసిందా ?'' అనడిగింది.

''మా అమ్మ ఏమిటి ? చెయ్యటం ఏమిటి ?'' ఆశ్చర్యపోవటం భాస్కర్ వంతు అయింది.

''మామయ్య ఇంటి వాడకం క్రింద డబ్బు ఇస్తే అందులో సగం కొడుక్కి ఇచ్చుకుని మామగారి దగ్గర అబద్ధంఆడుతున్నారు ! ఇలా యెంతకాలమని? వేలకి వేలు చిన్నకొడుక్కి ఇస్తే మనమేమయిపోతాం చెప్పండి ?''

''వాడేదో కుర్రవాడు. ఎక్కువ ఖర్చులు చేయటం వాడి స్వభావం ! నాన్నగారు యెలాగూ వాడికి ఇవ్వరు డబ్బు ! అమ్మని అడిగితే కాదనలేక ఇస్తుంది. రెండువందలు ఇచ్చినంత మాత్రాన నష్టపోయేదేమున్నది ?''

''అలాగయితే నేనూ నా ఇష్టంవచ్చినట్టు ఖర్చుపెట్టుకుంటాను నేను అడిగినప్పుడల్లా నాకు కావలసినంత డబ్బు ఇవ్వండి. ఇవ్వకపోయారా మీ మర్యాద దక్కదు !''

సుందరి సాధారణంగా నోరు యెత్తదు. ఎత్తితే మాత్రం ఆపటం అంటూ వుండదు ఆ సంగతి భాస్కర్‌కి తెలుసు

''ఆవేశం పనికిరాదు సుందరీ ? అమ్మకి వాడంటే అతి గారాబం. అయినా నీకేం తక్కువయిందని ? అలాంటి లోటు నీకు జరిగినప్పుడు ప్రశ్నించుగాని నీకు సంబంధంలేని విషయాలలో తలదూర్చకు కోడలిగా నీ హద్దుల్లో నువ్వు వుండటం మంచిది !''

''నాకు నీతులు చెప్పతున్నారా ? నా హద్దులేమిటో నేను తెలుసుకోబట్టే మీ అమ్మా తమ్ముడు ఏం చేసినా సహించుకుని వచ్చాను. వందలు దోచిపెడుతుంటే చూస్తూ ఊరుకున్నాను. దిక్కూమొక్కూలేని అనాధని తీసుకువచ్చి ఈ యింటికి రాణీని చేస్తే కళ్లప్పగించి చూస్తూ వూరుకున్నాను. దాని కిచ్చేపాటి విలువకూడా మీరెవ్వరూ నాకివ్వకపోయినా నేను బాధపడను. ఉమ్మడి కుటుంబంలో దోపిడీ విధానానికి నేను వ్యతిరేకిని. మీకు తెలియకుండా ఇంకెన్నో జరుగుతున్నాయి !''

సీరియల్

రాగబంధం

యార్లగడ్డ సరోజినీదేవి

(గత సంచిక తరువాయి)

''ఇంతటితో నీ ప్రసంగం ఆపుతావా ? లేదా ?'' భాస్కర్ కోపంతో గద్దించాడు.

''నేనేదయినా అంటే మీకు కోపం ఇట్టే ముక్కుమీద వుంటుంది. ఇలాగే నా నోరు మూయించుతూవస్తున్నారు. మీ అమ్మ వందలు, వేలు కొడుక్కి ఇస్తుంటే రేపు పంచుకుంటే మనకి వచ్చేది చిప్పా కర్రాను !''

''సుందరీ ! నీవింతటితో సరిపెట్టవు ! తమ్ముడు విషయం మా తల్లి విషయం నీవు ప్రశ్నించవలసిన అవసరంలేదు. సరే ! నీ కోపం తగ్గేవరకూ నేనే బైటికి వెళ్లిపోతానులే !''

భాస్కర్ వెంటనే గది తలుపు తెరుచుకుని బైటికి వెళ్లిపోయాడు. అసహనంతో భళ్లున గది తలుపులు మూసి గడియ పెట్టుకుంది సుందరి.

హాలులో సోఫాలో పడుకున్నాడు. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. ఎవరి గదుల్లో వాళ్లున్నారు. మేడమీద శ్రీనివాస్ గదిలో నుంచి వెస్టర్న్ మ్యూజిక్ వినిపించుతున్నది. విజయ గదిలో లైటు ఇంకా వున్నది. సోఫాను కొంచెంగా మరోవైపుకి తిప్పుకుని మరీ పడుకున్నాడు తననెవరూ గుర్తించరాదని.

భాస్కర్ ఎంత ఆలోచించినా సుందరి అన్న మాటలు సమంజసంగా కనిపించలేదు. శ్రీనివాస్ మనస్తత్వం భాస్కర్‌కి బాగా తెలుసు. డబ్బు ఖర్చుపెట్టటం అంటే మంచినీళ్లప్రాయమని. దానికి తండ్రిగారే ఏదో ఒకవిధంగా మార్గం ఆలోచించగలరని భాస్కర్ విశ్వాసం. తరుగనంత ధనం వున్నది శ్రీనివాస్ ఖర్చుచేసినా బాధలేదు. ఆ ఖర్చు విలువలేనిది అయిపోతున్నదే అని అందరి బాధను.

విజయ వుంటే ఏమయింది ? స్వంత మేనమామ కూతురు. తమ కుటుంబానికి ఎనలేని సహాయం చేసిన అత్తయ్య ఋణం తీర్చుకోవాలనే గాని; అయినా విజయ ఎవరు ? పరాయిది కాదుగా ? ఈ యింటిలో ఒక మనిషిగా; అందరితో చనువుగా; కష్టసుఖాలను పంచుకునే విశాల హృదయంగల విజయ సుందరి దృష్టిలో అనాధ ! హుఁ.. తనకి మేనత్త; మామయ్య; బావలు, ఇంతమంది వుంటే అనాధ యెలా అయింది ? ఎంత ఆలోచించినా భాస్కర్‌కి అందరి విషయాలూ సమంజసంగానే వున్నాయి.

18

రోజూలాగా కాక శ్రీనివాస్ అర్ధరాత్రి దాటిన తరువాత ఇంటికి వస్తున్నాడు. అసలు ఎప్పుడు వస్తున్నాడో ? ఎప్పుడు వెళ్తున్నాడో ఎవరికీ తెలియుటలేదు. ఎందుకిలా వస్తున్నావు ? అని ఎవరూ మందలించటంలేదు.

విజయకి అనుమానంగానే వున్నది. కాలేజీకి సరిగ్గా రావటంలేదని ! అడిగినప్పుడల్లా డబ్బు యిచ్చే తల్లి తండ్రి నిషేధించాడని అసలు యివ్వటం మానుకుంది. అప్పటినుంచీ తండ్రిమీద

జరిగిన కథ-12. ముప్పయ్యేళ్లతర్వాత పుట్టింటి కెళ్లిన పార్వతమ్మ, వదిన జానకి చనిపోవటంతో చిన్ననాడే తండ్రిని, ఇప్పుడు తల్లిని కోల్పోయిన విజయని తనతో తీసుకువస్తుంది. తన ఈ ఉన్నత స్థితికి కారణం భార్య పార్వతమ్మేనని రామనాథం నమ్మకం పార్వతమ్మ పెద్దకొడుకు భాస్కరం. అతని భార్య సుందరి. సుందరికి నల్గురితో కలసిమెలసి తిరగటం గిట్టదు. చిన్నకొడుకు శ్రీనివాస్‌కి దుడుకుతనం ఎక్కువ పాతికేళ్ల క్రితం... పరంధామయ్యగారి కొడుకులు జగన్నాధం, గోపాలంల భార్యలు సుభద్ర, జానకిలు కాపురానికి వెళ్లకుండానే వైధవ్యం పొందిన ఆడబిడ్డ పార్వతికి వివాహం చేయటానికి మామగారి అనుమతి తీసుకుంటుంది జానకి సుబ్బయ్య మాష్టారి శిష్యుడు రామనాథంతో పార్వతి వివాహం జరిపిస్తుంది జానకి. ఇద్దరు మగపిల్లల తల్లవుతుంది పార్వతి. పార్వతి జీవితం చక్కబడిందనె తృప్తితో కళ్లు మూస్తాడు పరంధామయ్య ... విజయ బి. ఏ. లో చేరుతుంది. ఏదువుమీద శ్రద్ధలేక దురలవాట్లకు లోనైన శ్రీనివాస్ దుడుకు స్వభావాన్ని చూసి బాధపడుతుంది విజయ. శ్రీనివాస్ స్త్రీలోలుడని తెలుసుకున్న విజయకు అతనిపై అసహ్యం కలుగుతుంది

విపరీతమయిన ద్వేషం కలిగింది శ్రీనివాస్‌కి. కాలేజీకి వెళ్లటంలేదు. తన అవసరాలకి కావలసి నంతవరకే డబ్బు సంపాదించుకుంటున్నాడు. ఇష్టం వుంటే యింటికి వస్తున్నాడు. లేకపోతే స్నేహితుని రూంలో పడుకుంటున్నాడు. కొడుకు ప్రవర్తన పార్వతమ్మకి ఆందోళన కలిగించింది. తనకేమీ పట్టనట్టే వుంటున్నాడు రామనాథం.



ఇలాగయినా దారిలో పడుతున్నాడు కొడుకు! అనుకుంటున్నాడు.

విజయ ఎంతో బాధపడుతున్నది. వేళకి ఇంటికీ రాక; టైంకి కాలేజీకి రాక ఎక్కడ వుంటున్నాడు? ఏం చేస్తున్నాడు? అసలే మనిషి బాధకి ఓర్చుకోలేదు. ఏ వేళకి వచ్చినా వడ్డించటం తన వంతు! కడుపునిండా తినటంకూడా తెలియని వాడు. అలాంటివాడు బైటికి వెళ్లి ఎలా మనగలుగుతున్నాడు? ఇంటికి రావటమే తుఫాన్ లాగా వచ్చేవాడు. అలాంటిది అతి నిశ్శబ్దంగా వుంటోంది ఇంట్లో! విజయ మనసంతా వేదనా భరితంగా వుంటోంది రోజు రోజుకీను! ఒక రోజున మేనత్తను అడిగింది శ్రీనివాస్ సంగతి.

"ఏం చెయ్యనమ్మా! నేను వాడికి వందలు వేలూ యిచ్చేస్తున్నానని మీ మామయ్య ఇంటి ఖర్చులకని నా చేతికి యిచ్చేవారు అదికూడా యివ్వటంలేదు. అడిగినప్పుడల్లా యిస్తుండేదానిని. నా చేతుల్లో లేనప్పుడు నేనుమాత్రం ఏంచేసేది?" పార్వతమ్మ కన్నీళ్లు పెట్టుకున్నది.

"ఊరుకో అత్తయ్యా! నాలుగు రోజులు పోతే బావే వస్తాడు!"

"వాడలాంటివాడు కాదమ్మా! పట్టు పట్టాడంటే ఒక పట్టాన వదిలే తత్వం కాదు! సర్దుకుపోయే మనస్తత్వం కాదు శ్రీనివాస్‌ది. తానేదయితే అనుకుంటాడో అది నెరవేరాల్సిందే!"

చివరి మాట అంటుంటే పార్వతమ్మ కంఠం మరింత గాద్గదికమయిపోయింది. విజయకి ఎంతో బాధగానే వున్నది. పైకి వెళ్లడించుకోలేక పోతున్నది.

"చూడమ్మా విజయా! నాకొక్క సహాయం

చిన ఎడతాపా ?" కళ్ళు తుడుచుకుంటూ అడిగింది పార్వతమ్మ.

"చెప్పత్తయ్యా! మీరేమి చెయ్యమన్నా చేస్తాను!"

"శ్రీనివాస్ ఎక్కడ వున్నాడో? ఏం చేస్తున్నాడో తెలుసుకుని నాకు చెప్పు !"

"తప్పకుండా అత్తయ్యా! అందుకు నాకు కొంచెం వ్యవధి కావాలి!"

"అలాగేనమ్మా! మీ మామయ్య మీద కోపంతో వాడలా చేశాడు. నాలుగు రోజులయినా వాడిని చూడందే వుండలేనమ్మా!"

"మీరింతగా చెప్పాలా అత్తయ్యా!"

సుందరి వస్తున్న అడుగుల చప్పుడు విని ఆ గదిలోనుంచి నిష్క్రమించింది పార్వతమ్మ. అది చూసిన సుందరికి కోపం వచ్చింది తానేమయినా అంటే అందరికీ కోపం! అనాథను తీసుకువచ్చి పట్టం కట్టబెట్టిందిగా ? అందుకని అన్ని విషయాలూ సంప్రదించటంకూడా ఆమెతోనే కాబోలు! అదెంత కాలమో నేనూ చూస్తాను! అనుకుంటూ విసవిసా నడిచి వెళ్ళిపోయింది సుందరి మేడమీదకి.

ఆ రోజునుంచీ శ్రీనివాస్ ఎక్కడ? ఏ స్నేహితుని రూంలో వుంటున్నాడో తెలుసుకునేందుకు అతని స్నేహితులనబడే వాళ్ళందరినీ అడగసాగింది. చివరికి లక్ష్మి అంది ఒక రోజున.

"ఒక బార్‌లో ఈ రోజున "చుంగ్‌లీ" అనే మలేషియన్ నర్తకి డాన్సు ప్రోగ్రాం వున్నది. ఎప్పటినుంచో చూడాలనుకుంటున్నాను. నువ్వు కూడా రావాలి!"

"అక్కడికి వస్తే మా శ్రీనివాస్ కనిపించుతాడా ?"

"ఆ సంగతి నాకు తెలియదు. చూడాలని వుంటే రా! లేకపోతే లేదు!"

తనకీ మనసు బాగోక సరేనన్నది. ఏడు గంటల కంతా ఇద్దరూ బార్‌లోకి ప్రవేశించారు. ఓ మూలగా వెళ్ళి కూర్చుని సమోసాలకి ఆర్డర్ యిచ్చింది లక్ష్మి. లక్ష్మి స్నేహితులు చాలామంది వచ్చేసరికి వాళ్ళతోపాటు ఆ వైపుకి వెళ్ళింది. ఒంటరిగా మిగి పోయిన విజయ బెదురుగా అటు ఇటు చూడసాగింది. తన నెవరయినా గుర్తుపడితే బాగోదని! ఇంతలో డాన్సు మొదలయింది. రంగు రంగుల నియాన్ లైట్ల వెలుగులో మలేషియన్ యువతి చేస్తున్న డాన్సుకి లయగా మరో పురుషుడు వచ్చి కలిసేసరికి ఆశ్చర్య విస్ఫారిత నేత్రాలతో చూడసాగింది.

ఎవరోకాదు!

శ్రీనివాస్!

తండ్రి తనకేమీ డబ్బు అందనివ్వటంలేదన్న కోపంకొద్దీ నైట్ డాన్సర్‌గా బార్‌లో చేరాడు. శ్రీనివాస్ కూడా విజయని చూసి మాన్పడి పోయాడు. తిరిగి తను డాన్సులో నిమగ్నుడై పోయాడు. మధ్యలోనే లక్ష్మికి చెప్పకుండా లేచి వచ్చేసింది బైటికి విజయ. బిజినెస్ మాగ్నెట్ రామనాథంగా రబ్బాయి బార్‌లో కాబరే డాన్సు చేస్తున్నాడు డబ్బుకోసం! అంటే ఎంత నామర్దా ?... ఇంతకంటే అప్రతిష్ట పని మరొకటున్నదా ? ఇంతవరకూ చేసింది వేరు. ఇప్పుడు చేస్తున్నది వేరు! కాలేజీ చదువు మాని చినబావ చేస్తున్న నిర్వాకం యిదా ?

ఆలోచిస్తూ నడుస్తున్నదల్లా కారు హారన్ వినిపించి ఉలిక్కిపడి పక్కకు తప్పుకున్నది. కారు విజయ దగ్గిరలోనే ఆగింది. డోరు తెరుచుకుని దిగుతున్న భాస్కర్‌ని చూసి ఉలిక్కిపడింది.

"ఏమ్మా విజయా? ఎక్కడనుంచి ఈవేళప్పుడు బైలుదేరావ్ ?"

"అబ్బే! యెక్కడనుంచేమిటి? స్నేహితురాలింటికి వెళ్ళి వస్తున్నాను!"

"స్నేహితురాలు బార్‌లో వున్నదా ?"

"పెదబావా ?"

"అక్కడికి నువ్వెందుకు వెళ్ళావో నాకు తెలుసు! చెప్పమంటావా ?"

"శ్రీనివాస్ బార్‌లో డాన్సుచేసి డబ్బు సంపాదించుతున్నాడు. వాడిని చూడందే నువ్వు వుండలేవు. వాడు ఇల్లు వదిలి వెళ్ళి చాలారోజు లయింది కదూ ? అందుకని! అంతేకదూ ?"

"అదికాదు పెదబావా ?"

పై వారం

"పి. ఏ. హిమబిందు"

సీరియల్ కథ

ప్రారంభం!

"నువ్వు నాకేమీ చెప్పనవసరంలేదు. నాకంతా తెలుసు. నువ్వు శ్రీనివాస్‌ని ప్రేమించుతున్నావు కదూ ?"

ఈ ప్రశ్నకి జవాబు చెప్పలేక తల వంచుకుంది విజయ.

"సరే! ఇంటికేకదా వెళ్ళేది? నేనూ ఇంటికే వెళ్ళేది. పద! కలిసి వెళ్ళుదాం!"

విజయ మారుమాట్లాడకుండా భాస్కర్ వెనుకనే వెళ్ళి కారు ఎక్కింది.

దారిలో ఇద్దరూ మౌనం వహించారు. భాస్కర్ విజయ కారు దిగి లోపలికి రావటం చూసిన సుందరిలో అసహ్యం కలిగింది. రోజూ అయిదున్నరకే ఇంటికి వచ్చేసే విజయ ఆరోజు తొమ్మిది దాటినా రాకపోవటం; భాస్కర్ విజయ ఒకే కారులో రావటం; ఇద్దరూ కలిసి షికార్లు చేసివస్తున్నట్టుగా భావించుకుంది. అలా ఆలోచించుకుంటూవుంటే ఎన్నెన్నో అనుమానాలు రేకెత్తినవి.

భాస్కర్ భోంచేసి గదిలోకి వచ్చేసరికి సోఫాలో కూర్చునివున్నది సుందరి.

"ఇంకా నిద్రపోలేదా ?" అనడిగాడు పక్కనే కూర్చుంటూ;

"నిద్రా? నిద్రపోతే మీ రాసక్రీడలన్నీ ఎలా చూస్తాను ?"

"ఏమిటే అర్థంలేని వాగుడు?" తెల్లబోయి తేరుకుని అన్నాడు

"లేకపోతే ఏమిటండీ ? అర్ధరాత్రి వరకూ విజయతో షికార్లేమిటి ? అనాథను తీసుకువచ్చి అందలం ఎక్కించుతున్నారు ? నా చాటుగా మీరు చేసే పనులు ఇలాంటివేనా ? యెంతకాలం నుంచి సాగుతోంది ఈవిధంగా ?"

"ఏమిటా అనుమానం? విజయ స్నేహితురాలింటి నుంచి వస్తుంటే నేనే కారులో తీసుకువచ్చాను! అంతమాత్రానికి ఇలా అనటం సభ్యతకాదు! విజయ నా మేనత్తకూతురే కాదు! మన బేబీ లాంటిది నీకూ నాకూను!"

"అవన్నీ మాటల్లోనే! నా కళ్ళుకప్పి యెంతకాలం నుంచి ఈ నాటకం ఆడుతున్నారు ? లవునులే ? యెక్కడ నుంచి వస్తాయి వారసత్వపు బుద్ధులు!"

"సుందరీ ?" తీవ్రంగా గర్జించాడు భాస్కర్!

"ఉన్నమాట అన్నాననా ?"

"ఏమిటా వున్నమాట ?"

"నోరున్నదికదా అని ఆట్టే గసరకండి నేనంత వెర్రివి వెధవనుకాదు మీ యిష్టం వచ్చినట్లు ఆడించటానికి ఆ అమ్మ కొడుకులు కదూ మీరు ?"

"సుందరీ ? నేను ఊరుకొన్నకొద్దీ మరీ పేట్రేగిపోతున్నావు ? మా తల్లి బంగారం లాంటిది. ఆమె శిక్షణలోనే మేమింతవాళ్ళ మయ్యాం. మరలా మా తల్లి పేరు యెత్తితే మర్యాదకాదు!"

"ఒకసారికాదు పదిసార్లు అంటాను. మీ తల్లి లేచివచ్చింది. మీరేమో పెళ్ళాన్నే మోసంచేసి మరొకరితో కులుకుతున్నారు ?"

"ఏం నాగావ్ ?" ఈడ్చిపెట్టి చెంప ఛెళ్ళుమనిపించాడు ఆవేశంతో.

"ఛీ! ఛీ! నీ నోటికి హద్దూ పద్దూ వుండటంలేదు. అర్థంలేని నీ అనుమానంతో నన్ను పశువుని చేస్తున్నావు. విజయ మన బేబీ లాంటిదంటే నమ్మవేమిటి ? ఏదో అనుమానం నిన్ను రాక్షసిలా పీడించుతోంది!"

విసురుగా తలుపులు తీసుకుని తోటలోకి వెళ్ళి సిమెంటు బెంచీమీద కూలబడ్డాడు. సుందరి యెంతకి తెగించింది ? రోజు రోజుకీ నరకంగా తయారవుతోంది సంసారం. ఇంటికి రావాలంటేనే భయంగా వున్నది. ఛీ! ఛీ! బాధగా కళ్ళు మూసుకుని నుదురుమీద చెయ్యి పెట్టుకుని బాధపడసాగాడు భాస్కర్!

19

ఉదయమే పూజకి పువ్వులు కోసమని తోటలోకి వచ్చిన విజయ భాస్కర్ ఆదమర్చి సిమెంటు బెంచీమీద పడుకునివుంటం చూసి దగ్గిరకు వెళ్ళి లేపింది ఉలిక్కిపడి లేచిన భాస్కర్ విజయను చూసి తడబడుతూ నవ్వుతూ నీళ్ళు నములుతూ—

"రాత్రి అలా అలా తోటలో తిరుగుతుంటే చల్లగాలికి !''

మధ్యలో అందుకున్న విజయ నవ్వుతూ — "బాగా నిద్ర పట్టిందంటావ్? అంతేగా పెదబావా? బెడ్‌రూంకి ఎయిర్ కండిషన్ పెట్టుకున్నది ఎందుకు చెప్పు ? అది సరేగాని అక్కయ్య ఊరికి వెళితే నువ్వింకా నిద్రమత్తులోనే వున్నావా ?'' అంది.

"ఏమిటీ ? సుందరి ఊరు వెళ్లిందా ?'' ఆశ్చర్యంగా అడిగాడు.

"నీకు తెలియదా పెదబావా ?''

"ఆఁ... తెలుసు !... తెలుసు !...'

అంటూ తొందరగా లోపలికి వచ్చాడు గదిలోకి వెళ్లి చూస్తే ఖాళీగా వున్నది. బీరువాలోని బట్టలన్నీ చిందరవందరగా మంచంమీద పడవేసి వున్నాయి. సుందరిగాని బేబీగాని; వాళ్ల తాలూకా సూటుకేసులు బట్టలనేవి లేవు. తను తొందర పాటుకి సుందరి ఈ విధంగా చేసిందా ? తానూ తొందరపడేవాడు కాదు ! సుందరి అనరాని మాట లంటే కోపం పట్టలేకపోయాడు తను అదే పొరపాటయింది యిప్పుడు అనుకుంటే ఏమయింది? ముందే వుండవలసింది.

ఆఫీసుకి వెళ్లబోయేముందు తల్లిని అడిగాడు—

"సుందరి ఏమయినా చెప్పివెళ్లిందా అమ్మా !''

"అయితే నీకేమీ చెప్పలేదా ?''

"అహా !! అదికాదమ్మా ! నీక్కూడా ఏమయినా చెప్పిందా అని !''

పార్వతమ్మ అనుమానంగా భాస్కర్ ముఖం లోకి పరిశీలనగా చూసింది. ఇదివరకటంత ఉత్సాహంగా కనిపించలేదు. ఎంతో పోగొట్టు కున్నట్టు; యింకెంతో తప్పు చేసినట్టు బాధపడు తుంటే అర్థం కాలేదు. సుందరి వెళ్లేటప్పుడు కూడా రుసరుస లాడుతోంది.

"ఎప్పుడు వస్తావమ్మా !'' అని పార్వతమ్మ అడిగితే —

"నేను కావాలనుకున్నవాళ్లు వచ్చినప్పుడు !''

ఆ చెప్పటంలోకూడా ఎంతో హేళనగా చెప్పిందిగాని అది సుందరి స్వభావమనుకున్నదిగాని భార్యాభర్తల మధ్య పొరపొచ్చాలు వచ్చాయని యిప్పుడనుకుంటున్నది తను. ఏమాత్రం అప్పుడు తెలిసినా తను సుందరిని వెళ్లనీయకుండా వారించేది. భాస్కర్ టిఫెన్ తీసుకుని ఆఫీసుకి వెళ్లిపోయాడు. కొడుకు వెళ్లగానే దిగులుగా కుర్చీలో కూర్చుని దిగులుగా శూన్యంలోకి చూస్తూ వుండిపోయింది. రామనాథం వచ్చినది కూడా గమనించలేదు. కుర్చీ లాక్కుని కూర్చుని టిఫిన్ ప్లేటుని లాక్కునేసరికి ఉలిక్కిపడింది పార్వతమ్మ.

"కోడలు యెందుకు వెళ్లిపోయిందా పుట్టింటికి? చిన్నకొడుకు ఇల్లు వదిలి తోటలోని బంగళాలో యెందుకు వుంటున్నాడా అనా ?'' అనడిగాడు రామనాథం.

"నా ఖర్మ !'' నుదురు బాదుకుంటూ అంది.

"నీ ఖర్మేమి వున్నది ? ఇలాంటి బిడ్డలను కన్నందుకు నేను సిగ్గుపడుతున్నాను. వాడు నామీద పంతంపడతాడా ? వుండనివ్వు ! నాకేమి? సంపాదించేది యెవరికి ? నేను చచ్చేటప్పుడు కట్టుకునిపోతానా ? ఇదంతా వాళ్లకి కాదూ ? వున్నదని ఇవ్వాళ నాశనం చేసుకుంటే రేపు లేనినాడు యెవరు పెడతారు చెప్పు ? ఆ జ్ఞానం వాడికి లేదు ! పోనియ్యవే ! రెక్కలు వచ్చాయి ! యెగిరిపోయారు. నా కంఠంలో ప్రాణంవుండగా వాడి దగ్గిరకు వెళ్లి ఇంటికి రమ్మనమని ప్రాధేయపడను ! వాడి ఖర్మలో ఎలా వ్రాసిపెట్టి వుంటే అలాగే జరుగుతుంది !''

భర్త అలా మాట్లాడుతుంటే పార్వతమ్మకి కళ్లనీళ్లు నిండుకున్నవి.

"ఇదిగో ! నువ్విలా అస్తమానం కళ్లనీళ్లు పెట్టుకుంటే నేను కరిగిపోయి వాడిని తీసుకు వస్తానని మాత్రం ఏడవకు ! నువ్వు కదూ వాడినలా తయారుచేసింది. విజయకి బట్టలు కొన్నానని; అవని; ఇవని నువ్వు అబద్ధాలు ఆడి వాడికి వందలు వేలు ఇచ్చావు ! వాడి భవిష్యత్తుని నాశనం చేశావు !''

"అలాగని విజయ చెప్పిందా ?''

"విజయమీద విరుచుకుపడటానికా ? నాకంతా తెలుసు. చూస్తే తెలియటంలేదా ?''

ఆ కోపంలో టిఫిన్ మామూలుగా తినలేక చెయ్యి కడుక్కుని లేచి వెళ్లిపోయాడు పార్వతమ్మ అభిమానం దెబ్బతిన్నది. విజయ వచ్చిన తరువాతనే కుటుంబం కలహాలలో పడిందన్నది గ్రహించింది. శ్రీనివాస్ ఇల్లు వదిలి వెళ్లిపోవటానికి కారణం విజయ. వాడికి ఎప్పుడు డబ్బు యిచ్చినా వెళ్లి ఆయనకి చెప్పటం, ఆయన తనమీద విరుచుకుపడటం;

సుందరి కూడా ఏదో కారణంమీదనే వెళ్లిపోయివుంటుంది. విజయని తీసుకువచ్చినప్పటి నుంచీ నిప్పులు తొక్కినంతగా బాధపడుతోంది విజయ ఆంతర్యం ఏమిటో చివరికి పార్వతమ్మకి కూడా అర్థంకాలేదు. తొందరపడి విజయను మందలించినా బాధపడుతుంది. ఎవరిని ఏమనేందుకూ పార్వతమ్మకి తోచకున్నది విజయను తీసుకురావటంలో తానేదయినా పొరపాటు చేసిందా? చేసినట్టుగానే భావించుతోంది ప్రస్తుత పరిస్థితిలో ! తనలో తనే మథన పడుతూనే మరో వారంరోజులు గడిపింది పార్వతమ్మ. ఆమెలో వెనుకటంత ఉత్సాహంలేదు ఎక్కడ కూర్చున్నా ఇదే ఆలోచన ! ఏ పని చేస్తున్నా ఇదే బాధ ! అహర్నిశలూ వ్యాకులతతో కుమిలిపోతున్నది.

విజయ కాలేజీ నుంచి వస్తూనే మేనత్తకోసం గదులన్నీ గాలించింది పూజ గదిలో నిశ్చలంగా కూర్చునివున్న పార్వతమ్మను చూసి ఆశ్చర్య పోయింది పూజకని గది వున్నా యెప్పుడూ ప్రత్యేకించి పూజచేసి యెరుగదు. అలాంటిది ఇవ్వాళ ప్రత్యేకించి పూజ గదిలో కూర్చుని వుండటంలో మనసుని దేవుని సాన్నిధ్యంలో ప్రశాంతంగా వుంచుకోవాలనే ప్రయత్నం కాబోలు! చెప్పులు బైటనే విడిచి లోపలికి వచ్చింది

విజయను చూసికూడా నిశ్చలంగా కూర్చుని వున్నది పార్వతమ్మ.

"అత్తయ్యా ! చినబావని పార్కులో కలుసుకోమని బ్రతిమాలి ఫోన్ చేశాను రేపు ఆదివారంకదా ? తప్పకుండా వస్తాడు నిన్ను తీసుకెళ్లి చినబావని చూపించాలని !''

"అలాగని చెప్పావా ?''

"నువ్వు వస్తున్నావంటే అసలు పార్కుకి రావటానికి ఒప్పుకోడు. నేనొక్కదానినే అని చెప్పాను. ముఖ్యమయిన విషయాలు మాట్లాడాలని కూడా చెప్పాను !''

"ఈ సంగతి మీ మామయ్యకి తెలిస్తే ?''

"ఆ భయం మీకేమీ అవసరంలేదు. పూజకని కోవెలకు వెళ్తున్నామని చెప్పితేసరి !''

"అదీ బాగానేవున్నది. వాడిని చూసి యెంతకాలమయింది ? ఈ తల్లిమీదనా వాడి ఆగ్రహం ? నా చేతిలో వున్నంతకాలం వాడికి యెలాంటి లోటూ చెయ్యలేదే ?'' పార్వతమ్మ కళ్లు అశ్రుపూరితాలయ్యాయి.

"ఊరుకో అత్తయ్యా ! నువ్విలా బాధపడితే నేనసలు చూడలేను. చినబావ అట్లా ? పెదబావ అలా ? సుందరి అక్క చూస్తే బేబీని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. వెళ్లి తీసుకురమ్మంటే అదీ వినదు...''

"ఇదంతా నీమూలానే ?'' అని నాలుక చివరివరకూ వచ్చి ఆగిపోయింది పార్వతమ్మ. సుందరిని తీసుకునిరమ్మంటే జరిగిన సంగతి భాస్కర్ నోటి నుంచి విని తెల్లబోయింది.

భక్తి



—ఫొటో : ఆర్. వి. ఆర్. కె. ప్రసాద్

అప్పటినుంచే పార్వతమ్మకి విజయమీద ఇష్టం లేకపోయింది. విజయలో చెడు వున్నదనికాదు! విజయ ఈ యింటిలో కాలు పెట్టబోయేముందు ఇన్ని సమస్యలు ఉత్పన్నం అవుతాయని పార్వతమ్మ ఊహించలేకపోవటమే! అలాగని విజయని నిందించలేకున్నది.

"అలాగేనమ్మా! అలాగే!" కళ్ళు తుడుచుకుని అంది.

విజయ లేచి బైటికి వెళ్ళిపోయింది. ఆమె మనసు బాగోలేదు! తలొకదారి అయిపోయారు అన్న బాధ పట్టిపీడించసాగింది.

ఆ మరురోజు సాయంత్రం కోవెలకు అని చెప్పి టాక్సీలో విజయ పార్వతమ్మ పబ్లిక్ గార్డెన్‌లోకి వెళ్ళారు.

విజయ చెప్పిన టైంకంతా శ్రీనివాస్ వచ్చివున్నాడు. అరగంట లేటయ్యేసరికి విసుగు కలిగింది. బార్‌కి వెళ్ళే సమయం అయిందని ఒకటే కంగారుపడసాగాడు. తననెవరూ గుర్తించకుండా వుండేటందుకు పార్వతమ్మ షాల్ కప్పుకున్నది. మరో పదినిముషాలు చూసి లేచి నిలబడిన శ్రీనివాస్ విజయతో కలిసి వస్తున్న తల్లిని చూసి ఆశ్చర్యపోయాడు. తల్లి అంటే శ్రీనివాస్‌కి అమిత ప్రేమ! ఆ ప్రేమలో తానిప్పుడు కరిగిపోతే తాననుకున్న లక్ష్యం నెరవేరటం కష్టమని గ్రహించి తాను అనుకున్న లక్ష్యం నెరవేరేవరకూ తల్లికి దూరంగానే వుండాలనుకుని తొందరగా చెట్లచాటుకి తప్పుకుని మరో దారిన బైటికి వచ్చి టాక్సీలో హోటల్‌కి చేరుకున్నాడు.

రాత్రి ఎనిమిది గంటల వరకూ గార్డెన్‌లో ఎదురుచూసిన పార్వతమ్మకి విసుగు కలిగింది. ఇంక శ్రీనివాస్ రాడన్నది నిర్ధారణకు వచ్చింది.

"ఇంక యింటికి వెళ్ళిపోదాం రా విజయా?" అంటూ లేచి నిలబడింది.

"చినబావ తప్పక వస్తానన్నాడు అత్తయ్యా! ఇదే స్థలమని కూడా చెప్పాను. నా విషయంలో అబద్ధం చెప్పడు!"

"మరేదీ?"

"నాకూ అదే అర్థం కావటంలేదు అత్తయ్యా!"

"తల్లిమీద వాడికి ప్రేమాభిమానాలుంటే తప్పక నా యింటికే వచ్చి చూస్తాడు. లేదా ఇంతే!... ఆలస్యం అగితే మీ మామయ్యకు అనుమానం కలుగుతుంది. టాక్సీ పిలవు! ఇంటికి వెళ్ళిపోదాం!"

"టాక్సీకోసం బైటికి వెళ్ళాలి! నడుస్తుంటే మనకి ఎదురవుతాడేమో? చూసుకుంటూ వెళ్దాం అత్తయ్యా!"

పార్వతమ్మ సరేనని తల పంకించింది. ఇద్దరూ నడుస్తూ నలుగురు గుంపుగా చేరినచోట ఆగి మరీ చూస్తున్నారు. వారిలో శ్రీనివాస్ లేకపోవటంతో నిరాశతో ముందుకి సాగిపోతున్నారు. టాక్సీకోసం పేవ్‌మెంటుమీద నిలబడివున్నారు. అయిదు నిముషాలవరకూ ఏ టాక్సీ కాళీగా వెళ్ళక పోవటంతో ఆటోని పిలిచేసరికి కారు పేవ్‌మెంటు ప్రక్కనే ఆగటం; రామనాథం సీటులో కూర్చునే

డోరు తెరిశాడు. ఆ ఇద్దరి ముఖాల్లోనూ కత్తివాటుకి నెత్తురుచుక్క లేనంతగా మారిపోయాయి భావాలు! తానెంత రహస్యంగా చెయ్యాలనుకున్నదో అది బట్టబయలు కావటంతో భర్త వేసే యక్ష ప్రశ్నలకు తానెలా జవాబు చెప్పగలదు??

"ఆలస్యం దేనికి?" అన్నాడు రామనాథం కటువుగా!

కూర్చున్నారు ఇద్దరూను. డోరుని లాగి గట్టిగా వేసేసరికి ఉలిక్కిపడ్డారు యిద్దరూను.

"పూజలు; కోవెలలు పబ్లిక్ గార్డెన్‌లో వుండవని మీకు తెలియదూ?" నవ్వుతూ ఇద్దరినీ ఉద్దేశించి ప్రశ్నించాడు.

జవాబు చెప్పలేక యిద్దరూ ఒకరి ముఖాలు మరొకరు చూసుకున్నారు. ఏమని చెప్పగలరు? మేనత్త కోసం తాను ప్రయత్నించితే చివరికి తానే దొంగ అయింది.

ఆ తరువాత నాలుగురోజులు ఎవరిమట్టుకు వారు మౌనంగా వున్నారు. భాస్కర్ తానే వెళ్ళి బతిమాలి సుందరిని తీసుకురాక తప్పలేదు. బేబీ రావటంతో తిరిగి మామూలు వాతావరణం అలుముకున్నదిగాని పార్వతమ్మమనసులో ఆందోళన

'చిరంజీవి రాంబాబు'లో మంజుల



తగ్గలేదు. రామనాథం తనను యెక్కడ ప్రశ్నించుతాడోనని భయపడుతూ తప్పుకుని తిరుగుతున్నది. కాలేజీ నుంచే శ్రీనివాస్ పగలు వుండే హోటలుకి ఫోన్ చేసింది. రిసెప్షనిస్ట్ రూం కనెక్షన్ ఇచ్చింది.

"హలో! నేను శ్రీనివాస్‌ని!" మేరీ వడిలో తల పెట్టుకుని విలాసంగా పలికాడు శ్రీనివాస్

"నేను చినబావా? విజయను! నాలుగు రోజుల నుంచీ ఫోన్ చేస్తున్నాను. రూంలో లేవని చెప్పారు!"

"అవును! పనివుండి వెళ్ళాను బైటికి. ఏమిటి విశేషాలు? రేపు మరలా ఏ గార్డెన్‌లోనన్నా కలవాలా? ఈసారి నూ నాన్నను తీసుకు వస్తావా?"

"అదికాదు చినబావా! అత్తయ్య నిన్ను చూడాలని తపించిపోతున్నది. నీమీద బెంగతో సగం అయిపోయింది. అత్తయ్యకోసమంటే నువ్వు రావని అలా చెప్పాను. చివరికి నువ్వు చేసిన పని బాగానే వున్నది. వస్తానని నమ్మించి అలా చెయ్యటం భావ్యమా?"

"చాల్లే నీ శ్రీరంగనీతులు! నేను దుర్మార్గుడినే కావచ్చు! ఇచ్చినమాట తప్పనని నీకూ తెలుసు! వచ్చాను! నీకు చెప్పిన టైంకంటే ముందే వచ్చాను. అమ్మను చూసి పారిపోయి వచ్చాను. ఎందుకో తెలుసా? అమ్మ ప్రేమలో కరిగిపోయి నా లక్ష్యాన్ని మర్చిపోతానని!"

"చాలా గొప్ప పని చేశావు! నీతో మాట్లాడాలి? నువ్వు ఎక్కడికయినా వస్తావా? లేక నీవు చెప్పినచోటికి నేనయినా వస్తాను! చెప్పు ఎక్కడికి రమ్మంటావో?"

"రేపు సాయంత్రం తోటలోకి రాగలవా?"

"తిరిగి వచ్చేసరికి పొద్దుపోతుంది. మామయ్య ఏమయినా అనుకోరూ? ఇప్పటికే ఇంటి పరిస్థితులు మారిపోయాయి. ఒకరిని మరొకరు నమ్మే పరిస్థితిలో లేరు. అవన్నీ వివరించాలని! నన్ను యం. ఏ. చదివించాలని మామయ్యకు. ఇక్కడ వుంచకుండా వైజాగ్ పంపి చదివించాలని; సీటు రాకపోతే పెళ్ళి అంటున్నారు!"

"ఆఁ... మరి నువ్వేమంటున్నావ్?"

"అనేందుకేమున్నది? నేను ఇక్కడ మూడు సంవత్సరాల క్రితమే బందీనయిపోయాను. అత్తయ్యా మామయ్య ఎలా చెప్పితే అలా వినవలసినదాన్ని!"

"ఉఁ... రేపు మూడుగంటలకంతా తోటలోకి రా! నీలాగా నాకెవరూ సిబ్బంది లేరులే భయపడటానికి!"

"సరే!... తప్పకుండా వస్తావుగా!"

చిన్నగా నిట్టూర్చుతూ ఫోన్ పెట్టెయ్యబోయి అవతలనుంచి పకపకమని నవ్వినట్లయి తిరిగి రిసీవర్‌ని చెవిదగ్గిర పెట్టుకుంది. ఆ నవ్వు స్త్రీదని గ్రహించింది. బహుశా మేరీ అయి వుంటుంది అనుకుని రిసీవర్‌ని హుక్‌మీద పెట్టేసి బైటికి వచ్చింది.

[ఇంకా వుంది]



(*) (*) (*) (*) ఆండాళ్ చిత్రా మూవీస్ వారి చిత్రంలో ఒక దృశ్యం (*) (*) (*)

'సీతామాలక్ష్మి'లో ఒక సన్నివేశం



సినిమా విశేషాలు

మధుసూధనరావుగారి పత్రికా సమావేశం

ప్రముఖ చిత్ర నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు నెలా యిరవై రోజులు అమెరికాలో వుల్లాస పయనం చేసి వచ్చిన సందర్భంగా ఆయన తన విదేశ అనుభవాలను పాత్రికేయులకు వెల్లడించారు

శ్రీ మధుసూదనరావు తన ''కొడుకు కోడలు'' గార్లతో గడిపిన యాభై రోజులు క్షణాల్లాగా దొర్లిపోయాయి

అమెరికాలో ''డిస్నీలాండ్,'' యూనివర్సల్ స్టూడియో, ఎమ్ జి ఎమ్ స్టూడియోలను శ్రీ మధుసూదనరావు చూశారు

యూనివర్సల్ స్టూడియోలో 34 ఫ్లోర్లు గలవని, కానీ ఒకే ఒక్క ఫ్లోర్‌లో మాత్రమే షూటింగు జరుగుతున్నదని శ్రీ మధుసూధనరావు తెలిపారు

స్టూడియోలో ఏం కావాలన్నా వున్నదని, లండన్ వీధి, మెక్సికో వీధి, పారిస్ వీధి యిలా ఏది షూటింగుకు అవసరమో, అవన్నీ స్టూడియోలో రంగరించబడి వున్నాయని ఆయన వివరించారు

అక్కడి ప్రజలకు మనవలె సెంటమెంటల్ అప్రోచ్ అరుదుగా వుంటుందని ఆయన వక్కాణించారు

ప్రతి శని, ఆది వారాలలో మన తెలుగు కుటుంబాల సభ్యు లందరూ ఏదో ఒక స్థలానికి విలాసయాత్ర వెళ్లడం జరుగుతుందని, ఒకరు పులిహోర తెస్తే, మరొకరు గారెలు, యింకొకరు చక్కెర పొంగలి తెచ్చి ఆ రెండు రోజులు ఆనందంలో వుల్లాసాన్ని అనుభవించడానికి అలవాటు పడ్డారని శ్రీ మధుసూదనరావు వెల్లడించారు

''అమెరికాలో తన కంట బడనవి రెండే రెండు అవేమిటన పొట్లకాయ మునగకాయ'' త్రాగడాన్ని అసహ్యించుకోరుగాని, త్రాగుబోతును చీదరించుకుంటారు

టి వి ల విజృంభణ ఫలితంగా చలనచిత్ర నిర్మాణం క్షీణించే దశను ప్ర వే శిం చి న ట్లు శ్రీ మధుసూదనరావు తెలిపారు

భారీ చిత్రాలపట్ల ఆసక్తి సన్నగిల్లి లఘు బడ్జెట్ చిత్రాల సంఖ్య ఎక్కువవుతున్నట్లు అన్నపూర్ణా పిక్చర్స్ అధినేత చెప్పారు

ప్రతి యింట కనీసం రెండు టి వి లు



వుంటాయని, రోజుకు మూడు చిత్రాల ప్రదర్శన వుంటుందని ఆయన తెలిపారు

నటనా ప్రమాణం కన్న సాంకేతికంగా అక్కడివాళ్లు అడ్వాన్స్ అయ్యారని చెప్పారు

'సూర్య చంద్రులు'లో ఒక దృశ్యం

అక్కడి థ్లోర్లు యిక్కడి వాహినీ, అన్నపూర్ణ ఫ్లోర్ల వలె వున్నాయని తెలిపారు

హిందీ చిత్రాల ప్రదర్శనకని, ఒక థియేటరును ఆఫ్రికన్లు నడుపుతున్నారని శ్రీ మధుసూదనరావు వెల్లడించారు

కొందరు ప్రచారం చేస్తున్నట్లు, అక్కడ అసభ్యకరమైన దుస్తులను తాను చూడలేదని వివరించారు

"న్యూయార్క్ చికాగో డెట్రాయిడ్" మున్నగు ప్రదేశాలలో తెలుగు వాళ్ళు ఎక్కువగా నివసిస్తున్నారని, హిందూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలు అమెరికాలో పరిస్తున్నారని శ్రీ దుక్కి పాటి తెలిపారు

అమెరికా యాత్ర తనకు మధురానుభూతిని కలిగించినట్లు శ్రీ మధుసూధనరావు పత్రికా సమావేశంలో వెల్లడించారు

రేలంగిని స్మరించని రోజు

ఈనాడు "మాడా" ఎక్కడున్నాడు? ప్రేక్షకుల గుండెల్లో నవ్వుల రాజుగా నాట్యం చేస్తున్నాడు శ్రీ దాసరి "చిల్లమ్మ"లో యిచ్చిన "కొజ్జా" పాత్ర మాడా నటజీవితంలో అనూహ్యమైన మలుపును తెచ్చిపెట్టింది

రోజూ వస్తున్న వందలాది ఉత్తరాల్లో "మాడా"ను, "చిట్టెమ్మ" లోని "కొజ్జా" పాత్రను అభినందిస్తూ వ్రాస్తున్న ఉత్తరాలను ఈ విలేఖరి చూశాడు

శ్రీ ఆదుర్తి, అక్కినేని "మాడా"కు తెలుగు తెర జీవితాన్ని ప్రసాదించారు శ్రీ దాసరి "మాడా"కు అంతస్తును పెంచే పాత్రను యిచ్చారు

"స్వర్గీయ" రేలంగి గారిని స్మరించని రోజు లేదు, అన్నారు మాడా ప్రతి షాటుకు వెళ్లే ముందు "రేలంగి" గారిని మనస్సులో ధ్యానించి గాని మాడా నటించడానికి ఉపక్రమించరట





'మేలుకొలుపు'లో ఒక దృశ్యం

టూకీగా టాకీ న్యూస్

★ శ్రీ లలితా మూవీస్ నిర్మించిన "ఇదెక్కడి న్యాయం" చిత్రం తాలూకు శత దినోత్సవ వైభవం డిశంబర్ రెండున మదరాసులో జరుగుతుందని, శ్రీ దాసరి తెలిపారు శ్రీ జగదీష్ చంద్ర ప్రసాద్ నిర్మాత

★ డిశంబర్ 23 న శ్రీ రామారావు వాణిశ్రీ నటించిన శ్రీ కృష్ణంరాజు జమున నటించిన "సతీ సావిత్రి" విడుదల అవుతుంది శ్రీ బి ఏ సుబ్బారావు దర్శకుడు

★ లక్ష్మి ఫిలింస్ కంబైన్స్ "సమాధి" చిత్రం ఆధారంగా నిర్మించిన చిత్రానికి జనవరి ఆరు విడుదల తేదీగా నిర్ణయించినట్లు తెలిసింది శ్రీమతి అనురాధాదేవి నిర్మాత శ్రీ లాల్ దర్శకుడు

★ సురేష్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న "చిలిపి కృష్ణుడు" జనవరి 12న విడుదల కాగలదని తెలుస్తూంది కొత్త దర్శకుడు శ్రీ బోయిన సుబ్బారావుకు మలుపు తేవాలి, ఒంహ్ చిత్రం

★ శ్రీ రామానాయుడు ఫిబ్రవరి నుంచి "ఒక చల్లని రాత్రి" చిత్రాన్ని నిర్మించడానికి నిశ్చయించారు జయసుధ నాయిక

★ శ్రీ లక్ష్మినారాయణ కంబైన్స్ హీరో కృష్ణ లాల్ కాంబినేషన్‌లో నిర్మించనున్న "ఏక్ సే బడకర్ ఏక్" చిత్రంలో నాయికగా జయచిత్ర నటిస్తున్నట్లు వార్త

★ బాలాజీ చిత్ర నిర్మిస్తున్న "మంచి బాబాయ్" రెండో షెడ్యూలును ప్రవేశించింది శోభన్ దీప పాల్గొనే దృశ్యాల చిత్రీకరణ జరుగుతూంది టి కృష్ణ దర్శకుడు ★

ప్రియమైన భారతజాతి ప్రజలకు స్విడ్జర్లెండ్

మీ దేశాన్ని రెండుసార్లు వేర్వేరు సందర్భాలలో సందర్శించే అవకాశం నాకు కలిగింది. ఒక సందర్శన సందర్భంగా నేను ఇద్దరు భారతీయ మిత్రులతో హిమాలయ పర్వతాలకు వెళ్లాను. ఆ పరిసరాలలో నాకు స్వగృహంలో వున్నట్లే తోచింది. కారణం ఏమిటంటే స్విట్జర్లెండ్‌లో నేను పర్వత ప్రాంతాలలోని నా జీవితంలో చాలా కాలం గడిపాను కనుక.

నేను చేసే కలప దూలాల వ్యాపారం మూలంగా ఎక్కువ పర్వత ప్రాంతాలకు వెళ్ళేవాడిని. నా వ్యాపారం తొలి దశలో ఎత్తైన కొండలలోని అడవుల నుంచి, డబ్బు ఖర్చు ఎక్కువ కాకుండా నిష్టంగా కలపను రవాణా చెయ్యవలసిన సమస్యను ఎదుర్కోవలసి వచ్చింది. కొన్ని సంవత్సరాల పరిశోధనల పిమ్మట స్పెషలైజ్ చెయ్యబడిన మిషిన్లు, కేబుల్‌వేస్ ఉపయోగిస్తూ చివరకు ఒక స్కైలైన్ క్రేన్ రూపొందించాను. దానితో కలప కోసం కొండల మీది అడవులలో ప్రవేశించి అక్కడ చెట్లు కూల్చి, కలప దూలాలను సేకరించే అసాధ్యమైన పరిస్థితి ఇప్పుడు సులభమైంది. ఈ క్రేనుతో 330 అడుగుల వెడల్పు కలిగి 1¾ మైళ్ళ నిడివి కల అడవి ప్రాంతం నుంచి కలప సేకరించడం సుసాధ్యమైంది. కలపను మోసుకు రావడానికి ప్రత్యేకంగా ఒక క్యారేజి డిజైన్ చెయ్యబడింది. ఒక్క సింగిల్ ఆపరేటింగ్ కేబిలు, ఒక్క స్కైలైన్ మాత్రమే అవసరమయ్యేవి. కలప దూలాలు రవాణా మార్గానికి రెండువైపుల నుంచి పైకి పంపడానికి—క్రిందికి రప్పించడానికి కూడా వీలయ్యేది. ఈ సందర్భములోనే ఎంతగానో ఉపకరించిన స్కైలైన్ క్రేన్లు ఇప్పుడు ఇతర ఇంజనీరింగ్ ప్రాజెక్టులకు కూడా ఇండియాతోసహా 34 దేశాలలో ఉపయోగించబడుతున్నవి.

ఈ సాంకేతిక సాహసిక చర్యలో నేను సాధించిన అన్ని విజయాలకు మనతోను ప్రపంచాన్ని అందులోని అన్నిటిని సృజించిన దేవునికే ఇస్తాను. ఆయన మహామహిమాన్వితుడైన సృష్టికర్త అయినప్పటికీ, మన వ్యక్తిగత వ్యవహారాలలో శ్రద్ధాసక్తులు వహిస్తారు. దేవునిలో నాకు గల విశ్వాసం నేను చేసే ప్రతిపనిలోను వున్నది. వారానికో, రోజుకో ఒకసారి చర్చికి వెళ్ళడంతో అది పరిమితం కాలేదు. నేను ఎప్పుడైనా ప్రత్యేకంగా ఒక పని చెయ్యవలసి వస్తే దేవుని వినమ్రతతో ప్రార్థిస్తాను. ఆయన నా ప్రార్థనలాలకిస్తాడు. నన్ను ఆశీర్వదిస్తాడు. అందుకే నా వ్యాపారం మూడు పూలు, ఆరు కాయలుగా వృద్ధి చెందుతూవుంది. స్విట్జర్లెండ్‌లో నేమి, ఇతర దేశాలలో నేమి, అనేకమంది ప్రజలు తాము క్రైస్తవులమని చెప్పుకొంటారు. వారు పేరుకు మాత్రమే క్రైస్తవులు. కాని నిజానికి వారు క్రీస్తు లేని క్రైస్తవులు. 1) వారెప్పుడు జీసస్ క్రైస్తును దేవుని కుమారునిగా అంగీకరించలేదు. తమ ఆత్మ రక్షకుడుగా పరిగణించలేదు

ఏమైనప్పటికి జీసస్ క్రైస్తును మనసార అంగీకరించిన చిత్తశుద్ధి కల క్రైస్తవులు ప్రయోజనాత్మకమైన సంతోషభరితమైన జీవితాలు గడుపుతూండడం నేను గమనించాను. వారు దుర్భాషలాడరు. కోపించరు కలహించరు. చౌర్యం చెయ్యరు. అబద్ధాలాడరు. (2) వారు క్రీస్తుచే సృజింపబడిన వారి వలె దేవుని సహాయ, మార్గదర్శకత్వాల పైనే ఆధారపడి జీవిస్తారు. వారి మనస్సులలో శాంతి నిరంతరం తాండవిస్తుంది. దేవుని సమక్షంలోనే తమ జీవితమంతా గడిపివేయగలమన్న విశ్వాసంతో వారు ఇలా జీవిస్తున్నారని నేను ఆ తర్వాత గ్రహించాను.

ఇదంతా చూసిన పిదప నా మటుకు నేను అటువంటి జీవితాన్నే అభిలషించాను. నేను చేసిన పాపాలకు పశ్చాత్తాపపడ్డాను నా హృదయంలో ప్రవేశించమని జీసస్ క్రైస్తును వేడుకొన్నాను. [3, 4] ఆయన అలాగే చేశారు. అది దివ్యానుభూతి అప్పటినుంచి నేను జీసస్‌తోనే నడిచాను. నా జీవితం ఇప్పుడు నిర్భరానంద భరితం. నా హృదయంలో అనిర్వచనీయమైన శాంతి, నా తోటివారితో నెమ్మది

ఈ నిరూపితానుభూతి కలిగినప్పటి నుండి ప్రజలు నిజమైన దేవునైనా ప్రార్థిస్తారని లేదా వ్యక్తి, డబ్బు, ఐహిక సుఖాలు భాగ్యభోగాలు, జంతువులు, విగ్రహాలు తాము చేసుకొన్న వాటినైనా పూజిస్తారని గ్రహించాను. [5, 6]

మానవులకు దైవము అవసరం అయితే వారి పాపాలే వారిని ఆయనను దరిచేరకుండా వారిస్తున్నాయి. మానవులు పాప పంకిలంలో మునిగిపోయినప్పుడు భగవంతుడు వారిని రక్షించడానికి, తన్ను గ్రహించేటట్లు చెయ్యడానికి పూనుకొంటాడు. అందుకే జీసస్‌ను చట్టం అవసరాలను తీర్చే నిమిత్తం మరణించవలసిందని శాసించాడు మానవుని పాపాల వల్లనే ఆయన మరణించాడు. [7] జీసస్ మనం వున్న చోటనే మృతి చెందాడని మన హృదయాలలో విశ్వసించి, మన పాపాలను క్షమించమని ఆయనను కోరితే మనం తప్పక రక్షింపబడతాము. మన పేర్లు జీవిత గ్రంథంలో వ్రాయబడతాయి మనం కాపాడబడినపుడు ప్రార్థనలో దేవునితో స్వయంగా మాట్లాడగలిగే అద్భుతావకాశం లభిస్తుంది. [8] మనకు సహాయం అవసరమైనప్పుడు తనసింహాసనం వద్దకు రావలసిందిగా దయతో ఆయన చేసే ఆహ్వానాన్ని మనం అందుకొంటున్నాము [9] మనం ఇతర దేవుళ్లను కొలిస్తే ఆయన మన మొర ఆలకించరు. ఆయనకు మాత్సర్యం ఎక్కువ. ఆయన అన్య దేవుళ్లను మనం ప్రార్థించడాన్ని సహించలేరు. [11]

పాపంనుంచి ముక్తికి దారిచూపే ఈ మార్గాన్ని గురించి యావత్ప్రపంచానికి తెలియజేయడం అవసరం. ప్రజలందరికి రేడియోద్వారా పత్రికల ద్వారా టెలివిజన్ ద్వారా బహిరంగ సభలద్వారా వినిపించవలసిన శుభసమాచారమిది. జీసస్ క్రైస్తు ప్రభువు సందేశాన్ని వినే అవకాశం అందరికీ కలగాలి. తన కుమారుడు జీసస్ ద్వారా ప్రజలకు ఆయన అందించే సందేశాన్ని గురించి తమకు తామై నిర్ణయించుకొనే అవకాశం ఇవ్వాలి [12] దేవుని గురించి మనకు వెల్లడి అయిన

నుండి ఒక మిత్రుని వ్యక్తిగత సందేశం!

విషయాలన్నీ బైబిల్‌లో తనిఖీ చేసుకోవచ్చును ఈ పుస్తకం 300 భాషల లోనికి తర్జుమా చెయ్యబడినది.

బైబిలులో భగవంతుడు తన ప్రజల కోసం తాను చేసే ఆలోచనలను గురించి తెలియజేశారు. తన ప్రజల కోసం గతంలో ఏమి చేసినదీ, భవిష్యత్తులో ఏమి చెయ్యదలచినదీ వివరించాడు[13] పవిత్ర ఆత్మప్రబోధం పొందిన వారిచే అది వ్రాయబడినది. మన ప్రశ్నలకు సందేహాలకు అందులో సమాధానాలున్నవి ఈ జన్మలోను, రానున్న జన్మలలోను మనం ఎదుర్కొంటున్న, ఎదుర్కొన వలసిన సమస్యల పరిష్కార మార్గాలను ఆయన సూచించారు.

మొత్తం మీద బైబిల్‌లో వున్న ఒకే ఒక దోరణి ముక్తికి భగవంతుడు చూపే మార్గం ఈ ప్రపంచంలో సిలువపై అసువులు బాసినదేవుని కుమారుడు జీసస్ క్రైస్తులోనే అది ముగిసింది మనం చెయ్యవలసిందంత ఒక్కటే ఆయన ఆహ్వానాన్ని అంగీకరించడం లోగడ మనం పూజించిన దేవుళ్లందరను వదిలివేయడం. మన పాపాలకు పశ్చాత్తాప పడడం, మన రక్షకుడుగా ఆయనను పరిగ్రహించడం, ఆయన మనలను తన కుటుంబ సభ్యులుగా చేసుకొంటాడు. భూలోకంలో అపూర్వమైన, అద్భుతమైన జీవితానికి మనం ఎదురు చూడ వచ్చు ఆయనతో పాటే స్వర్గంలో మనం శాంతియుతంగా వుండవచ్చు.

భగవంతునితో నిమాతన జీవితానికి ఈ వ్యాసం ఒక సంక్షిప్త పరిచయం మాత్రమే అయితే మనం చెప్పవలసినదంతా చెప్ప లేము. కాని భగవంతుడు అంతా బైబిల్‌లో చెప్పినాడు. మీవద్ద బైబిల్ లేకుంటే ఒకటి కొనండి ప్రపంచంలో యిది అత్యంత విలువైన మరియు ప్రధానమైన గ్రంథము. మీరు బైబిలు కొనలేకపోతే ఈ క్రింది చిరునామాకు అధిక సమాచారంకోసం వ్రాయండి.

స్విట్జర్లెండ్ నుంచి ఇండియాలోని ప్రియతమ ప్రజల కందరకు నా శుభాకాంక్షలు. వాటితో పాటు అనిర్వచనీయమైన భగవంతుని ఆశీస్సులు కూడా మీకు అందుతాయి

జె. వై స్పెన్, కేరాఫ్ టెన్‌యాక్షన్ ఇంటర్నేషనల్, తాజనగర్, నాగపూరు. 440003 ఇండియా

ఈ వ్యాసంలోని అంకెలు లివింగ్ బైబిల్ నుంచి పేర్కొనబడినవి.

1. మనము అందరూ పాపాలు చేశారు. అందరూ భగవంతుని వైభవోపేతమైన లక్ష్యాన్ని చేరుకోలేక పోయారు. అయితే మనం జీసస్ క్రైస్తును నమ్మితే దోషులము కాదు అని ఆయన ప్రకటిస్తారు. ఆయన దయార్ద్ర హృదయంతో మన పాపాలను తొలగిస్తారు. రోమన్స్ 3:23:24:

2. అయితే మీరు మీ అభిమతానుసారంగానే నడుచుకుని జీవిస్తే దుష్ఫలితాలే కలుగుతాయి. అపరిశుద్ధ భావాలు జని స్తాయి పాశవిక ప్రవృత్తి ప్రబలుతుంది విగ్రహారాధనేచ్ఛ ఉత్పన్నమవుతుంది. ప్రేతశక్తి, జుగుప్స, ఆగ్రహం, ద్వేషం, పోరాడే ఇచ్ఛ— మీ వర్గంలోని వారు తప్ప మిగిలిన వారందరికీ తప్పే అని దురభిప్రాయం అన్నీ కలుగుతాయి. అసూయ, త్రాగుబోతుతనం, హత్యాజీవి అన్నీ నెలకొంటాయి. అటువంటి జీవితం గడిపే వారెన్నటికి భగవంతుని రాజ్యం చేరుకో లేరని నేను మరోకసారి చెప్పగోరుతున్నాను. గలాటియన్ 5:19:21

3. అడగండి. మీరేమి కోరితే అది వస్తుంది. ప్రయత్నించండి మీరు దేని నభిలషిస్తారో దానినే పొందగలరు. తట్టండి తలుపులు తెరుచుకొంటాయి మాత్యూ 7:7

4. చూడండి నేను నా ద్వారం దగ్గరనే నిలబడి వున్నాను ఆదేపనిగా తలుపు తట్టుతున్నాను. ఆయనను నేను పిలుస్తున్నది ఎవరైనా విని, తలుపుతెరిస్తే నేను లోపలికి వెళ్లి అతనితో నేను, నాతో అతను జతగా ముందుకు పోతాము. రెవెలేషన్ 3:20.

5. నాకంటే మీకు వేరు దేవుళ్లుండరాదు. డెన్‌టరోనమి 5:7

ఓ ఇజ్రేల్ ప్రభువా! దేవతలపైన సింహాసనాన్ని అధిష్ఠించి వున్న నీవే భూలోకం లోని అన్ని రాజ్యాలకు అధినాథుడవు స్వర్గాన్ని భూతలాన్ని కూడ మీరే సృజించారు. — కింగ్స్ 19:15

6 నేనే జెహోవాను ఇతర దేవుడెవరూ లేరు. ఇసయ్యా 45:5

7 చూడండి. అందరి ఆత్మలు నావే. నాది తండ్రి ఆత్మ వంటిది. కుమారుని ఆత్మ కూడా నాదే. పాపాలు చేసే ఆత్మ నశించాలి. ఎజెకీల్ 18:4

8. ఇప్పుడు మనం నిర్భయంగా భగవంతుని సమక్షంలోనికి రాగలము. క్రీస్తుతో కలిసి మనం వచ్చినపుడు ఆయనను నమ్ముకొన్నప్పుడు ఆనందంతో స్వాగతమిస్తారు ఎఫిసియన్స్ 3:12

9 కాగా మనం తెగువతో భగవంతుని సింహాసనం ముందు నిలబడి ఆయన కరుణను పొందుతాము. ఆయన దయ మనలను అవసర సమయాలలో కాపాడుతుంది. హీబ్రూస్ 4:16

10. ఆయనను మీరు వదిలివేసి ఇతర దేవుళ్లను పూజిస్తే ఆయన మీకు ఎదురు తిరిగి మిమ్మల్ని నాశనం చేస్తారు. జోషువా 24:20

11 ఏ ఇతర దేవుని మీరు ఎన్నడూ పూజించరాదు మీ ఇంటిలో ఏ విగ్రహమూ వుండరాదు. సామ్ 81:9

12. భగవంతుడు ఈ ప్రపంచంలో జీవించాడు. తన ఏకైక కుమారుని యిచ్చివేశాడు. ఆయనను నమ్ముకొన్న వారు ఎన్నటికి నాశనం కాక శాశ్వతంగా జీవిస్తూనే వుంటారు.


13 ఈ సిద్ధాంతాలను గురించి మీరు ప్రజలకు తెలియజేయండి. మీ మట్టుకు మీరున్నూ వీటిని గురించి ఆలోచించండి. రోజూ పగలు, రాత్రి వీటిని గురించి ఆలోచిస్తే అన్ని సిద్ధాంతాలను మీరు ఆచరించగలుగుతారు అప్పుడే మీరు విజయం పొందగలరు. జోషువా 1:8

ప్రకటన

యువ చిత్ర నిర్మాత శ్రీ మురారిని, వారి భారత నగర్ ఆఫీసులో కలిసినప్పుడు, ''సీతామాలక్ష్మి'' చిత్రంలోని పాటలను వినిపించారు.

శ్రీ విశ్వనాథ్ ... మహదేవన్ ... వేటూరిగార్ల కాంబినేషన్‌లో ఆణిముత్యాలు వస్తాయి అని ఆ చిత్రంలోని పాటలు ఋజువు చేశాయి.

''సీతామాలక్ష్మి'' చిత్రంలోని పాత్రలు కొంగ్రొత్త పోకడలను సంతరించుకున్నాయి గనక, విశ్వనాథ్‌గారి ప్రజ్ఞాప్రాభవం ఆ పాత్రల చిత్రీకరణలో ప్రస్ఫుటంగా వుంటుంది గనక, రామేశ్వరి ... చంద్రమోహన్ దర్శకుడు వూహించినవిధంగా నటించారు గనక, లక్ష్మి ఫిలింస్‌కు మరొక అదృష్టాన్ని యివ్వగలదన్న అభిప్రాయం ఈ విలేఖరికి ఏర్పడింది.



కళాతపస్వి డా॥ బి. యన్. రెడ్డి

తాను నిర్మించిన కమనీయ కళాఖండాల ద్వారా తెలుగువారికి జాతీయ, అంతర్జాతీయ కీర్తి ప్రతిష్టలందించిన బి. యన్. రెడ్డిగారి మృతితో, దక్షిణ భారత చలన చిత్ర పరిశ్రమలో ముఖ్యంగా తెలుగు చిత్ర రంగంలో సువర్ణాధ్యాయం, ఒక మహాశకం ముగిసినట్లే. నాలుగు దశాబ్దాలపాటు, తెలుగు చిత్రసీమకు ఆయన చేసిన సేవలు నిరుపమానమైనవి. వ్యాపార ధోరణులకు లోనుకాకుండా, కేవలం కళాత్మక దృష్టితో తెలుగులో చిత్రాలు నిర్మించడానికి శ్రీకారం చుట్టిన ఘనత రెడ్డిగారిదే. 1938లో రామనాధ్, శేఖర్, సముద్రాల, నాగయ్య, కె. వి. రెడ్డి వంటి మహామహుల సహకారంతో వాహినీ సంస్థను స్థాపించి నిరుద్యోగ సమస్యపై 'వందేమాతరం' చిత్రాన్ని నిర్మించారు. 1940లో వితంతు సమస్యపై 'సుమంగళి' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని చూసిన ఫిల్మిండియా బాబూరావు పటేల్ ''ఉత్తమ దర్శకత్వం నేర్చుకోవాలంటే, మద్రాసు పోయి బి. యన్. వద్ద నేర్చుకోవలసి వుంటుంద''ని ప్రశంసించారు.

1941లో పతితురాలైన స్త్రీ గాధను మనోజ్ఞ సంగీత భరితముగా 'దేవత' చిత్రాన్ని నిర్మించారు. 1945లో భానుమతి, నాగయ్య గార్లతో 'స్వర్గసీమ' చిత్రాన్ని నిర్మించారు. పండితులతోను, పామరులచేతను వేనోళ్ల ప్రశంసించబడిన అసమాన కళాఖండం ''మల్లీశ్వరి' ని 1951లో నిర్మించారు. ఈ చిత్రాన్ని ''సెల్యులాయిడ్‌పై మలచబడిన దృశ్యకావ్యం'' అని విజ్ఞులు అభివర్ణించారు.

మనస్తత్వ చిత్రణలో కొత్త పుంతలు త్రొక్కిన మరొక అత్యుత్తమ చిత్రం 'బంగారు పాప'. ఈ చిత్రంలో 'కోటయ్య' పాత్ర రూపకల్పన, ఆ పాత్రలో స్వర్గీయ రంగారావుగారి నటన నభూతో నభవిష్యతి. తరువాత భాగ్యరేఖ (1957), రాజమకుటం (1959), పూజాఫలం (1964), రంగులరాట్నం (1967), బంగారు పంజరం (1969) చిత్రాలకు దర్శకత్వం వహించారు. 40 సంవత్సరాల సినీ జీవితంలో, వారు తీసినవి 11 మాత్రమే అయినా, అన్నీ అనర్ఘ రత్నాలే, చలనచిత్ర కళామతల్లికి అమూల్య కంఠాభరణాలే. శ్రీ బి. యన్. రెడ్డి ఏనాడూ బాక్సాఫీసు సూత్రాలకు తల ఒగ్గలేదు. అకుంఠిత దీక్ష, ఉత్తమ సంస్కారము, సాహిత్య, సంగీత, నృత్య శిల్ప కళలందు అభిరుచి, చిత్తశుద్ధి శ్రీ రెడ్డిగారి వ్యక్తిత్వాన్ని వికసింపజేసాయి.

గత 8 సంవత్సరాలుగా చిత్ర నిర్మాణానికి దూరంగానే ఉంటూకూడ, చిత్రసీమకు ఎంతో సేవ చేశారు. ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా, కేంద్ర, రాష్ట్ర ఎవార్డుల కమిటీ సభ్యులుగా, పూనా ఫిలిం ఇన్‌స్టిట్యూట్, మద్రాసు ఫిలిం యాక్టింగ్ స్కూలులకు సలహా సంఘం సభ్యులుగా, బాలల చిత్రాల కమిటీ ఛైర్మన్‌గా, ఇటీవల ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు ముఖ్య సాంకేతిక సలహాదారునిగా ఆయన సేవలు చిరస్మరణీయములు మన ప్రభుత్వము ఆయన సేవలను యింకా ఎక్కువగా వినియోగించుకోలేదేమో ననిపిస్తుంది. నాల్గు దశాబ్దాలపాటు ఆయన చేసిన కళాసేవలను ఆలస్యంగానైనా గుర్తించి 1974లో కేంద్ర ప్రభుత్వం 'పద్మభూషణ్' బిరుదును ప్రసాదించింది. తరువాత శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం వారు గౌరవ డాక్టరేట్ బిరుదంతో సత్కరించారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమకు సేవలు చేసినందుకు అత్యున్నత బహుమతి అయిన 'దాదాసాహెబ్ ఫాల్కే' ఎవార్డును 1975లో శ్రీ రెడ్డిగారికి బహూకరించారు. ఈ అసాధారణ ఫిలిం సొసైటీలు ఏర్పడటానికి శ్రీ బి.యన్



'ప్రయాణంలో పదనిసలు'

గౌరవాన్ని పొందిన ప్రప్రథమ దక్షిణ భారత చలనచిత్ర ప్రముఖులు వీరే.

''కళ అనేది కళాకారుడి ఆత్మ సంతృప్తి కోసమే'' అంటారు బి. యన్. ఉత్తమ చిత్రాలు నిరివిగా రావాలంటే, సంస్కృతీపరులైన ప్రేక్షకులు, విద్యార్థులు, రసజ్ఞులు, ఉత్తమ చిత్రాభిమానులు అటువంటి చిత్రాలను పలుసార్లు చూచి అట్టి నిర్మాతలను ఆర్థికంగా నిలబెట్టాలని ఆయన అభిప్రాయం. ఉత్తమ చిత్రాలను ఆదరించి, అసభ్య చిత్రాలను తిరస్కరించే శక్తి ప్రేక్షకులకు మాత్రమే వున్నది గనుక, ప్రేక్షకుల ఆలోచనా సరళిలోనే మార్పు తీసుకొనివచ్చి వారిలో ఉత్తమాభిరుచులను పెంపొందించుటకు ఫిలిం సొసైటీలు కృషి చేయాలని శ్రీ బి. యన్. ఆకాంక్షిస్తుండేవారు. విజయవాడ, తెనాలి, విశాఖ, తిరుపతి, నెల్లూరు మున్నగు పట్టణాలలో

భావాలు, ప్రభావాలు ఎంతో దోహదం చేశాయని చెప్పక తప్పదు. 1974 ఏప్రిల్‌లో ఈ మహనీయుని తెనాలి ఫిలిం సొసైటీ సభ్యులు ఘనంగా సన్మానించి కృతార్థులైనారు 69 సంవత్సరాలు జీవించిన శ్రీ బి.యన్ పేరు తెలుగు చలనచిత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడగలదు

— మూర్తి శ్రీ

దాసరి చిత్రంలో రెబల్ నాయకత్వం

''ఆత్మీయుడు'' చిత్రాన్ని నిర్మించిన విజయ మాధవీ పిక్చర్స్‌కు, అగ్రదర్శకుడు శ్రీ దాసరి జనవరి 15 నుంచి ఓ చిత్రాన్ని చెయ్యడానికి అంగీకరించారు.

ఆ చిత్రం పేరు ''కటకటాల రుద్రయ్య'' అని లోగడ పాఠకులకు తెలిపాను.

విభిన్న మనస్తత్వాలు గొన్న ఆ కథలోని రెండు పాత్రలకు, ''రెబల్‌స్టార్'' కృష్ణంరాజును ఎంపిక చేసినట్టు, ఎగ్జిక్యూటివ్ నిర్మాత శ్రీ వడ్డె రమేష్ తెలిపారు.

ప్రతి ఆగస్టులో అక్కినేని చిత్రం

శ్రీ అక్కినేని నాగేశ్వరరావుతో ప్రతి ఆగస్టుకొక చిత్రాన్ని నిర్మించే ఉద్దేశ్యం తమ సంస్థకున్నట్టు, విజయ మాధవీ పిక్చర్స్ అధినేతల్లో ఒకరయిన శ్రీ రమేష్ వెల్లడించారు.

ఆయనతో నిర్మించబోయే చిత్రం సినిమాస్కోప్‌లో వుండగలదని, ''కొండెకుర్రాడు'' టైటిల్‌తో నిర్మితమయ్యే ఆ చిత్రం పూర్తి అవుట్‌డోర్‌లో ప్లాన్ చెయ్యబడుతుందని శ్రీ రమేష్ వివరించారు

ప్రతి సంవత్సరం రెండు భారీ చిత్రాలు ... ఒకటి శ్రీ దాసరి యూనిట్‌లో, మరొకటి శ్రీ తాతినేని యూనిట్‌లో రూపొందగలవని, శ్రీ రమేష్ వ్యక్తపరిచారు.

సినిమా

జనవరిలో విచిత్ర జీవితం

ఉమాలక్ష్మి కంబైన్స్ హిందీ చిత్రం 'దాగ్'' ఆధారంగా తెలుగులో ప్రారంభించిన 'విచిత్ర జీవితం'' వర్ణ చిత్రం సెప్టెంబర్‌లో గార్తయింది (పాటల చిత్రీకరణ తప్ప)

విక్టరీ మధుసూదనరావుగారి దర్శకత్వంలో రూపొందిన ''విచిత్ర జీవితం'' చిత్రం నాగేశ్వరరావుగారి అభిమానులకు నూరు శాతం తృప్తిని, ఆనందాన్ని యిచ్చే అంశాలను గొనియున్నది.

అక్కినేని ... వాణిశ్రీగార్లు పాల్గొనే యుగళగీతాల చిత్రీకరణ జనవరి ఒకటినుంచి పది వరకు జరగడానికి అనుకూలంగా, నాయికా... నాయకులు తేదీలను ఇచ్చినట్లు తెలిసింది.

శ్రీమతి పద్మాక్షి, శ్రీమతి పుష్పాభట్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో జగ్గయ్య, జయసుధ, గుమ్మడి, నాగభూషణం, ముఖ్య పాత్రలను పోషించారు. అన్నపూర్ణ విడుదల.

జి వి. జి. పేజీ

లంబాడోళ్ళ రాందాసు

రాందాసు ఇంటి నౌఖరే అయినా — రమాపతి, అన్నపూర్ణయ అతన్ని బిడ్డలా చూసుకున్నారు కాని, అతన్న ఆ రమాపతి కూడా వెలివేశాడు కారణం — అతను లంబాడీ గూడెంలో వుండే ఆ తండా నాయకుడు సింగన్న కూతురు చుక్కిని పెళ్ళాడడమే ఆ పెళ్లి చూసివచ్చిన రమాపతి మనోవ్యథ చెందుతూండగా ఆయన భార్య అన్నపూర్ణ ''వాడు శుభమా అని పెళ్ల చేసుకుంటే ఇదేమిటండీ ?'' అంది

''చిన్నప్పట్నించీ పాలేరుగా కాకుండా బిడ్డలా మన ఇంట్లో పెరిగాడు నా మాట కాదని లంబాడీవాళ్ళతో కలశాడు వొద్దురా అంటే లంబాడీ పిల్లను పెళ్లి చేసుకున్నాడు పదిమందిలో ఎదురుతిరిగి నన్నవమానించాడు ఇక నా అవసరం వాడికి రాదు వాడికి మనమేం కాదు వాడు వాడు '' అంటూంటే రమాపతి గొంతు పూడిపోయింది

''ఎందుకండీ అంత బాధపడతారు ?'' అని భార్య అడిగింది

''నా బాధ నీకు తెలియదు, అన్నపూర్ణా! చెప్తాను నీకంతా చెప్తాను ఆ రాందాసు —'' అని ఆయన అసలు రహస్యం వెల్లడించబోయేంతలో రాందాసు, చుక్కి పెళ్లిబట్టలతోనే అక్కడికి వచ్చారు

''రమాపతి మనసులోని మాట ఏమిటో, అది వెల్లడిస్తే ఎవరికి నష్టమో మా లంబాడోళ్ళ రాందాసు చిత్రం చూస్తేగాని మీకు తెలీదు'' అన్నారు డైరెక్టర్ కె బాబూరావు

కె ఎ ప్రభాకర్ నిర్మించిన ఈ ఈస్ట్‌మన్ కలర్ చిత్రంలో చలం, జగ్గయ్య, నరసింహరాజు, రావు గోపాలరావు, ప్రభాకరరెడ్డి, అల్లు రామలింగయ్య, మిక్కిలినేని, మాడా, సీతారాం, సి హెచ్ కృష్ణమూర్తి, అర్జా జనార్ధనరావు, కె జగ్గారావు, బి ఆదిబాబు, రోజారమణి, జయలక్ష్మి, కె విజయ, పండరీబాయి, జి నిర్మల, శ్యామల సుజాత, జూనియర్ భానుమతి, హేమ, వరలక్ష్మి, పద్మ, కుమారి, హాస్య పాత్రల్లో రాజ్‌బాబు, బాలకృష్ణ, కె వి చలం, చిట్టిబాబు పాల్గొన్నారు డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు మూల కథకు పినిసెట్టి సంభాషణలు రాశారు గీతాలు సి నారాయణరెడ్డి, ఆరుద్ర, కొసరాజు సంగీతం ఎస్ రాజేశ్వరరావు నృత్యాలు రాజు - శేషు కూర్పు కల్యాణసుందరం స్థిర చిత్రాలు మోహన్‌జీ జగన్

మరో సీత కథ

''లక్ష్మణరేఖ, స్వర్గానికి నిచ్చెనలు'' చిత్ర దర్శకుడు ఎన్ గోపాలకృష్ణ, బి ఎన్‌సి దర్శకత్వంలో చిత్తూరు పి ఎం షణ్ముగం నిర్మించే పి ఎమ్ ఎస్ ప్రొడక్షన్స్ ''మరో సీత

'మొరటోడు'లో సత్యనారాయణ, జయసుధ

కథ'' చిత్రానికి నవంబర్ 27 ఉదయం వి ఎస్ (శారదా)స్టూడియోస్‌లో శ్రీ బి నాగిరెడ్డి కెమెరా స్విచ్ ఆన్ చేయడంతో ప్రారంభోత్సవం జరిగింది

సినిమాల ప్రభావం

''అమర్ అక్బర్ ఆంథోనీ'' దిగ్విజయాన్ని పురస్కరించుకొని అముల్ కంపెనీవారు మన దేశంలో అక్కడక్కడ ''అముల్, అక్బర్, ఆంథోనీ'' అనే హోర్డింగ్స్ వుంచిన విషయం అందరూ చూసే వుంటారు హైదరాబాద్‌లోని కొన్ని హోటళ్ళలో మసాలా దోసెలకు ''గబ్బర్‌సింగ్ దోసె, బ్రూస్‌లీ దోసె, దారాసింగ్ దోసె'' అని పేర్లు పెట్టారట

'టి' షర్ట్‌లు తయారుచేసే కొందరు 'దస్ నంబ్రీ, హమ్ కిసీసే కమ్ నహీ'' చిత్రాల ఖ్యాతిని ఇప్పుడు వినియోగించుకుంటున్నారు ఐతే, దాదాపు 35–40 ఏళ్ల క్రితమే ''హంటర్ వాలీ'' స్టంట్ చిత్రం పేరును ఎందరో రెడీమేడ్ దుస్తుల కంపెనీవారు ఉపయోగించుకున్నారు

ఆదిలోనే ఆదిమానవులు

''ఆదిమానవులు'' చిత్రం లాంటిది 1935 లోనే హిందీలో తయారైంది దాని పేరు ''హిమ్మత్ ఇమర్దా'' నేడు వృద్ధనారి పాత్రలు ధరించే కేరెక్టర్ ఆర్టిస్ట్ లలితాపవార్ అందులో నాయిక ఆమె అప్పుడు అర్ధనగ్న వింపిరి దుస్తులలో నటించింది



సినిమా

బాగ్యనగరంలో ఆచార్యుని జానపదం

కత్తిసాము...కర్రసాము, ముష్టియుద్ధం... గదాయుద్ధం మున్నగు భీభత్స భయంకర దృశ్యాలతోబాటు మాయామంత్రజాల మహిమలను జొప్పించి ఒక స్వారస్య సాహస జానపద కథను, "జానపదబ్రహ్మ" సృష్టించారు.

ఎన్నో హిట్ చిత్రాలను నిర్మించి, దర్శకత్వం నిర్వహించిన శ్రీ విఠలాచార్య తన జాతకప్రభావం సరిగ్గా లేని కారణంగా ఒకటిన్నర సంవత్సరం సినీమారంగంలో యాక్టివ్‌గా పాల్గొనలేదు.

1978 నుంచి విఠలాచార్యకు మళ్లీ మంచి దశ వున్నట్టు ఒక ప్రముఖ జ్యోతిష్యుడు చెప్పారట. గ్రహములు మంచిని సూచించే రోజు కొత్త సంవత్సరంలో ఆరంభమవుతుందట.

ఆంధ్ర రాజధానీ నగరంలో విఠలాచార్య గారు తన కొత్త జానపదాన్ని ప్రారంభించగలరని, అగ్రశ్రేణి తారాగణం నటించగలరని తెలుస్తోంది.

—శ్రీనివాస్ ★


ప్రేమ్స్ కంబైన్స్
ప్రయాణంలో
పదనిసలు
నిర్మాత: ఎస్.బి.శంకరరావు
నిర్వహణ: ఎస్.అన్నారావు
దర్శకత్వం: ఎమ్.ఎస్.కోటారెడ్డి

జీవన పోరాటంలో — అలల ఆరాటం

సీరియల్ — పి.వి.ఆర్. శివకుమార్

(గత సంచిక తరువాయి)

సాయంత్రం అయ్యేసరికి రోజూ విన పడాల్సిన మెస్ గంట వినపడలేదు! అందరూ వెళ్ళి విచారించగా తెలిసొచ్చిన విషయం — వానకి పాలు రావడం ఆగి పోయిందట—అపూట కాఫీ లేదు! బజారులో ఏషాపూ తెరిచేస్థితిలో లేదు!

కాఫీ లేక పోయినా ఫర్లేదు గానీ—రాత్రికి భోజనం కూడా వుండేలా లేదు! వానకి, భీభత్సానికి స్టోర్ రూం అంతా జలమయం! కట్టెలన్నీ తడిసి ముద్దయ్యాయి!

అందరూ తీవ్రంగా ఆలోచించి, వంట గదిలో మిగిలిన కట్టెలతోనే పొదుపుగా ఏ ఉప్మానో వండాలని నిర్ణయించారు.

అర్ధరాత్రి, కొవ్వొత్తుల వెలుగులో, రెండు మూడు వంక్తులు లేవదీసే ఓపికలేక, విద్యార్థులంతా ఓకేసారి కలయబడి, ఒకో టేబిల్‌కి యిద్దరు, ముగ్గురు సర్దుకుని, ఒకో ఆకులో యిద్దరేసి వడ్డించబడిన ఉప్పు చాలని ఆ 'గంజి'లాటి ఉప్మానే ఆదరా బాదరా తిని బయట పడ్డారు!

మర్నాటి ఉదయమే వార్డెన్ వచ్చి పరి స్థితులన్నీ విచారించి, కాలేజీకి వారంరోజులు శలవు ప్రకటిస్తూ, ఆ రోజునుంచే మెస్ మూసివేస్తున్నట్లు ప్రకటించాడు. కావా లనుకున్నవాళ్ళు హాస్టల్లో వుండవచ్చుగానీ మెస్ నడవదు.

విద్యార్థులంతా గబగబ తమ వూళ్ళకి ప్రయాణమయ్యారు తీరా విచారిస్తే, చాలా రూట్లలో బస్సులూ, రైళ్ళూ నడవటం లేదు!! తుఫాను మరో అయిదారోజులదాకా పూడని యిబ్బందుల్ని తెచ్చి పెట్టింది రైళ్ళకూ, కూడా!

ఎవరికివాళ్ళు వీలయినంత దగ్గర్లో తమ బంధువులు ఎవరున్నారో గుర్తు తెచ్చుకోసాగారు

భానుకోసం ఉదయమే రాజుని పంపింది కౌసల్య. అతడితో కలిసి, వాళ్ళ యింటికి వెళ్ళిపోయాడు అపూటే, భానుమూర్తి.

21

కాంక్రీటు మేడల్లో కూర్చుని, వేడి వేడిగా కాఫీలూ, టిఫెన్లూ, వేళ వేళలా భోజనాలూ కానిస్తూ, వారం రోజులు ప్రళయాన్ని సృష్టించి చివరికి సమసి పోయిన తుఫాన్ భీభత్సాన్ని గాజు కిటికీల వెనకనించి గమనించినవారికి లాంఛన ప్రాయంగా 'ప్చ్' అంటూ పెదవి విరచ టమూ, సానుభూతి ప్రదర్శించటమూ కాలక్షేపంగానూ, తేలికగానే అనిపించింది గానీ ప్రత్యక్షంగా దానికి గురైనవారికి మాత్రం అది ఏళ్ళదాకా తేరుకోలేని దెబ్బ గానే మిగిలింది.

సాంబయ్యగారి పెంకుటిల్లు ఒక పక్క భాగం పూర్తిగా వానలకి చౌడుబారి కప్పుతో సహా కూలిపోయింది! మిగతా యింట్లోనే సర్దుకోవలసి వచ్చింది కుటుంబమంతా.

ఎంత కాదనుకున్నా అంతో యింతో వానలో తడవటాన అంతకు ముందు కాస్తన్నా కదులుతుండే ఆయనచెయ్యి, కాలు పూర్తిగా బిగుసుకు పోయేయి!

ఇవే వో పక్క బాధిస్తుండగా, మరో నెల రోజుల్లో కోతకు వస్తుందని ఆశపెట్టు కున్న వరిచేను వరదలకి పూర్తిగా మునిగి పోయి ఎందుకూ కాకుండా పోయింది!

మగవాడైనందున ఏడవలేక, మగవాడిగా మరేమీ చేయలేక విలవిలలాడి పోయారు, తోటి రైతులలాగే సాంబయ్యగారు.

విషయాలన్నీ తమ్ముడు రాసిన ఉత్తరం ద్వారా తెలుసుకుని భాను గుండె ఆగినంత పనయింది.

'ఎంత నష్టం! మూలిగే నక్కమీద తాటిపండు పడినట్లయిపోలేదూ! అమ్మో, యిప్పుడేం చేయాలి? యీ ఏడు ఆదాయం ఒక్క పైసగూడా వుండదా? ఇప్పటి కిప్పుడు యిల్లు బాగు చేయించుకోగలరా? ఎలాగివన్నీ?'

శంకర్రావుగారూ, కౌసల్యా కూడా ఉత్తరం చదివి చాలా బాధపడ్డారు

ఆ రాత్రి, అందరూ పడుకున్న తర్వాత, కౌసల్య నెమ్మదిగా ప్రస్తావించింది శంకర్రావుగారితో.

"ఏమండీ! ఇప్పుడేం చెయ్యగలడు మా అన్నయ్య?"

"ఔను! చాలా కష్టం వచ్చిందతడికి."

"మీరు... మనకి వీలయితే, ఒక పని చేద్దామండీ!" నెమ్మదిగా అంది, ఆగి, ఆగి

"చెప్పు" అన్నారు శంకర్రావుగారు.

"మీకు వీలయితే ఏ రెండు, మూడు వేలో... సర్దకూడదూ అన్నయ్యకి?"

ఒక్క క్షణం ఆగి అన్నారాయన.

"సర్దొచ్చు కానీ ఆమాట మీ అన్నయ్య అడిగితేనే బాగుంటుంది. మనంతట మనం

జరిగిన కథ 7: అల్లరి చిల్లరిగా తిరుగుతూ చెడు సహవాసాలకి లోనైన కొడుకు భానుని పాలిటెక్నిక్‌లో చేర్పించమంటూ చెల్లెలు కౌసల్య, బావ శంకర్రావుల దగ్గరికి పంపిస్తాడు సాంబయ్య. క్రమశిక్షణకి ప్రాణంఇచ్చే శంకర్రావుగారి సంతానం రాజా, రాధలు. హాస్టల్లో చేరిన భాను చదువుకోకుండా సిగరెట్లు తాగుతూ, పేకాడటం చూసిన శంకర్రావుగారు మందలిస్తారు. రాధకి శంకర్రావుగారు పెళ్ళి సంబంధాలు చూస్తున్నారని విని బాధపడతాడు భాను. సాంబయ్యగారికి పక్షవాతం రావటంతో అసలే అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక పరిస్థితి మరింత క్షీణిస్తుంది. మనిద్దరం ఒకటి కావాలన్న భానుతో ముందు నీ బాధ్యతల గురించి ఆలోచించు అని విల్మోహమాటంగా చెబుతుంది రాధ. రాధ మాటలు, స్నేహితుడు సూరిబాబు కాలేజీనుంచి వెళ్ళగొట్టబడటంతో భానులో మార్పు వస్తుంది. బాధ్యతలని గుర్తించిన భాను నడవడిక సాంబయ్యగారికి మానసిక శాంతినిస్తుంది.

యివ్వబోతే అతను మరోలా భావించి, చిన్న బుచ్చుకోవచ్చు''

''ఫర్వాలేదండీ! నేను సర్దిచెప్తాను. ఏమీ అనుకోకుండా చూస్తాను.

''నీకు తెలీదు కౌసల్యా! ఎంతటి బంధుత్వాలూ, సంబంధాలైనా డబ్బు దగ్గర బెడిసి పోయే ప్రమాదం వుంది. ఆ పొరపాటు బాంధవ్యాలది కాదు— డబ్బుది!''

కౌసల్య ఓ నిముషం ఆలోచించి, ధైర్యం కూడదీసుకుని అంది

''పోనీ... మా అన్నయ్య అంతగా ఫీలయితే... యీ డబ్బు అడ్వాన్సు అని చెప్తాలెండి''

శంకర్రావుగారి భృకుటి ముడిపడింది.

''అడ్వాన్సేమిటి? దేనికి?''

తడబడింది కౌసల్య కాని కష్టం మీద అంది.

''అదే! కట్నం డబ్బులో యిది అడ్వాన్సు అని చెప్తాం!''

''అంటే?'' వెంటనే అర్థంకాలేదు. ఆ వెంటనే అర్థమూ అయింది శంకర్రావుగారికి.

''మన రాధకి భానుని యివ్వాలనీ, అందుకిది కట్నమనీ ఆలోచిస్తున్నావా నువ్వు?''

భర్త పూర్తిగా బయటపడ్డాక, ఆమెకు ధైర్యం వచ్చింది.

''అవునండీ...''

''కౌసల్యా...'' తీవ్రంగా అన్నారాయన ''నువ్వు బొత్తిగా అర్థం లేకుండా ఆలోచిస్తున్నావ్.

భాను ఎక్కడ? రాధ ఎక్కడ? మన ఆస్తిలో సగం వాటాకు హక్కుదారు రాధ. భాను రేపు యింటికి వెళ్ళాక, పొలమేదున్నా కుంటాడో, ఉద్యోగం చేసుకుంటాడో తెలియదు అతనికి నా కూతుర్ని— కాలు కింద పెట్టే అవసరం లేకుండా పెంచుతున్న రాధని— యివ్వనా?

అటువంటి ఆలోచన కలలో కూడా చెయ్యకు.''

భర్త అన్ని అన్నాక కౌసల్యకీ ధైర్యం వచ్చింది.

''భానుకేం తక్కువండీ? రేపో పరీక్ష ఫస్ట్ క్లాస్‌లో ప్యాసౌతాడు! తన బ్రతుకు తను బ్రతక గలపాటి ఉద్యోగం రాకపోదు! ఇటు అన్నయ్యకీ, మనకీ సంబంధమూ గట్టిపడుతుంది—''


''మీ అన్నయ్యకీ, నీకూ బాంధవ్యం దృఢపడాలంటే నా కూతుర్ని పణంగా పెట్టాలనా నీ యోచన?... చాలా బాగుంది.

చూడు కౌసల్యా, మీ అన్నయ్యకి సహాయపడాలనుంటే, ఆర్థికంగా ఎంతయినా సాయపడు. నేను అభ్యంతర పెట్టను కానీ యీ మాట మాత్రం మరోసారి నాతో చెప్పకు.

భాను అభివృద్ధికి నే దేమైనా సాయం చేస్తాను గానీ నా కూతుర్నివ్వటం మాత్రం జరగదు. తెలిసిందా?''

''మీరు ఒకే దృష్టితో ఆలోచిస్తున్నారు గానీ, దూరం ఆలోచించట్లేదు. రేపు మీ ఆస్తిలో సగం రాధకిస్తే, అది భానుదవ్వదా?

''ఏం, భాను యిల్లరికం వస్తాడా? రానప్పుడు అతనికి మనం ఆస్తి యిస్తే అది అతని తమ్ముడికి, చెల్లెళ్ళకీ ఖర్చు చెయ్యడా? మనమ్మాయిని ఒక్కతినీ పూలలో పెట్టి చూస్తాడా?



జీవనపోరాటంలో...

అమ్మాయి అక్కడికి కాపురానికి వెళ్ళాక, అది మాత్రం అతనితో పాటూ యింటికి పెద్ద కోడలిగా ఆ బరువు బాధ్యతల్ని పంచుకోవద్దా? అప్పుడు మనం కాదంటే బాగుంటుందా?''

''నాకిష్టంలేదు కౌసల్యా - సుతరామూ నాకిష్టంలేదు. యీ ఆలోచన నువ్వింక మరిచిపో!''

ఆ మాటలంటూనే, ఇంకా మాట్లాడవలసిందీ, వినవలసిందీ ఏమీ లేనట్టుగా, చేతిలోని పుస్తకం పక్కన పడేసి, లైటు స్విచ్చి నొక్కేసి, పక్కకి వత్తిగిల్లారు శంకర్రావుగారు హఠాత్తురాలై, యింటి కప్పుకేసి చూస్తూండిపోయింది కౌసల్య

ఆమెకన్న తీవ్రంగా గాయపడిన మనసుతో పక్క ముళ్ళకంచెకాగా, దానిమీదే దొర్లుతున్నాడు — వాళ్ళిద్దరి మాటలన్నీ విన్న భాను.

22

మర్నాడు ఉదయం లేస్తూనే ఒకసారి ఊరెళ్ళివస్తానని బయల్దేరాడు భాను. కౌసల్య మళ్ళీ భర్తను కదపలేదు. తనలో తనే బాధపడుతూ వూరుకుంది.

ఇంటికివెళ్ళి, పరిస్థితులన్నీ స్వయంగా చూసేక, మరీ నీరసించిపోయాడు భాను! ఏదో ఒకటి చేయాల్సిన బాధ్యత తనమీద వుందని గ్రహించాడు.

తండ్రితో సంప్రదించి, ఆయనకు పరిచయమున్న ఒక భూస్వామిదగ్గర రెండువేలు, నోటురాసి తెచ్చాడు. ఇల్లు బాగు చేయించాడు. మిగిలిన కాస్త డబ్బూ తండ్రి చేతికి యిచ్చాడు

''అప్పులపాలవటం కూడా మొదలయింది!''

నిట్టూరుస్తూ అన్నాడు సాంబయ్యగారు.

''బాధపడకు నాన్నా, రెండువేల అప్పు తీర్చలేకపోతామా? మరో ఏడెనిమిది నెలలు ఆగితే నాకు ఉద్యోగం రాదా? ఉద్యోగం వస్తే ఆ అప్పు తీర్చలేనా?

కష్టాలొచ్చినప్పుడు ఏదోవిధాన దాటే మార్గం ఆలోచిస్తాం గానీ, కృంగిపోతే ఎలా?

అయినా యిది మన ఒక్కరికే వచ్చిన కష్టం కాదు. రాష్ట్రంలో అందరికీ సంభవించిన నష్టం! విధి విపరీతానికి మనమేం చెయ్యగలం?'' అంటూ తండ్రిని ఓదార్చాడు భాను.

అతడి మాటల్లోని ఓదార్పుకన్నా అతడి చేతల్లోని మార్పు — అతడు ఆ విధంగా బాధ్యతెరిగి వచ్చి, యిల్లు బాగుచేయించటం, తనకే ధైర్యం చెప్పబోవటం ఆయనకి కొండంత ధైర్యాన్నిచ్చాయి.

''అప్పా! నాకు పెద్దకొడుకువి, కుడి భుజంలా నువ్వున్నావు. కుటుంబ భారమంతా నీదే! నా కెందుకూ చింత?'' అన్నారు తృప్తిగా — ఆర్ద్రతనిండిన ఆ గొంతులోని మమతకి లొంగిపోతూ, 'ఎంత నమ్మకం, ఆశ పెంచుకున్నావు — నాన్నా నా మీద! నీ ఆశ ఏ నాడూ వమ్ము కానీయను' అనుకున్నాడు భాను

* * *

ఇంటికి వెళ్ళి అతడు చేసి వచ్చినదంతా విని బాధపడింది కౌసల్య:

''ఇంత వుండీ అన్నయ్యకేమీ చేయలేకపోయాను'' అంటూ, భాను దగ్గర కన్నీళ్ళు పెట్టుకుంది

''ఆ కన్నీళ్ళూ — వాటి వెనక దాగివున్న మనసూ, మమతా - అవి చాలు అత్తా! అంతకన్నా శాశ్వతం కాదు డబ్బూ — సహాయమూ! ఇవేళ యీ కష్టం — రేపు మరొకటి రావచ్చు! ఎన్ని ఆదుకోగలవ్ ఆ విధంగా ఎప్పుడూ ఆలోచించకు.'' అన్నాడు భాను.

'అంతేలే! అంతకన్నా ఏం చెయ్యగల్ను' అనుకుందామె.

23


మళ్ళీ కాలేజీలు తెరిచారు రొటీన్‌లో పడిపోయారు విద్యార్థులు. పరీక్షలు నాలుగైదు నెలల దగ్గరకు రావటంవల్ల అందరూ కాస్త శ్రద్ధ చూపటం ప్రారంభించారు, ఆరోజు సాయంత్రం క్లాసులయిపోయాక, బజార్లోకి బయల్దేరాడు, ఏదో పనివిూద భాను.

కాంపౌండ్ దాటి నాలుగడుగులు వేయగానే, ఆర్ట్సు కాలేజీ గేటుదగ్గర నిలబడి వున్న రాధ కనపడింది ఇతడిని చూస్తూనే గబుక్కున చేయి వూపింది! నెమ్మదిగా రోడ్డుదాటి అవతలివైపు చేరుకున్నాడు భాను.

''హలో'' అన్నాడు ఆమెని సమీపిస్తూ ''ఏమిటీ యిక్కడ నిలబడ్డావ్? మీ స్నేహితురాలు రాలేదా?''

''తను యివేళ కాలేజీకే రాలేదు'' అంది రాధ, ''యీమధ్య యింటికి రావట్లేదేం?'' అనడిగింది.

''ఈ మధ్య? ఎన్నాళ్ళయిందేమిటీ? పోయిన ఆదివారమేగా రానిది! ఎల్లుండి వద్దామనుకుంటున్నానెలాగూ! రికార్డ్ వర్క్స్ మిగిలిపోతే అవి చూసుకుంటూ వుండిపోయాను.''





ఎత్తైన కొబ్బరిచెట్లు ఎక్కి, పెద్ద పెద్ద కొబ్బరి
కాయలనుండి తెచ్చిన కమ్మని కొబ్బరి చేర్చి
న్యూట్రిన్
కోకోనట్
బాన్ బాన్‌లు
పిల్లలూ! మృదువైన తియ్యని కొబ్బరి, చిక్కటి పాలమీగడ, కలిసిన రుచి తెలుసునా! ఆ అద్భుతమైన రుచిని కనిపెట్టండి? న్యూట్రిన్ కోకోనట్ బాన్‌బాన్ తినండి.
న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ లిమిటెడ్, చిత్తూరు (ఆం.ప్ర)
ఒక్కొక్క
మిఠాయి యందు
ఫలరస పూరిత విందు!
nutrine
హెచ్చరిక : ఈ బొమ్మ న్యూట్రిన్ మిఠాయివారి ట్రేడ్‌మార్కు
CAS NC 9 TE 77



జీవనపోరాటలో ...

"ఊహూ(... చాలా బిజీగా వుంటున్నావన్న మాట!"

"తప్పదు మరి. దగ్గరపడ్డాంకదా!"

"నడుద్దామా ?" అంది రాధ.

"ఎటు ? ఇంటికేగా వెళ్తున్నావు ?"

"ఔను... భానూ... నీతో కొంచం మాట్లాడాలి." తటపటాయిస్తూ అంది రాధ.

ఆశ్చర్యపోయాడు భాను.

"పద." అన్నాడు. ఇద్దరూ నడక సాగించారు. హోటల్లో కాఫీ తాగారు.

"ఏమిటి మాట్లాడాలన్నావ్ ?" అడిగాడు భాను.

"ఇక్కడ కాదు..." చుట్టూ చూస్తూ అంది రాధ.

"ఏంచేద్దాం మరి ?"

అంతకు ముందే ఆలోచించుకున్నట్టుగా అంది రాధ

"ఈపూటమాయింటికి రాకూడదూ?"

"ఇంటి దగ్గర మాట్లాడతావా ?"

"కాదు. దారిలో! నడిచి వెళ్దాం!"

"ఓ. కె." అన్నాడు భాను. వేల్పారు రోడ్డు మీదుగా నడక సాగించారు. టర్నింగ్ తిరిగేదాకా ఎలా మొదలెట్టాలో ఆలోచిస్తూ రాధ, ఏం చెప్పబోతోందో అన్న ఆలోచనలో భాను వుండిపోయారు, మలుపు తిరిగాక అంది రాధ :

"పై వారంలో నాకోసం... ఎవరో... పెళ్ళిచూపులకి రాబోతున్నారుట!..."

"ఆఁ.. ఓహో.."అన్నాడు పొడిగా భాను.

"కానీ.. నాకిష్టంలేదు." అతడి వైఖరికి నిరాశ చెందినా, మళ్ళీ అంది రాధ.

"నీకిష్టంలేదా ? ఏం ?"


"ఎవరో గవర్నమెంట్ మెడికల్ ఆఫీసరట. గెజిటడ్ ర్యాంకు వాడనీ, బాగా సంపాదిస్తున్నాడనీ, స్థాయికి తగ్గవాడనీ నాన్నగారు అమ్మతో అంటుంటే విన్నాను."

"మరింకేం ? డాక్టర్ని చేసుకోవటం యిష్టంలేదా ?"

"డాక్టరని కాదు—అసలు పెళ్ళిచూపులకి కూర్చోవటమే యిష్టంలేదు నాకు."

(ఇంకా వుంది)


డాక్టరుగారూ! నా బొమ్మ పాపకు
కులాసాగా లేదండీ.
కాస్త పరీక్ష చేయండి.
జ్వరం లేదు. కానీ
కడుపునొప్పితో అవస్థ పడుతోంది.
పాపకు ఎప్పుడైనా
ఉపశమనంగా లేనప్పుడు
వుడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటర్
ఉపశమనాన్ని చేకూర్చగలదు.
మా అమ్మకూడా నాకు
దీనినే యిచ్చేది.
IMPORTANT TO MOTHERS
WOODWARDS CELEBRATED
GRIPE WATER
INFANTS' PRESERVATIVE
వుడ్‌వార్డ్స్ గ్రైప్ వాటర్
100 సంవత్సరాలకు పైగా చాతుర్యమైన
తల్లులకు విశ్వాసపాత్రమైనది.
వుడ్‌వర్డ్స్ కడుపునొప్పి, ఉబ్బరం, అజీర్ణ విరేచనాలు మరియు పాపలకు
పళ్లు వచ్చేటప్పుడు సంభవించే బాధలను నివారించి ఉపశమనాన్ని చేకూర్చగలదు.
CAS.OPPL-1-TE 77



మాయాజాలం మతికట్టు



"మతికట్టు మనోవ్యాధికి మందు"

విద్య అనేది వినోదాన్నిబట్టి వుంటుంది. వినోదంకూడా విద్యలకు ఒక లక్ష్యమే గదా.

అయితే ఇలా వినోదాలు చేసేవారు, వాటిద్వారా భీతాహం కలగజేస్తే? అమాయకులు బాధపడ్తారు గదా.

అందుకు విద్య అనేది యోగ్యులకే చెప్పాలన్నారు. ఏ విద్య అయినాసరే – అది విప్రవినోదమైనా, విజ్ఞాన శాస్త్రమైనా అయోగ్యుని పాలబడిందంటే, ప్రజలకు బెడదగానే పరిణమిస్తుంది. అణువిజ్ఞానం ద్వారా వినాశనం కలిగించే బాంబు తయారు చేసినట్లే – న్యాయశాస్త్ర పరిజ్ఞానంతో పేచీలు కల్పించినట్లే –

విద్యకు తగు వినియోగం వుండాలి మరి. ఒకడు – మంత్రించి విభూతినో, తీర్థాన్నో యిచ్చి తలనొప్పి పోగొడ్తాడు – జ్వరం తగ్గిస్తాడు. తప్పేముంది? – మానింది మందు.

ఒక పోట్లాటల మారిని, ఒక విద్యావంతుడు, చక్కటి హితబోధచేసి, స్నేహశీలిగా మార్చుతాడనుకుందాం. తప్పులేదు. చావగొట్టి మాత్రమే మార్చాలి అని అనగలమా? లేదుకదా.

అట్లాగే మానసిక తత్వం ఎరిగిన ఒక విజ్ఞాని, ఒకరు నిత్యం పడే ఒక మానసిక బాధను, వట్టి చర్చతో, తర్కంతో పోగొట్ట గలుగుతాడు. హాయిగా వుంటుంది.

అట్లాగే కొన్ని శరీర బాధలను గూడా పోగొట్టవచ్చు అని అనుభవంతో తెలుస్తున్నది.

శరీర బాధలను పోగొట్టే కొన్ని ప్రక్రియలు పూర్వం నుంచే వుంటున్నాయి. బాధలు పోగొట్టే మనిషికి, ఒక విధమైన శిక్షణ, ఒక సాధన వుండాలన్నారు. బాధ వున్న చోటు స్పృశించి, నిమిరి ఆ బాధను పోగొట్టవచ్చును అన్నారు.

అంటే, ఆ శిక్షణ గలవానికే అది సాధ్యం– ఆ సాధన గలవానికే అది సాధ్యం. అటువంటి వానికి నియమ బద్ధమైన జీవనం అవసరం– పరిశుద్ధమైన జీవన సరళి అవసరం. సహృదయమూ అవసరం.

నిజానికి సహృదయమే మనిషికి గొప్ప శక్తి. కణ్వాశ్రమంలో పులులు, లేళ్ళు జనంతో కలిసి మెలిసి తిరిగేవి అని పూర్వ రచయితలు వ్రాశారు. బహుశా వారు సంపూర్ణ సహృదయులు అయి వుంటారు.

ఇంతకూ మానసిక శక్తిని పెంచుకున్న వారు కొన్ని చికిత్సలు చేయగలరు. దుర్మార్గులు కొందరు, నమ్మించి మోసం చేయడం లేదూ! అట్లాగే సన్మార్గుడు నమ్మించి మేలు చేయగలడు గదా.

ఒక్కొక్క వైద్యునిమాట వింటేనే చేయి తగులుతేనే, కొన్ని బాధలు పోతవి. అవి వాని యోగ్యత కావచ్చు– రోగికిగల నమ్మకం కావచ్చు,

ఒక్కొక్క ఇల్లాలు అన్నం పెడ్తే తృప్తిగా తినగలుగుతాం.

ఒక్కొక్కరు కనబడ్తేనే హాయి కలుగుతుంది.

ఇవన్నీ కేవలం ఇంద్రజాలాలందామా? కాదు– మానసికమైన తృప్తిని కలిగించే శక్తులు వున్నాయి. మానసికమైన తృప్తిని కోరేవారున్నారు. మనస్సుకు సంబంధించిన దేహబాధలు కూడా అటువంటి తృప్తి కలిగినప్పుడు, నివారణ మవుతాయి. ఇందులో ఆశ్చర్యం ఏమీ లేదుగదా.

ఒక్కొక్కరు ఏది చెప్తే అది చేయ బుద్ధి పుడ్తుంది. వారిలోని సల్లక్షణ ప్రభావం అది.

అంటే, జనం – లేక జీవులు– ఉత్తమ శక్తికి లొంగుతారు – ఆకర్షితులవుతారు– ఇచ్ఛికంగా సేవ చేస్తారు– మంత్రముగ్ధుల వలె ప్రవర్తిస్తారు. అందరం ఈ విశేషాన్ని నిత్యం చూస్తూనే ఉంటాం. చూసి తెలుసుకుంటున్నామా అనేది, వేరుమాట.

అంటే – మొత్తంమీద చెప్పాలంటే – విప్రవినోది 'కనికట్టు' చేసినట్లే, సహృదయుడు, లేక మనస్తత్వవేత్త, 'మతికట్టు' చేసి ఆర్తులకు మేలు చేయగలడు.

ఈ మానసిక తత్వం ఒక విధంగా ఎరిగినవారు, అవతలివాని మనస్సులో సాగే ఆలోచనలను విప్పి చెప్పగలుగుతారు. అట్లా చెప్పగలగడానికి, ఆ విద్యా సాధనే ఆ పనిపై పూర్తిగా మనస్సును కేంద్రీకరించడమే కారణం.

కొందరు సినిమా చూసి బాధలు మర్చిపోతారు. కొందరు సంగీతం విని కొన్ని బాధలు మర్చిపోతారు. కొందరు త్రాగి బాధలు మర్చిపోతూంటారు.

నిజంగా, ఎవడైనా, బాధపోగొట్టే టట్లు మాట్లాడ్తే, అదీ బాధ మరిచి పోవడానికి ఒక ప్రక్రియే అవుతుందిగదా.

"మతికట్టు" విద్య మరికొంచెం శక్తివంతమైనది. బాధలూ, భావాలూ అన్నీ మతికి, అంటే ఆలోచనకు సంబంధించినవి. ఆ ఆలోచనలనే, అంటే ఆ మతినే పని చేయకుండా ఆపివేస్తాడనుకోండి. అప్పుడు హాయిగానే వుంటుంది.


అయితే మతిని పని చేయకుండా ఆపు చేసినంతసేపూ, ఆ బాధలు గుర్తుకు రావు. మళ్ళీ మతి వచ్చేసరికి ఆ బాధలు కూడా వచ్చిపడ్తాయిగదూ, అప్పుడేం చేయాలి?

ఆలోచనలకు, మతికి సంబంధించిన బాధల వలన దేహ ఆరోగ్యం దెబ్బతినవచ్చు. పక్షవాతాలు, గుండె జబ్బులు, నరాల బలహీనతలు కేవలం ఒకే సమస్యను, ఒకే ఆలోచనను గురించి ఆవేదన పడుతూనే వుంటే కలిగేవి. అప్పుడు కొంతసేపైనా ఆ ఆలోచన సరళిని ఆపివేస్తే, ఆ దైహిక బాధలు కొంతవరకు ఉపశమిస్తాయి. అట్లాచేయగా చేయగా, పూర్తి ఆరోగ్యం కలగవచ్చు. ఈలోగా మతికట్టును ఎరిగిన వ్యక్తి, బాధితునికి ధైర్యం కలిగించవచ్చు.

అనేక బాధలు, ధైర్యంవలన, మతి స్థైర్యం వలనా పోతాయి. ఎప్పుడూ దురదృష్టాన్ని గురించే ఆలోచిస్తూ మతి

నాకు తెలుసుగా గ్లైకోడిన్ నమ్మకమైనదని-

ఆమె దగ్గుకు ఇట్టే ఉపశమనాన్ని కలిగిస్తుందని...



భారతదేశంలో దగ్గులను నివారించే యితర మందులకన్న, గ్లైకోడిన్ ఎందరికో దగ్గునుండి ఉపశమనాన్ని కలిగించింది.
అందుకే ఇది ప్రథమశ్రేణికి చెందినది.



ఇది దగ్గు బాధించే అన్ని భాగాలలోనూ త్వరగా పనిచేసి త్వరితమైన, ఖచ్చితమైన ఉపశమనాన్ని యిస్తుంది.

- గొంతు మంటను తగ్గిస్తుంది.
- కఫమును తొలగించి జలుబు వల్ల వచ్చే దగ్గుల నుండి ఉపశమనాన్ని యిస్తుంది.
- సుఖ నిద్రను కలిగించి, ఛాతీలో కండరాల బిగువును తగ్గించి, సులభంగా శ్వాస పీల్చేందుకు తోడ్పడుతుంది.

దగ్గు ఎలాంటిదైనాసరే—పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు మంచి రుచికరమైన గ్లైకోడిన్‌పై మీరు ఆధారపడవచ్చు.

Alembic

గ్లైకోడిన్—దగ్గులను కొట్టిపడవేయు భారతదేశపు ఛాంపియన్—
విశ్వసనీయమైన మందులను తయారుచేసే అలెంబిక్ సంస్థ ఉత్పాదన.

everest/519/ACW-tl

మాయాజాలం మతికట్టు

పోయే మనిషి వుంటాడు గదా. తాను అదృష్టవంతుడనే అనుకుంటే? స్వామి వివేకానంద, "నేను అదృష్టవంతుడను" అని జపమే చేయమన్నాడు. అంతకంటె పై స్థాయికి పోయినవాడు "అహం బ్రహ్మాస్మి"—అంటే నేనే దేవుడను అనుకోగలుగుతాడు.

కాబట్టి, మానసికమైన చికిత్సకు మతికట్టు పనికివస్తుంది, మానసిక చికిత్సతో, దేహ ఆరోగ్యం బాగు అవుతుంది దేహ ఆరోగ్యం బాగుపడ్తే, మనస్సు బాగు పడుతుంది. ఇట్లా ఒక దానిపై ఒకటి ఆధారపడి వున్నాయి.

దీనినే ఆధ్యాత్మిక ఆరోగ్యం, అది భౌతిక ఆరోగ్యం అందాం. ప్రశాంతంగా బ్రతకడానికి దారితీసే ప్రక్రియలు —

మనస్సు పెట్టి పనిచేసిన వాని పని బాగుండడం మనం చూస్తూనే వున్న విశేషంగదా.

సర్వసామాన్యంగా విస్మరించిన ప్రజ్ఞలు, ఎక్కడా, చెదురుగా, ఉండనే ఉండవు అనుకొనడం వట్టి భ్రమ. ఎవరి మేధ వారిది. ఎవరి ప్రజ్ఞ వారిది.

ప్రజ్ఞలను అలవర్చుకొనడం తప్పకాదు. వాటిని దుర్వినియోగం చేసుకోడం తప్పు.

అన్ని ప్రజ్ఞలూ ప్రజల క్షేమానికే — అట్లాగే వినియోగించుకోవాలి — మనకు లేని ప్రజ్ఞ వేరొకరికి ఉండరాదనుకోరాదు.

ఇంతకూ కనికట్టూ, మతికట్టూ వున్నాయి. అవి వినోదంకోసం — మానసిక స్వాస్థ్యం కలిగించడంకోసం ఉద్దేశించినవి.

సంఘాన్ని పీడనుంచి, మానసిక వ్యాధులనుంచి విడుదల చేయడమే వీటి లక్ష్యం.

బావరాజు కామేష్

రచయితలకు మనవి

స్థానికంగా వున్న రచయితలు, కార్టూనిస్టులు కూడా మా కార్యాలయానికి వచ్చి వారి రచన అందజేస్తున్నప్పుడు వాటితోపాటు స్వంత చిరునామా గల స్టాంపులంటించిన కవరు పెట్టడం అవసరం —సం.

వారఫలం

—— మహేష్ ——

16-12-1977 శుక్రవారం మొదలు
22-12-1977 గురువారం వరకు

మేషం:— వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. అధికవ్యయం చేస్తారు. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం:— సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. వారం ఆఖరులో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మిధునం:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కర్కాటకం:— రావలసిన డబ్బు అందుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. స్త్రీలకు—పుణ్యకార్యాలు చేస్తారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

సింహం:— సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సంతోషకరమైన సమాచారం అందగలదు.

కన్య:— ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. రావలసిన డబ్బు అందుతుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం ఆఖరులో ఆందోళన కలుగుతుంది. లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

తుల:— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

వృశ్చికం:— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయంలభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఇతరుల నిమిత్తం మీరు శ్రమపొందవలసి వస్తుంది. స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు

ధనుస్సు:— అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వారం ఆఖరులో వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

మకరం:— వ్యాపారంలో పోటీవారిపోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి సజ్జన సాంగత్యం లభిస్తుంది. వారం ఆఖరులో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. స్త్రీలకు—బంధుమిత్రులను కల్సుకొంటారు. దైవకార్యాలు నెరవేరతాయి.

కుంభం:— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మీనం:— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభించగలదు. వ్యాపారంలో ముఖ్యమైనవ్యక్తులనుకల్సుకొంటారు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాస వస్తువులు కొంటారు.

గమనిక

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

ఫాలాక్షుని డైరీ

కాపలాదారు సాహసం!

దీపావళి పండుగకు ఏ రెండురోజులు ముందు తిరుచెంగోడు అనే ఊరిలో కొండమీద వున్న అర్ధనారీశ్వరుని గుళ్ళో దొంగలు పడ్డారట. ఆ అర్ధనారీశ్వరుని గుడి బహు పురాతనమైనది, అర్ధనారీశ్వరుని మూలవిగ్రహం బహు అరుదైనదీనట. అర్ధరాత్రి ఆ గుడిలో పడిన దొంగలు నిద్రపోతున్న పూజారిని లేపి, గుడి తాళాలడిగారట. అతను గింజుకునేసరికి కత్తితో పొట్టలో పొడిచి, పేగులు బయటకు లాగేశారట. ఆనక వాచ్‌మన్ వచ్చేసరికాతన్ని పట్టుకుని తాళాలడిగారట. అతనూ పెనుగులాడేసరికి కత్తితో మెడమీద ఓ పోటు పొడిచేసరికాతను మెడనుండి రక్తం కారుతున్నా లెక్కచేయక టెలిఫోనున్న గదిలోకి పోయి తలుపు వేసేసుకుని పోలీసులకు ఫోను చెయ్యబోయేసరికి ఆ దొంగలు తలుపులు పగలేసి, పెద్ద పట్టాకత్తితో ఆతని కుడిచెయ్యి నరికేశారట. అప్పటికీ అతను వాళ్ళని తోసేసి, కొండ దిగి రాడానికి ప్రయత్నం చేసేసరికి ఒకడు ఆతని కుడితొడను కత్తితో చీల్చి కండ ఎక్కలాగాడట. వాచ్‌మన్ అప్పటికీ ధైర్యంతో గుడిబయట ధ్వజ స్థంభం వద్ద పాతివున్న శివుని త్రిశూలాన్ని పీకి, ఆ దొంగలలో ఒకతన్ని పొడిచేశాడట. ఆ దెబ్బకి వారు భయపడి, పారిపోయారట. వాచ్‌మన్ రక్తం కారుకుంటూ కొండదిగి, దగ్గరలోవున్న వారికి చెప్పి స్పృహతప్పి వారింట్లోనే పడిపోయాడట. ఆ దొంగలు మాత్రం అర్ధనారీశ్వరస్వామి విగ్రహాన్నే గాక, ఒక్క పూచికపుల్ల కూడా ఎత్తుకుపోకుండా తాను కాపాడానని అతను స్పృహ పోయేముందు చెప్పాడట. పూజారీ, వాచ్‌మన్ కూడా మృత్యువుతో పోరాడుతూ ప్రభుత్వఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారట.

గుడ్డిగా నమ్మని అధికార్లు

ఇందూర్‌కు చెందిన ఫైదుల్ అనేచోట చెరసాలలో 55 ఏళ్ళ ముసలిఖైదీ ఒకాయనున్నాట. ఆయన అంధుడట. చట్టప్రకారం అంధుడైన ఖైదీకి అతని శిక్షలో కొంతభాగం తగ్గించడం వుందట. కానీ ఆ సహాయం ఆ యాభైయ్యేళ్ళ అంధునికి లభించలేదట. ఏల అంటే అక్కడి అధికారులు చట్టపూర్వకంగా ఆతడు అంధుడేనని నిరూపించడం కుదరలేదు పొమ్మన్నారట. ఏమిటీ! మళ్ళీ చెప్పాలా!! తిరిగి చదవండప్పుడయినా విషయం తెలుస్తుంది!!

9+1=11?

న్యూయార్క్ కాస్మోస్ ఫుట్‌బాల్ క్లబ్ తరఫున టీములో ఆడి ప్రపంచ ఖ్యాతిపొందిన పీలి అనే ఆయన ఆటలనుంచి విరమించుకున్నారట. ఆయననెంబరు పదట. అప్పట్నుంచీ ఆ పదో నెంబరు అలాగే ఖాళీగా వదిలేశారటా క్లబ్బువారు. అసలే తొమ్మిదయ్యాక పదకొండు, మొత్తం పదిసామెతన్న మాట!

తెల్లవారు మాత్రమే!!

దక్షిణా ఆఫ్రికాలో యీనాటికూడా కొన్ని టాక్సీల మీద వైట్స్ వోన్లీ అని రాసి వుంటుందట. ఆ టాక్సీలలో తెల్లవారిని మాత్రమే టాక్సీవాళ్ళు ఎక్కనిస్తారట. అవునయితే మనం ఎందులోకి లెక్క. చామనచాయ కదా. ఈ 'వైట్స్ వోన్లీ' జోహాన్స్‌బర్గ్‌లో జోరుగా కనుపిస్తుంటట.

అజేయుడు!

బాక్సింగ్‌లో విశ్వవిఖ్యాతి పొందిన మహమ్మద్ ఆలీ మొత్తం 57 పోటీలలో పాల్గొన్నారట. అందులో 55 గెలిచారట. ఇటీవల ఆయన పాల్గొని గెలిచిన పోటీలో ఇరవై లక్షలడాలర్లు గెలుచుకున్నారట బాప్రే!!

మిత్రద్రోహం

పరమత్తి అనే ఊరుకు చెందిన 45 ఏళ్ళ పళనిస్వామి అనే తాటి, కొబ్బరి చెట్లుఎక్కే అతను నానా కష్టపడిరెండువందల రూపాయలుదాచుకుంటే, ఆతని స్నేహితుడు మీనాక్షిపాలెం అనే ఊరికి చెందిన సుబ్బన్న అనే యువకుడు సమయం చూసి, తస్కరించాడట. ఈ విషయం కళ్ళారా చూసిన పళనిస్వామి ఏడేళ్ళకూతురు తన తండ్రితో చెప్పేసరికి అతను సుబ్బన్న తండ్రిని కలుసుకుని విషయం చెప్పాడట. ఆయన ఆ పూచీ తాను తీసుకున్నాడట. ఈ సంగతి తెలిసిన సుబ్బన్న కోపంవచ్చి నేరుగా పళనిసామి ఇంటికి వెళ్ళి, అతన్ని బయటికి పిలిచి కత్తితో పొడిచ్చక్కా పారిపోయాడట.

భర్త బాధ చూడలేక భార్య ఆత్మహత్య

ధర్మపురికి చెందిన పొన్నురంగం అనే వ్యవసాయదారుడు క్షయరోగంతో నానాఅవస్థ పడుతూంటే అతని భార్య తాయమ్మ చూడలేక విలవిల్లాడిపోయేదట. ఇరుగు పొరుగు వారికంతనేం బతుకుతాడులే అనేసరికామెకిక జీవితం మీద విరక్తి కలిగి భర్త చనిపోయాక తాను ఒంటరిగా వుండ ఇష్టంలేక భర్తతో ఆమాట అని, ఆనక విషం త్రాగి, ఆత్మహత్య చేసుకున్నదట.

మోసపోయిన అమ్మాయి ఆత్మహత్య

పొట్నూరుకు చెందిన 18 ఏళ్ళ రాధ అనే అమ్మాయి అదే ఊరుకు చెందిన 25 ఏళ్ళ చిత్తయ్య అనే ఓ కూరగాయల వ్యాపారిని ప్రేమించి, ప్రేమింపబడిందట. ఇద్దరూ కలసి సినిమాలకూ, షికార్లకూ సరదాగా తిరిగారట. రాధ ఆతని ప్రేమను నమ్మి తన సర్వస్వం అర్పించేసి, ఆనక మన పెళ్ళెప్పుడు అనడిగితే మనిద్దరికీ పెళ్ళేమిటీ అన్నాడటా చిత్తయ్య. దాంతో రాధ డెబ్బయి అడుగుల్లోతున్న నూతిలోపడి చనిపోయిందట.







విజయ్



పిల్లలాగానే పైర్లు కూడా ఏపుగా పెరగాలంటే పుష్టికరమైన ఆహారం ఇవ్వాలి. అందుకై నత్రజని, భాస్వరం, పోటాష్‌లను అవసరమైనంతగా పైర్లకు వేయాలి. విజయ్ కాంప్లెక్స్ ఎరువుల్లో ఈ మూడు ముఖ్య పోషక పదార్థాలు సరియైన పాళ్ళలో వున్నాయి.

మీ భూముల, పంటల అవసరాన్ని గుర్తించి తయారు చేసిన కాంప్లెక్స్ ఎరువులే విజయ్ 17-17-17, విజయ్ 14-28-14, విజయ్ 24-24-0.

ఆసియాలో పెద్దది, అధునాతనమైనది అయిన మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి కర్మాగారంలో విజయ్ ఎరువులు మీకై తయారుచేయ బడుతున్నాయి.

విజయ్ ఎరువులనుగురించి ఇంకా వివరాలకు
ఈ క్రింది వారిని సంప్రదించండి.

ఏరియా మేనేజర్
మద్రాస్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
44, శాంతి నగర్ కాలనీ, హైదరాబాదు-500 028

VIJAY
MADRAS FERTILIZERS



MFL 1517

ప్రశ్నావళి * — కె. రామలక్ష్మి

టి. ఎమ్. గూడూరు

స్వతంత్రించి ఆడది ఏ పని చేసినా— మగ జాతిని మనమే కించపరుస్తాం. ఆడది స్వతంత్రించి ఏ పనీ చేయకూడదా?

చేయవచ్చు: అది సాటివారికి ఇబ్బంది కల్గించక పోతే. . ఈ సంఘంలో ప్రతి వ్యక్తి స్వతంత్రం సాటి వ్యక్తి స్వతంత్రపు హద్దుల మీద, పరిధుల మీద ఆధారపడి వుంటుంది. అన్న సంగతి అసలు మరిచి పోకూడదు. ప్రశాంతంగా వున్న సరస్సులో గులక రాయి విసిరితే — లేచిన తరంగాలు అంచులదాకా ఎలా విస్తరిస్తాయో ఒక వ్యక్తి వ్యక్తిగతంగా చేసినదే అయినా— ఆ పని ప్రభావం, ఫలితం — ఆ వ్యక్తి కుటుంబం మీద సంఘం మీద అలాగే విస్తరిస్తాయి. అందుకే ఇదంతా కంటికి కనబడక పోవడం వల్ల ఇలా ఫలితాల వల్ల ఏదో రకంగా చలింపబడిన వాళ్ళు ఆడి పోసుకున్నట్లు కన్పిస్తుంది. అంతే.

కె. సి హెచ్. గన్నేరువరం

అణిగి మణిగి మెలుకువతో మెలిగే వారిని ఆడది అనాలి గాని మీలాంటి అహంకారిని కాదు..

అలాగే కానివ్వండి. నన్ను ఆడది కాదన్నా ఫరవాలేదు. దెయ్యం అన్నా ఫరవాలేదు (ఫలితం అనుభవించేది నేను కాదు కద!!)

పి. జి. కె. పి. బవుధ్‌రాజ్ —ఒరిస్సా

మీ జీవితంలో భయపెట్టిన రోజులు ఎదురవలేదనుకుంటా. బహుశా అలాంటి రోజులు మిమ్మల్ని చూసి భయపడి పారిపోయి వుంటాయి

నిజమే. పరిస్థితులు పిరికి వాళ్లనే భయపెడతాయి గాని, ఎదుర్కోందుకు సిద్ధపడే వాళ్లను చూసి పారిపోతాయి!

పి. ఆర్. ఎమ్. కె. కోయిలకుంట్ల

అసభ్యకరమైన ప్రశ్నలకు సమాధానమిచ్చి ఎందుకు లోకువై పోతారు?

ఎవరికి లోకువై పోవడం?! అలాంటి ప్రశ్నలు కూడా అడగకల్గిన సభ్య సమాజంలో వుంటున్నందుకు — సిగ్గుపడాలిగాని లోకువై పోతామనుకోడం అవివేకం. అడిగేవారు లోకువ కానిది చెప్పే నేనెలా లోకువై పోతాను?అడుగుండీ చెప్పబడుదురు. అని కదా సువార్త.

జి. ఎస్. ఆర్ — కర్నూలు

మగువ మనసుకు మగవాని ధైర్యానికి పొత్తు ఎందుకు?

ధైర్యం చేయని వానిని లక్ష్మి వరించదుకనుక! అసలు వివాహమే ఒక సాహసయాత్ర కద!

ప్రస్తుతం యువతీ యువకులగమ్యం ఏమిటి? వాటదారి మాటేమిటి?

ఇద్దరిదీ ఒకటే ధ్యేయాలు — జీవితంలో స్థిరపడాలని. దారులు మటుకు వేరుగా వుంటున్నాయి. యువతులు తమను మనుష్యులుగా కూడా గుర్తించే యువకుల కోసం చూస్తుంటే యువకులింకా పెళ్ళి ద్వారా సుఖజీవితానికి పునాదులు ఏర్పడాలని చూసుకుంటున్నారు. అందుకే— ఘర్షణ.

ఎమ్. ఎమ్ — విజయవాడ

నమస్కారం చేయడం మన సంప్రదాయం అన్నారు. పురుషుని మాట జవదాటకుండ! వుండడం కూడా మన సంప్రదాయమే మరి. ఆ విషయం వదిలేసినట్టున్నారు.

మంచిని గ్రహించడని, చెడ్డని వదలటం— ఆధునికుల లక్షణం. సంప్రదాయంలోనూ అంతే, ఇలా పాత కొత్తలు మేలు కలయికలోనుంచే పుట్టుకొస్తుంది— నవసమాజం ఆ నవసమాజ ప్రథమ లక్షణం— స్త్రీ పురుష సమానత్వం.

కె. బి. ఎస్ — కదిరి

నా స్నేహితుడు దైవం వున్నాడు, దేవుడు లేడంటున్నాడు.

పోనీలెండి— కనీసం ఎవరో ఒకరు ఉన్నాడంటున్నాడుగా.

ఎమ్. పి. ఆర్ — జార్జిగూడా

మా బామ్మగారు లక్ష్మిలాంటి పిల్లని చేసుకో లక్ష్మి వస్తుంది అంటూ వుంటుంది. నిజమేనా?

కాని ఈ కాలం లక్ష్ములు ఇనప్పెట్టెతో రారు! మెడమీద కాస్త తలకాయతో, ఆ తలకాయలో కాస్త మెదడుతో వస్తుంటారు. అదే కద అబ్బాయిలకి ఇబ్బంది!

ఆర్. ఎస్. ఎన్ — పిఠాపురం

మగవాడికి జీవితంలో స్త్రీ ఒక గెస్టు, అంటాను

అక్కడికీ నేల మీద మగవాడు శాశ్వతమైనట్టు ఈ లోకంపై పుట్టిన ప్రతి జీవి జీవించినంత కాలం గెస్టులే స్వామీ! పెర్మనెంటు కాదు.

ఎన్. కె. ఆర్ — హైదరాబాదు

మీరెందుకు సమానత్వం హక్కులూ అని ఎప్పుడూ రాస్తూ వుంటారు?

చూడండి రావుగారూ. ధైర్యంగా లేచినిలబడి హక్కులు అడగలేని వారికి హక్కులు వుండవు. హక్కులు లేని వాళ్లనీ సంఘం — తక్కువ చేస్తుంది. తక్కువ మనిషిని మీ సాటి మనిషిగా మీరు గౌరవించరు. అందుకే— ఇలా గోల.!

ఎస్. ఎస్ — గొట్టిపాడు

ఆశయాల పరిధి లో ఆశలు సమాధి చేసుకున్న మనిషిని ఏమంటారు?

ఆశయాల పరిధిలో ఆశలు సమాధి చేసుకున్న మనిషని!! ఆశయ సాధనా పరిధిలో ఆశంకే చోటు వుండదే ఇక సమాధికేం వుంటుంది?!



Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

అవీ...ఇవీ...అన్నీ

రామాయణ మహావృక్షం

మొదటిభాగం [బాల, అయోధ్య, అరణ్యకాండలు] రచన : శ్రీ హరికిషన్, 400 పేజీలు, వెల : 18 రూపాయలు, ప్రతులకు : సర్వోదయ పబ్లిషర్స్, విజయవాడ—2.

నీలవేణి

కథల : సంపుటము రచన : శ్రీ బి. నాద ముని రాజు, 184 పేజీలు, వెల : రు. 7—50. ప్రతులకు : శ్రీ కవితా పబ్లికేషన్స్, విజయవాడ—2.

ప్రజాపోరాటం

అత్యవసర పరిస్థితిలో ఆంధ్ర ప్రాంతంలో జరిగిన సత్యాగ్రహాల వివరాలు. రచన : శ్రీ కొత్తపల్లి ఘనశ్యామలప్రసాద్. 50 పేజీలు వెల : అయిదు రూపాయలు. ప్రతులకు : నవభారతి, 29—2—7 బకింగ్‌హాంపేట, విజయవాడ—2.

శ్రీ సాయి లీలామృతము

శిరిడి సాయిబాబా జీవితచరిత్ర. రచన: శ్రీ ఎక్కిరాల భరద్వాజ. 556 పేజీలు వెల : తెలియదు. ప్రతులకు : రచయితపేర, విద్యానగర్—524 413 నెల్లూరు జిల్లాకు వ్రాయాలి.

అత్యాచార పర్వం

అత్యవసర పరిస్థితిలో ఆంధ్ర రాష్ట్రంలో జరిగిన అత్యాచారాల వివరాలు. సంకలనం శక్తి పుత్ర. 80 పేజీలు, వెల 3 రూపాయలు. ప్రతులకు : నవభారతి, 29—2—7, బకింగ్‌హాం పేట, విజయవాడ—520 002.

గోదా శ్రీ సూక్తి


నాయచ్చియార్ తిరుమొళి శ్రీ చరణరేణువు సమకూర్చిన వ్యాఖ్య. 164 పేజీలు. వెల 8రూపాయలు ప్రతులకు: గోదా గ్రంథమాల, ముముక్షువారు, కృష్ణాజిల్లా.

మరో వసంతం

కవితా సంపుటి. రచన : శ్రీ కర్నాటి లింగయ్య, 44 పేజీలు, వెల : మూడు రూపాయలు, ప్రతులకు రచయిత పేర 1—8—702/33/1, నల్లకుంట, హైదరాబాద్ — 500 044. కి వ్రాయాలి.

దీపం

కవితా సంపుటి. రచన : శ్రీమతి టి. వాణీరంగా రావు. 102 పేజీలు, వెల : 6 రూపాయలు— ప్రతులకు : ప్రగతి పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్డు, విజయవాడ—2.


గోడలకు కూడా కాళ్ళుంటాయి
వాటిని ఘల్లు ఘల్లున నాట్యం చేయిస్తుంది
ఎప్కోలైట్ సూపర్ ఎక్రిలిక్ ఎమల్షన్!
ఆ నాట్య పారవశ్యంతో
గోడల అందం మరింతగా
వికశింపచేయండి.
Apcolite
SUPERACRYLIC
EMULSION
ఉత్తమ గృహాల సర్వోత్తమ
సౌందర్యానికి
ఏషియన్ పెయింట్స్